
జ్ఞాన యోగం

విచారణ

పురాణేతిహాస సారసంగ్రహము


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020050018809

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

పీఠిక.

పురాణేతిహాససారసంగ్రహమనునది సాధువులకు, యోగులకు, జ్ఞానులకు, భక్తులకు, గృహస్థులకు, న్యాయవాదులకు, వ్యాపారులకు, స్త్రీలకు, పురుషులకు, విద్యార్థులకు, సన్మార్గులకు, రోగులకు, నిరోగులకు, పండితులకు, పామరులకు, సకల మతములకు, సకల జనులకు, సర్వకాలములయందు మిక్కిలి యుపయోగకరము. సర్వ మానవులు తెలుసుకొనవలసిన యనేక ముఖ్య విషయములిందు పొందుపరచబడినవి. బహు గ్రంథములను పరిశీలించుటవలని శ్రమమించుకేనియు లేక నెవరే విషయమును తెలుసుకొన గోరినను సులువుగా నీ గ్రంథమున కనుగొనగలరు. ఖండశర్కరయందు లోపలను, వెలుపలను మాధుర్యము నిండి యుండునటుల నీ గ్రంథమున నమూల్య విషయము లెన్నియో నిండి యున్నవి. ఈ గ్రంథమును పరిష్కరించుటలో నాకు మిక్కిలి తోడుపడిన శ్రీమాన్ బుక్కపట్టణం తిరుమల వెంకటాచార్యుల వారికిని, బ్రహ్మశ్రీ వేమూరి వెంకట శాస్త్రుల వారికిని, శ్రీవైష్ణవ పత్రికాధిపతి శ్రీమత్తిమరుల వీరరాఘవాచార్యుల వారికిని, శ్రీమాన్ ముత్తేవి అప్పలాచార్యుల వారికిని, బ్రహ్మశ్రీ విద్వాన్ శిష్టానరసింహ శాస్త్రులవారికిని నా కృతజ్ఞతాపూర్వక వందనముల నర్పించుచున్నాడను.

ఉరుటూరు,
పామర్రు పోష్టు, కృష్ణాజిల్లా
దుర్మతి సం॥ శ్రావణ
బ ౧ శుక్రవారము.

ఇట్లు,
బుధజన విధేయుడు,
బుక్కపట్టణం తిరుమల రంగాచార్యులు.

విషయ సూచిక.

సంపూర్ణము.

శ్రీరామచంద్ర పరబ్రహ్మణేనమః.

శ్రీమతే రామానుజాయనమః.

పురాణేతిహాససారసంగ్రహము.

అస్మద్గురుభ్యోనమః. పరమగురుభ్యోనమః.

శ్లో॥ యస్యద్విరదవక్త్రాద్యాః పారిషద్యాః పరశ్శతం। విఘ్నన్నిఘ్నం
తమనఘం విష్వక్సేనంతమాశ్రయే॥

శ్లో॥ ప్రహ్లాదనారద పరాశరపుండరీక । వ్యాసాంబరీష శుకశౌనకభీ
ష్మదాల్భ్యాన్ । రుక్మాంగ దార్జున వశిష్ఠ విభీషణాద్యాన్ ।
పుణ్యా నిమాన్ పరమభాగవతాన్ స్మరామి॥

మఱియు సంస్కృతాంధ్ర భాషాప్రవర్తకులకు నమస్కరించెద.

క. పరమబ్రహ్మమనంగా । పరతత్త్వమనంగ పరమ ♦ పదమనగను నీ
శ్వరుడన గృష్ణుడన జగ । ద్భరితుడు నారాయణుండు ♦ దా
వెలుగొందున్. భాగ ॥౧॥

క. అమల మనంతవిలాసం । బమృతము సర్వగము సచ్చి ♦ దాకాశ
మనా। శము పరిపూర్ణము నిత్యము। సమమై వెలుగునది సర్వ ♦
సంశ్రియ మగుచున్.

వ. అంత నొక్కనాడు సకలపురాణేతిహాససారసంగ్రహము
సమకూర్ప నుద్దేశించి భగవద్భాగవతాచార్యకటాక్షంబు లభింప
గోరి శ్రీమన్నారాయణుని ధ్యానించుచు పరుండగా శ్రీమదనంతకోటి
బ్రహ్మాండనాయకుండు అమితతేజస్స్వరూపుండు ఈ దాసుని కను
మోవిల సాక్షాత్కరించి నే నొనర్చు నుద్యమంబు నాచే నెరవేర్పింప
సంకల్పించి మరునా డుదయంబున దాసుని కొకతాళపత్రంబు దొ
రుకు ననియు దానిచే దాసుని మనోభీష్టంబు నెరవేరు ననియు సా
యించి యంతర్హితుం డయ్యె. అంతట మరునా డుదయంబున నేను

నుమేల్కాంచి నిత్యకృత్యంబుల దీర్చి శ్రీమన్నారాయణుని స్మరించి అటునిటు జూచుచుండ కొలను యొడ్డున స్వప్నగతభగవచ్ఛాసన ప్రకారంబుగ నాకొక తాళపత్రంబు దొరకినది.

(అందలి పద్యములు.)

తే.గీ. ఘన చిదాకాశమందున ♦ గానుపించు
ఘంటవలె మ్రోయు రవముగా ♦ నంట జెవుల
వింట నను బ్రోవుమని వేడు♦కొంట నిన్ను. రఘుకులాబ్ధి ॥౧౭॥

తే.గీ. అరయ నాదంబకారంబ ♦ నాగనొప్పు
మించు కళను మకారంబ ♦ టంచు దెలసి
బిందువు నుకారమంచు సం♦ప్రీతి దలతు. రఘుకులాబ్ధి ॥౧౮॥

తే.గీ. అరయ నీమూడు వర్ణంబు ♦ లమర గూడి
ఘనతరోంకార వర్ణంబు ♦ గాగ నొప్పె
అట్టి వర్ణంబు నీవని ♦ యాత్మ దలతు. రఘుకులాబ్ధి ॥౧౯॥

తే.గీ. ప్రణవనాద రసామృత ♦ పానరతుని
గనినయంతనె దోషముల్ ♦ గండడంగు
నంచు దర్శించుచుండు ర ♦ య్యార్యవరులు. రఘు ॥౨౦॥

తే.గీ. కన్నగవ దేశికుని యాజ్ఞ ♦ గాంచి మూసి
బొమలనడుమ దళద్వయ ♦ కమలమందు
దృష్టి నిలుపుచు గాంతు నీ ♦ తేజ మచట. రఘు ॥౨౧॥

ఆ.వె. రెండు పాప లెపుడు ♦ రేబగల్ భ్రూమధ్య
దేశమునకు మలచి ♦ తేజము గను
చైక్యమొసగువారి ♦ కడిగదా మోక్షంబు. రఘు ॥౨౨॥

ఆ.వె. అరసి చూచు చుంటి నాకాశ ♦ సంచకా
ద్యాంతరమున నున్న ♦ హంస మహిమ
నిట్టి పరమహంస విహాపని ♦ పట్టితి. రఘు ॥౨౩॥

తే.గీ. ఫాలమునను దృష్టి ♦ బాగుగా నిల్పుచు
కేవలమిత్రసహస్ర ♦ కర
మండలములు సహము ♦ నుండిన నిను జూతు. రఘు ॥౨౪॥

అట్టి భగవంతుని స్వరూప భావము లెట్టివనిన.

1. పరతత్వ స్వరూప నిరూపణము.

శ్లో॥ జ్ఞానానందమయం దేవం । నిర్మలస్ఫటికాకృతిం। ఆధారం సర్వ విద్యానాం । హయగ్రీవ ముపాస్మహే॥

శ్లో॥. శాంతాకారం భుజగశయనం। పద్మనాభం సురేశం । విశ్వాకారం గగనసదృశం మేఘవర్ణం శుభాంగం। లక్ష్మీకాంతం కమలనయనం యోగిహృద్ధ్యానగమ్యం। వందే విష్ణుంభవ భయహరం సర్వలోకైకనాథమ్॥

మ. లఘుఁడో కాక కడుం మహావిభవుఁడో♦యచ్ఛిన్నుఁడో భిన్నుఁడో
గుణియో నిర్గుణియో యటంచు విబుధుల్♦కుంఠీభవత్తత్వ మా
ర్గిణులై యే విభుపాదపాద్మభజనో♦త్కర్షంబులన్ దత్వ వి
తరణముల్ చేసెద రట్టి విష్ణు బరముల్♦సర్వాత్ము సేవించెదన్.
భాగ. ॥2॥

క. సర్వము సంమును దానన్
సర్వము తనయందు నుండు ♦ సంచారంబున్
సర్వమునకు దనవలనన్
సర్వాత్మకు నట్టి వృష్ణి ♦ సత్వము దలతున్.

గీ. అన్ని తత్వంబులకు నమ్మ ♦ దాఁగితత్వ
మెక్కుడది, యీశ్వరంబు న ♦ నీశ్వరంబు
సత్వపాకంబు సతిరహ ♦ స్యంబు దాని
గనిన మృత్యుజాలము చిక్క ♦ గడవ వచ్చు. ॥భాగ॥

అనుశాసనికం—హరసనత్కుమార సంవాదము.

క. ఆదిత్య మరుద్వసురు
ద్రాద్రి దివిజగణము లెల్ల ♦ నవయవరూపో
త్పాదకలితు లెవ్వానికి
నా దేవుని సంస్తుతింతు ♦ హరి వేదాత్మున్.

గీ. చరణ నాభి శీర్షంబులు ♦ ధరయు నంత
రిక్షమును దివమును జగ ♦ త్చక్షు రగ్ని
దిశలు దృఙ్ముఖశ్రోత్రముల్ ♦ దీప్త లే మ
హాత్మునకు నట్టిసర్వలో ♦ కాత్ము దలంతు.

భీష్ములు శ్రీకృష్ణుని భక్తియుక్తుండై స్తుతించుట. శాంతిపర్వము.

క. మాసర్త్వయనాబ్దమయో
ద్భాసితరూపు డయి సృష్టి ♦ ప్రళయంబు దగం
జేసి పొలుపారు శౌరి ను
పాసింతును యోగ భోగ్య♦బలు గాలాత్మున్. భారతం. భీష్మా
చార్యులవారి స్తవం.

ఆ.వె. క్షరములైన భూత ♦ సంఘంబులం దెల్ల
నక్షరస్వరూపు ♦ డై వెలుంగు
సకలబుద్ధివృత్తి ♦ సాక్షి సూక్ష్మాత్మ న
స్పందబోధు ఘనము ♦ నందు దలతు. డిటో.

గీ. స్థావరములు జంగమములు ♦ ధాతలోను
గాగ ప్రళయంబు బొందిన ♦ కాలములను
నిలుచు నెవ్వాఁడొకండ యా ♦ నిత్యసత్యు
లలితు శార్ఙ్గి బ్రసన్నుగా ♦ గొలుతు నియతి.

క. కాలం బెడలిన విద్యో
న్మీలితమగు బోధమన్య ♦ మిశ్రత్వంబున్
దూలించి వెలుగుచుండు వి
శాలమతీ బ్రహ్మమది ప్ర ♦ శస్తము శ్రుతులన్. శాంతి.

చతుర్యుగపరిమితి.

క. తేజోరూపము బ్రహ్మము
ప్రాజాపత్యంబనంగ ♦ బరగి పురుషుడుౘ
భ్రాజిష్ణు నిత్యసత్య
వ్యాజమహిమ వెలుగు చుండు ♦ సకలంకమతిౘ.

క. వ్యాపకుడు సృష్ట బ్రహ్మ ప్ర
జాపతి నా బరగి నిత్య ♦ సత్యాత్మతో
ద్దీపితుౖ పురుషుడు ని
ర్లేపుడు నిర్దేశముౘ గ ♦ లిగి వెలుగొందుౘ.

క. వినుమూఅంచులు పండ్రెం
డనుపమధారలును నై నిజాస్యము ♦ విశ్వం
బును బొదువ దిరుగు కాలం
బను పక్షము దురవబోధ ♦ మదియుడగు గుహౘ. శాంతి. వ్యా
సుడు శుకునకు ఉపదేశించిన అంతర్యాగ ప్రకారములు.

గీ. ధరణి మొదలైన పంచ భూ ♦ తములకంటె
మనసుకంటెను బుద్ధికం ♦ టెను మహత్త
రంబు గాలంబు గాలత ♦ త్వంబు మిగిలి
యుండు విభు డిజ్జగంబుల ♦ కొడయుడతడు.

గీ. అచలు సూక్ష్మ శరణ్యు స ♦ హస్రశీర్షు
నభయకారి నశీర్షునా ♦ రాయణుని స
నాతనుని యోగమూర్తి లో ♦ కాతిరిక్తు
ధ్రువుని నీశ్వరు హరి భక్తి ♦ తోడ గొలుతు.

ఆ.వె. నిదురబోవువేళ ♦ నిరతుడై దేహితా
నెట్టి గుణముచేత ♦ నింద్రియముల
గడచి నట్టి సుఖము ♦ గనునట్టి బ్రహ్మంబు
కడిమి మెరయు నన్ను♦గానెరుంగు. భాగవతము. చిత్రకేతూ

పాఖ్యానము.

గీ. స్వప్నమందు నెట్లు ♦ సంచారమొనరించు
మేలుగాంచి ద్రష్ట ♦ మెల్ల నెఱుగు
నుభయ మెఱుగు నట్టి ♦ యుత్తమజ్ఞానంబు
తత్వ మట్టిదైన ♦ తలపు నేను. భాగవతము. చిత్రకేతునకు భగవంతుడు బోధించుట.

క. శశ్వత్ప్రశాంతు నభయుని
విశ్వాత్ముని బోధమాత్రు ♦ విభు నకలంకున్
శాశ్వతు సదసత్పూరుషు
నీశ్వరు జిత్తమున నిల్పి ♦ మెపుడు మునీంద్రా. భాగవతము. నారాయణుని లీలావతార అభివర్ణనము.

సీ. భూతాత్మ భూతేశ ♦ భూతభావనరూప
దేవ మహాదేవ ♦ దేవవంద్య
ఈలోకములకెల్ల ♦ నీశ్వరుండవు నీవ
బంధమోక్షములకు ♦ బ్రభుడవీవ
ఆర్తశరణ్యుండ ♦ వగు గురుండవు నిను
గోరి భజింతురు ♦ కుశలమతులు
సకలసృష్టి స్థితి ♦ సంహారకర్తవై
బ్రహ్మవిష్ణుశివాఖ్య ♦ బరగు దీవు
తే.గీ. పరమగుహ్యమైన ♦ బ్రహ్మంబు సదసత్త
మంబు నీవశక్తి ♦ మయుడ వీవ
శబ్దయోని వీవ ♦ జగదంతరాత్మవు
నీవ ప్రాణమరయ ♦ నిఖిలమునకు. భాగవతము. పాల్కడలిద్రచ్చుట.

సీ. అట్టిట్టి దనరాని ♦ దై మొదలై నిండు
కొన్న దై వెలుగుచు ♦ గుణములేని

దై యొక్క చందము ♦ దై కల దై నిర్వి
శేషమై క్రియలేక ♦ చెప్పరాని
దిదిరూపమని శృతు ♦ లెప్పుడు నొడివెడి నారూప
మగుచు న ♦ ధ్యాత్మ దీప
మై బ్రహ్మ రెండవ ♦ యర్థంబు తుది జగం
బులు నశియింపంగ ♦ భూతగణము

తే.గీ. సూక్ష్మ భూత మందు ♦ జొరగ నాభూతంబు
ప్రకృతిలోన జొరగి ♦ బ్రకృతిపోయి
వ్యక్త మందు జొరగ ♦ వ్యక్తమడంగును
శేషసౌమ్య నీవు ♦ చెలువమగుదు. భా. దశమస్కంధము దేవకీదేవి స్వామిని స్తుతియించుట.

శ్లో॥ సర్వేంద్రియగుణాభాసం । సర్వేంద్రియ వివర్జితం
అసక్తం సర్వభృచ్చైవ । నిర్గుణం గుణభోక్తృచ॥

తా. మరియు నది సర్వేంద్రియ వ్యాపారములచే విరాజిల్లు నటులుండినను సర్వేంద్రియ వివర్జితంబై నది యెందున నంటకుండినదియైనను దేహాది సకల ప్రపంచమును భరించుచుండునది సత్వరజస్తమోగుణములు లేనిదైనను ఆగుణములు అనుభవించునట్లు తోచుచుండు నది. భగవద్గీత క్షేత్రజ్ఞవిభాగయోగము.

ఇట్టిమహానుభావుని వేదవేదాంతవేద్యుని నిర్గుణుని నిర్మలుని స్వయంప్రకాశుని సర్వవ్యాపుని సృష్టిస్థితిలయకారణహేతుభూతుని కార్యకారణహేతుభూతుని చిత్స్వరూపకునిజ్ఞానానందమయునివిశ్వంభరుని విశ్వాకారుని విశ్వగర్భుని యోగిహృద్ధ్యానగమ్యుని సత్యస్వరూపుని నిత్యస్వరూపుని ఆనందస్వరూపుని ధర్మస్వరూపుని అమృతస్వరూపుని అక్షరుని ప్రశాంతుని ప్రబోధుని అవ్యయుని శుద్ధసత్వుని కర్తయు భోక్తయు ద్రష్టయు నుతమునై దనరు వానిని సాక్షిభూతుని అభేద్యుని అలింగుని సహస్రశీర్షుని పురుషుని దేవాదిదేవుని ఆదిమధ్యాంతరహితుని అనంతుని మాసఋత్వయనాబ్దంబులుధరించిన

పద్మని జన్మమృత్యుజరావ్యాధిశోకంబులను భీతిని హరించువానిని నిరుపమానుని సర్వశక్తుని ఘటనాఘటనసమర్థుని అణోరణీయుని మహతోమహీయుని నిరాధారుని అఖిలజగదాధారుని సర్వసముని సర్వజన్మస్థానుని ఓంకారశబ్దవాచ్యుని పరబ్రహ్మను పరమాత్ముని అట్టిట్టిదనరానిదైన వస్తువును అపరాధీనుని అంతర్జ్యోతునిఅసమానుని అచ్యుతుని గోవిందుని సర్వభూతనివాసుని ప్రధానుని పరమపురుషుని పరంధాముని మహాదేవుని దేవాదిదేవుని స్త్రీపుంసాదిలక్షణశూన్యుని అఖిలజగన్నాథుని సర్వేశ్వరుని సప్తస్వరములు నిమిడియుండెడునాదమునకుఆధారుడై నిరాధారమననుండువానిని తేజోరూపుని భక్తానుగ్రహవిగ్రహుని జగంబులకుప్రసవభూమియగువానిని కరిని గాచినస్వామిని ప్రహ్లాదునిబ్రోచినప్రభువును రాతినినాతిగాజేసినరాజును ద్రౌపదిమానముగాచినదొరను వివిధవిచిత్రానంతభోగ్యభోక్తృవర్గభోగోపకరణభోగస్థానరూపుని అనవరతవిదితనిఖిలభూతజాతయాథాత్మ్యుని సత్యకాముని సత్యసంకల్పుని నిఖిలనియమననిరతుని అఖిలజగత్స్వామిని సకలేతరసంస్తవస్తువిలక్షణుని దివ్యాద్భుతనిత్యనిరవద్యనిశతిరయౌజ్జ్వల్య సౌందర్య సౌగంధ్య సౌకుమార్యలావణ్య యౌవనాద్యనంతగుణసిధిదివ్యరూపుని ఆపత్సఖుని కాకుత్సుని ఆశ్రితవాత్సల్యైకజలధిని శ్రీమన్నారాయణుని నేసేవింతుఁ. మరియు శ్రీమన్నారాయణుని చరణారవిందంబులలో ఒకపాదంబునభువియు మరియొకపాదంబునదివియు నావరించినపాదయుగళంబునకు నేజోహారొనర్తు అహల్యాశాపవిమోచనమొనరించినపాదంబులకు నేనమస్కరింతు శకటాసురుని కాలతన్నిన పాదంబులకునేదండమిడుదు కాళియునిఫణములమీదనటనమొనర్చిన పాదంబులకునేసేవింతుఁ. జీవకోటికిపావనత్వంబిచ్చుగంగోద్భవకారణంబైనపాదంబులనునేశిరసావహింతు ఏవంభూతభూమీనీళానాయక స్వచ్ఛందానువృత్తిస్వరూపస్థితిప్రవృత్తిభేదాశేషశేషతైకరతిరూప నిత్యనిరవద్యనిరతిశయ జ్ఞానశక్త్యైశ్వర్యాద్యనంతకల్యాణగుణగణశేషశేషాశనగరుడప్రముఖ

నానావిధానంతపరిజనపరిచారికాపరిచరితచరణయుగళంబులకు నేదం డప్రణామంబు లొనర్తు.

శ్లో॥ త్వమేవమాతాచపితాత్వమేవ। త్వమేవబంధుశ్చ గురుస్త్వమేవ త్వమేవవిద్యాద్రవిణంత్వమేవ । త్వమేవ సర్వం మమదేవదేవ॥

మనోవాక్కాయై రనాదికాలప్రవృత్తానంతా కృత్యకరణ కృత్యాకరణ భగవదపచార భాగవతాపచార సహ్యాపచార రూప నానావిధానంతాపచారా నారబ్ధకార్యాన్ కృతాన్ క్రియమాణాన్ కరిష్యమాణాంశ్చ సర్వానశేషతః క్షమస్వ.

2. భగవంతుని గుణ స్వభావమును గురించి.

ముఖ్యమైన యంశము సృష్టి స్థితి లయములు సకలచేతనోద్ధారణ:—

మరియు స్వాభావికానవధికాతిశయ జ్ఞాన బలైశ్వర్య వీర్య శక్తి తేజస్సౌశీల్యవాత్సల్యమార్దవార్జవ సౌహార్ద్రసామ్యకారుణ్యమాధుర్యగాంభీర్యౌదార్య చాతుర్య స్థైర్య ధైర్య శౌర్య పరాక్రమ సత్యకామ సత్యసంకల్ప కృతిత్వ కృతజ్ఞతాద్యసంఖ్యేయ కల్యాణగుణ గణమహార్ణవ పరమయోగివాఙ్మన సాపరిచ్ఛేద్యస్వరూప స్వభావ నమస్తేనమస్తేనమః. గద్యత్రయంలో నంశము.

శ్లో॥ వశీవదాన్యోగుణవానృజుశ్శుచి । మృదుర్దయాళుర్మధుర స్థిరస్సమః । కృతీకృతజ్ఞస్త్వమసిస్వభావత స్సమస్తకళ్యాణగుణామృతోదధిః॥ ఆళ్వందారు స్తోత్రం.

శ్లో॥ నిషాదానాంనేతా కపికులపతిఃకాపిశబరీ। కుచేలః కుబ్జాసావ్రజ యువతయో మాల్యకృదితి। అమీషాంనిమ్నత్వం వృషగిరిపతే రున్నతిమపి। ప్రభూతైస్స్రోతోభిః ప్రసభ మనుకంపేసమయసి॥

తాత్పర్యము :—జ్ఞానులయందు అజ్ఞానులయందుకూడ భగవంతుని దయ సమానముగనే యున్నది.

క. జగములకెల్ల శరణ్యుం
డగుచు నమృతసిక్తమైన ♦ యట్టి మనసుతో
విగతాఖిలలేపస్థితి
గగనము నట్లుండు నతఁడు ♦ గణనాధికుఁడై.

1. కరుణాసముద్రుఁడు శరణాగతవత్సలబిరుదాంకుఁడు నిత్యానందము నిచ్చువాఁడు శుభకరుఁడు భక్తుల వెంటనుండువాఁడుఒకేసమయమున అనేక పనులు చేయువాఁడు. యిందుకు దృష్టాంతరములు అనేకములుగలవు. కొన్ని వక్కాణించెద చందనతరువువంటివాఁడు అనగా చందనతరువును ఛేదించుచుండినను ఛేదించేవానికి సువాసన యిచ్చుచున్నది. మరియు పొగడ పుష్పమువంటివాఁడు. పుష్పమువాడినను వాడకున్నను సువాసనయే కలది. భగవంతునికి ఆగ్రహము వచ్చినను దయ వచ్చినను మోక్షము నిచ్చును. కాన భగవంతునికి సర్వజీవులకు నిత్యానందమును ఇచ్చుట యందే యిచ్ఛ అయివున్నది.

2. సంగీతముపాడువాఁడు పాడుచు తానానందపడుచు యితరుల నానందమగ్నులనుగాచేయుచు నెట్లుండునో అటుల ఒకేసమయమునందు భగవంతుఁడు తన్ను ఆర్తిగా యేభక్తుఁడు పిలుచునోఅని యోగదృష్టినిజూచుచువారలకు ఆనందస్వరూపుఁడై ఆనందమును కలుగచేయుచు జగత్తునునడుపుచు ఉండును. స్థూలారుంధతిన్యాయముచేత నిరుపమానునికి ఉపమానము చెప్పవలసివచ్చెను.

3. పై సంగతులకు పురాణ దృష్టాంతరములు.

(a) భీష్మాచార్యులవారి విషయము.

క. శరతల్పగుఁడగు నతఁడే
శరణంబుగ నాశ్రయించి ♦ సద్భావ వ్యా
ప్తిరతుండగుటను వినుత
త్వరత నతనియందు నాదు ♦ భావంబెలసెన్.

అని శ్రీకృష్ణభగవానులు చెప్పినారు. భీష్మాచార్యులవారి మనోదారఢ్యతకు నిబ్బరమునకు భక్తికి యుద్ధమందు అస్త్రశస్త్ర నిపుణతకు నేను వేరే వ్రాయనవసరములేదు. జగమెరిగిన బ్రాహ్మణునకు జందెమేల అనునట్లు.

[భక్తజనరక్షణ విషయమయిన]

(b) ప్రహ్లాదులవారి చరిత్ర.

మ. హరి సర్వాకృతులం గలండనుచు ప్ర ♦ హ్లాదుండు భాషింప స
త్వరుడై యెందును లేడు లేడని సుతుం ♦ దైత్యుండు తర్జింప శ్రీ
నరసింహాకృతినుండె నచ్యుతుడు నా ♦ నాజంగమస్థావరో
త్కరగర్భంబుల నన్నిదేశముల ను ♦ ద్దండ ప్రభావంబునన్.

ఇట్లుండి నరసింహాకృతినిబూని ఉక్కుస్తంభమునందావిర్భ వించి హిరణ్యకశ్యపుని సంహరించి ప్రహ్లాదుని రక్షించిరి.

(c) గజేంద్రుని విషయము.

మ. సిరికింజెప్పడు శంఖచక్రయుగముం ♦ జేదోయి సంధింపడే
పరివారంబునుజీర డభ్రగపతిన్ ♦ బన్నింప డాకర్ణికాం
తర ధమ్మిల్లము జక్కనొత్తడు వివా ♦ దప్రోద్ధతశ్రీకుచో
పరిచేలాంచలమైన వీడడు గజ ♦ ప్రాణావనోత్సాహియై.

• గాన భగవంతుని కరుణాసాహసముల నెంచ నలవిగాదు. ఇట్లపారమైన ప్రీతితో వేంచేసి మొసలినిదునిమి గజేంద్రుని రక్షించె

(d) ద్రౌపది విషయము.

చ. ఇది యుచితంబుగాదనక ♦ యిక్కురుముఖ్యుడు సూచుచుండ దు
ర్మదుడయి వీడు నన్ను నవ ♦ మానిత జేసెడు సర్వధర్మ సం
విదులననున్న యీభరత ♦ వీరుల వంశము నేడధర్మ సం
పద నతి నింద్యమయ్యె నని ♦ భామిని గృష్ణు దలంచె భీతయై.

సభాపర్వములో ప్రాతిగామి ద్రౌపదిని సభకు తోడ్కొని వచ్చుటలో

ఇట్లు దలంచిన ద్రౌపదికి అక్షయ మగు వలువలొసంగి రక్షించె.

శ్లో॥ గోవిందేతి యదాక్రందత్ కృష్ణా మాందూరవాసినం
ఋణం ప్రవృద్ధమివ మే। హృదయాన్నాపసర్పతి॥ (ఔదార్యం)

ఉ. ఎందును నెవ్వరుంబడని ♦ యెంతయు గష్టపుపాటు వచ్చి నం
గొందలమంది పాండువిభు ♦ కోడలు దవ్వులనున్న నన్ను గో
విందుడ కావుమంచు బల ♦ వించుట యాగగ రాసియప్పుడో
లెందలబోయ వ్రేగయి చ♦లింపక యున్నది యెప్పుడుర్ మదిర్.
(భారతం ఉద్యో.)

సీ. సేమంబు నీ క్రింద ♦ సేనమహారాజ
వెరువకు మేలు నీ ♦ వితరణంబు
వేలుపు లందుండ ♦ వేడుకపడుదురు
దుఃఖంబు లిడుములు ♦ దుర్మరణము
లాతురతలు నొప్పు ♦ లందుండు వారికి
నొందవు సుతుతలమం♦దుండు నీవు
నీ పంపు సేయని ♦ నిర్జరా రాతుల
నా చక్రమే తెంచి ♦ నరుకు చుండు

తే.గీ. లోకపాలకులకు ♦ లోనుగా నొక్కడు
నన్యు లెంతవార ♦ లచట నిన్ను
నెల్లప్రొద్దువచ్చి ♦ యేనురక్షించెద
గరుణతోడ నీకు ♦ గానవత్తు. భాగవతం బలిచక్రవర్తి
విషయము. అని చెప్పి యింద్రసేనుని రక్షించెను.

ఆ.వె. నాకు మేలు గోరు ♦ నాభక్తు డగువాడు
భక్తజనుల కేను ♦ పరమగతియు
భక్తుడెందు జనిన ♦ బరతెంతు వెనువెంట
గోవువెంట దగులు ♦ కోడె భంగి. భాగవతం అంబరీషో
పాఖ్యానము.

చ. చేలమున బుద్ధిమంతులగు ♦ సాధులు నాహృదయంబు లీల దొం
గిలి కొనిపోవుచుండు దుర ♦ కిల్బిషభక్తిలతాచయంబులన్
నిలువగ బట్టి కొట్టుదురు ♦ నేరుపుతో మదకుంభికైవడిన్
వలలకు జిక్కి భక్తజన ♦ వత్సలతం జనుచుందు తాపసా. అంబ
రీషోపాఖ్యానము.

గీ. తనువు మనువు విడచి ♦ తనయుల చుట్టాల
నాలి విడచి సంప ♦ దాళి విడచి
నన్నెకాని యన్య ♦ మెన్నడు నెరుగని
వారి విడువ నెట్టి ♦ వారినైన. భాగవతము అంబరీషో.

క. సాధుల హృదయము నాయది
సాధుల హృదయంబు నేను ♦ జగములనెల్లన్
సాధుల నేనని యెరుగుదు
సాధు లెరుంగుదురు నాదు ♦ చందము విప్రా. అని భగ
వంతుడు చెప్పెను. భాగవతము అంబరీషోపాఖ్యానము.

సీ. యోగీశ రూపుడై ♦ యోగంబు జూపుచు
మౌనిరూపమున గ ♦ ర్మంబు దాల్చు
సర్గంబు సేయు ప్ర ♦ జాపతి రూపుడై
యింద్రుడై దైత్యుల ♦ నేపడంచు
జ్ఞానంబు నెరిగించు ♦ జతుర సిద్ధాకృతి
గాల రూపమున బా ♦ కంబు సేయు
నానావిధాకార ♦ నామరూపంబుల
గర్మలోచనులకు ♦ గానబడడు

తే.గీ. చనిన రూపములను ♦ జనురూపముల నింక
జనగ నున్న రూప ♦ చయము నతడు
వివిధుడై యనేక ♦ వృత్తి వెలుంగును
విష్ణుడవ్యయుండు ♦ విమల చరిత. భాగ॥ 8 స్కంధము.

3. భగవన్నామమహాత్మ్యము.

భాగవతం 6 స్కంధము. అజామిళోపాఖ్యానము.

సీ. నరనాథ వినుము క ♦ న్యాకుబ్జ పురమున
గలఁడు బ్రాహ్మణుఁ డజా ♦ మిళుఁ డనఁగ
పాతకుండతుల ని ♦ ర్భాగ్యుండు నష్టుండు
శిష్టసదాచారి ♦ కష్టరతుఁడు
జూదంబు లందు దు ♦ ర్వాదంబులందును
చౌర్యంబునందు మ ♦ చ్చరము గలిగి
తా త్రాత్మపత్నిగా ♦ మత్తుఁడై వరియించి
కొడుకుల పదుగుర ♦ బడసి చాల
తే.గీ. మోహ జలధిలోన ♦ మునిగి ముచ్చట దీర
బాలలాలనాది ♦ లీల దగిలి
పెద్ద కాల మతఁడు ♦ పెంపార సుఖియించి
ఫలిత మెల్లవదలి ♦ పతితుఁ డయ్యె.
గీ. ఎనయ కతని కెనుబ ♦ దేనిమిది వర్షంబు
లంత నరుగుటయును ♦ భ్రాంతుఁ డగుచు
గోరి పిన్న కొడుకు ♦ నారాయణాఖ్యుండు
బాలుఁడగుట మిగుల ♦ భక్తిజేసి.
క. తనసతియు దాను గూరిమి
మనమున బెనగంగ నక్కు ♦ మారుని ననిశం
బును ముద్దు సేయుచుండెను
జనవర వాత్సల్య మాత్మ ♦ సందడి గొనఁగన్.
గీ. తెలియ కీ రీతి నతఁడు వ ♦ ర్తించుచుండ
భయద మగుమృత్యు కాలంబు ♦ ప్రాప్తమయిన
భూరివాత్సల్యవృత్తి న ♦ పుత్త్రు దలచి
యాత్మ బ్రలపించె నారాయ ♦ ణా యటంచు. అప్పుడు

క. కింకరుల ధర్మరాజ వ
శంకరుల దురంత దురిత ♦ సమధిక జననా
శంకరుల సకలలోక భ
యంకరులంగనియె నింద్రి ♦ యాకులు డగుచున్.

మ. కనియెం బ్రాహ్మణుఁడంత్యకాలమున వీ♦కన్ రోషనిష్ఠ్యూతలన్
ఘనపీనోష్ఠవికారవక్త్రవిలస ♦ ద్గర్వోక్షణోపేతలన్
జనసంత్రాసకరోద్యతాయతను పా ♦ శశ్రేణికాహస్తలన్
హననవ్యాప్తి విభీతలన్ మువ్వుర నా ♦ త్మానేతలన్ దూతలన్.

వ. ఇట్లతివికృతతుండ గండాభోగవిభాగవిషమ వివృత్తనేత్రులు నతిపుష్ట నిష్ఠురతనుయష్టి సంవేష్టిత మహోర్ధ్వరోములు, నభ్యస్తసమస్త జీవాపహరణాకరణ ప్రశస్తహస్త విన్యస్తపాశధారులు, నగు యమభటుల మువ్వరం గనుంగొని యజామిళుండు వికలేంద్రియుండును వికంపిత ప్రాణుండును వికృతలోచనుండును విహ్వలాత్మకుండును నై.

క. దూరమున నాడు బాలుడు
భోరున తన చిత్తసీమ ♦ బొడగట్టిన నో
నారాయణ! నారాయణ!
నారాయణ! యనుచు నాత్మ ♦ నందను నోడి వెన్.

చ. మరణపువేళ నద్దనుజ ♦ మర్దను సంస్మరణంబు సేయ ద
త్పరిసరవర్తు లాత్మపరి ♦ పాలకు నామము నాలకించి ని
ష్ఠురగతి నేగుదెంచి పొడ ♦ జూచి యదల్చిరి కాలుదాసులన్
ఘనతరభాషులన్ వికట ♦ కల్పితవేషుల దీర్ఘరోషులన్.

క. దాసీభర్తనజామిళ
భూసురు దత్తనువునలన ♦ ఘోరున వెలికిం
దీసు యమభటుల బాలున్
దోసిరి శ్రీవరుని కూర్మి ♦ దూతలు కడిమిన్.

వ. ఇట్లు విష్ణుదూతలవలన నిర్ఘాతపరియత్నులై యమదూతలిట్లనిరి.

ఉ. బంధుగులట్టి సజ్జనుల ♦ బాధలబెట్టి యనాథకోటిచే
బందెలుసుట్టి యీరములు ♦ పట్టి పథంబులుగొట్టి దిట్టయై
నిందలకోర్చి సాధులకు ♦ నిందితుడై గడియించువిత్తమా
సుందరికిచ్చి మచ్చికలు ♦ సొంపెనగూర్చి వసించె దత్కృపన్.

క. అటుగాన పాపకర్ముని
గుటిలుని సుజనార్తున్ ధూర్తున్ ♦ గ్రూరుని నేమా
రటమున గొని యేగెద మం
తట దండమువలన నితడు ♦ ధన్యత నొందున్.

వ. ఇట్లు పలుకుచున్న యమధూతలవారించి నయకోవిదులైన భగవద్దూతలిట్లనిరి.

క. డెందంబు బుత్రివలనన్
జెందినదని తలపవలదు ♦ శ్రీపతిపేరే
చందమునన్నై నబలికిన
నందకధరుడంచె గలడు ♦ నాథుండగుచున్.

గీ. బిడ్డపేరుబెట్టి ♦ పిలుచుటవిశ్రామ
కేలినైన మిగుల ♦ గేలినైన
బద్య గద్య గీత ♦ భావార్థములనైన
గమలనయను దలప ♦ గలుషహరము.

మ. నిరతంబై నిరవద్యమై నిఖిలభి ♦ న్నిర్మాణమై నిత్యమై
నిరహంకారగుణాఢ్యమై నియమమై ♦ నిర్దోషమైనట్టి శ్రీ
హరి నామస్మరణామృతం బితడు ప్ర ♦ త్యక్షంబు సేవించె దా
మరణాంతంబున నిట్టి సజ్జనుని ధ ♦ ర్మంబేల వ్యర్థంబగున్.

వ. అని యిట్లు భగవద్దూతలు భాగవత ధర్మంబు నిర్ణయించి బ్రాహ్మణుని నతిఘోరంబైన మృత్యుపాశబంధజనితభీతిచే ముక్తుం

గావించి రంత నాయమదూత లాభగవద్దూతల సంభాషణ పరిభావం బుల దమ మనంబుల శాంతినొంది భగవత్తత్వజిజ్ఞాసితులై చేయునది లేక నిరాకృతులై యమలోకంబునకుం జని పితృపతికి సర్వంబును నెఱింగించిన నతండిట్లనియె. దండధరుండు పుండరీకాక్షుని చరణ కమలంబులు దనమనంబున సన్నిహితంబుగ జేసి వందనం బాచ రించి పరమభక్తిపరుండై వారలకిట్లనియె. కలడు మదన్యుండు ఘను డొక్కడని చెప్పి భగవంతుని వృత్తాంతంబులు కొన్ని వక్కాణించి చెప్పి మఱియు నిట్లనియె.

క. ఆదిగాన విష్ణుభక్తుల
గదియగ జనవలదు మీరు ♦ కరివరదు లస
త్పదపద్మ వినతివిముఖుల
దుదినంటం గట్టి తెండు ♦ ధూర్తులు వారల్.

సీ. ఏకసక్కెమునకైన ♦ నిందిరారమణుని
బలుకంగలేని దు ♦ ర్భాషితులను
గలలోననైన శ్రీ ♦ కాంతుని సత్పాద
కమలముల్ సూడని ♦ కర్మరతుల
నవ్వుచునైన గృ ♦ ష్ణ పరిశంసకు జెవి
దాలవేయని దుష్క ♦ థాభిరతుల
యాత్రోత్సవంబుల ♦ నైన నీశునిగుడి
త్రోవ ద్రొక్కగ లేని ♦ దుష్పదులను

తే.గీ. బరమభాగవతుల ♦ పాదధూళి సమస్త
తీర్థసారమనుచు ♦ దెలియలేని
వారివారి వారి ♦ వారి జేరిన వారి
దొలుత కట్టితెండు ♦ దూతలార.

వ. అని పలికెనని చెప్పి మరియు శుకుండిట్లనియె. శ్రీకృష్ణ నామసంకీర్తనంబు జగన్మంగళమనియు జగన్మోహనంబనియు జగజ్జే గీయమానంబనియును నిఖిలపాపైక నిష్కృతి యనియును నిఖిల

దుఃఖనివారణంబనియును నిఖిలదారిద్ర్యనిర్మూలకం బనియును నఖిల మాయాగుణవిచ్ఛేదకం బనియును సద్భావంబులగు హరివీర్యంబుల నాకర్ణించువారల చిత్తంబు లతినిర్మలంబులగుభంగిదక్కిన వ్రతాచరణంబులంగావనియును శ్రీకృష్ణపదపద్మంబులు హృత్పద్మంబుల తలచువారలన్యపాపకర్మంబులగు నవిద్యావ్యసనంబులం బొరయనేరరనియును నిజస్వామియైన యమధర్మరాజుచేత గీర్తింపంబడిన భగవన్మాహాత్మ్యంబు నాకర్ణించి విస్మితులై కాలకింకరులు నాటనుండియు వైష్ణవజనంబులదేరి జూడ వెఱతురు. నరేంద్రా! పరమగుహ్యంబగు నీయితిహాసంబును బూర్వకాలంబున సకలవిజ్ఞానగోచరుండైన కుంభసంభవుండు సకల దుఃఖవిలయంబును సకలపుణ్యానిలయంబైన మలయంబున పురాణపురుషుండైన పురుషోత్తము నారాధనంబు సేయుచుండి నాకెరిగించెనని చెప్పిన విని విస్మయానందహృదయుడై పరీక్షిజ్జనపాలుం డిట్లనియె.

మరియు వరాహపురాణము కైశికోపాఖ్యానము. ౬౬ అధ్యాయము.

ఒకానొక చండాలకులజుడగు భగవద్దాసుడు కార్తీక శుద్ధ ఏకాదశి రాత్రి భగవంతుని గానముచేయు నిమిత్తము వెళ్లుచుండగా నొక బ్రహ్మరక్షస్సు మార్గమున నెదురై “నాకు పదిదినముల నుండి యాహారము లేదు నిన్ను నాకు బ్రహ్మ ఆహారార్థము కల్పించెను. గాన భక్షించెదను.” అని చెప్పగా ఈ చండాలకులజుడగు దాసుడు నావ్రతము పూర్తిచేసికొని తిరిగి వచ్చెదను. అప్పుడు నీవు భక్షించుమనిన తిరిగి వచ్చువారు గలరాయని యీ బ్రహ్మరక్షస్సనగా నానిత్యదాసుడు యీ క్రింది ప్రమాణవచనములను పలుకగా

శ్లో॥ గురుపత్నీం రాజపత్నీం యేతు గచ్ఛన్తి మోహితాః ।
తేషాంగతిం ప్రపద్యేవై యద్యహం నాగమేపునః॥

తా. అయ్యా నేను తిరిగి మీవద్దకు రానియెడల మోహముచే గురుపత్నిని రాజపత్నిని పొందినవాని దుర్గతిని పొందుదును.

శ్లో॥ గోకులస్య తృషార్తస్య జలార్థం అభిధావతః ।
విఘ్నమాచరతేయస్తు తత్పాపంస్యా దనాగమే॥

తా. అయ్యా నేను తిరిగిరానియెడల నీరుదాగబోవు గోవులనడ్డగించిన వాని పాపమును పొందుదును.

శ్లో॥ నారాయణమథాన్యైస్తుదేవై స్తుల్యంకరోతియః ।
తస్యపాపేనలిప్యేయం యద్యహంనాగమేపునః॥

తా. నేను తిరిగి రానియెడల శ్రీమన్నారాయణుని యితర దేవతలతో తుల్యుడని జెప్పువాడు పొందెడి పాపమును నేను పొందెదనని పలికిన విని యాబ్రహ్మరక్షస్సుకు సంతోషము కలిగి వెళ్ళి రమ్మనగా నద్దాసుండు యథాప్రకారము నద్దివ్యదేశంబునకుం జని ప్రభాతపర్యంతముజాగరణముచేసి తిరిగి బ్రహ్మరక్షస్సువద్దకు వచ్చుచుండగా మధ్యమార్గమున నొక మహాపురుషుడీశ్వపచునిచూచి నీవెక్కడికేగుచుంటివని యడుగగా నేను బ్రహ్మరక్షస్సు నొద్దకేగుచుంటినని పైవృత్తాంతము నంతయు వినిపింపగా అయ్యది నిన్ను భక్షించును గాన నీమార్గము విడువవలశినదని చెప్పగా సత్యమును విడువననిజెప్పి బ్రహ్మరక్షస్సును చేరి "స్వామీ వ్రతము పూర్తియైనది. నాశరీరమును భక్షించమనగా నాతని సత్యసంధత్వమున కాశ్చర్యమొంది బ్రహ్మరక్షస్సు" నీకు ప్రాణములయందాశయున్న యెడల రాత్రి నీవొనర్చిన గానఫలము నాకు ధారవోయు మనగా అట్లిచ్చువాడఁగానని జెప్పి నంతట బ్రహ్మరక్షస్సు ఒక జామొనర్చిన గాన ఫలమివ్వమని కోరగా నన్ను భక్షించవలసినదేగాని యీఫలమివ్వనన తిరిగి బ్రహ్మరక్షస్సు ఒక గీత ఫలమైనను నాకు దయచేసి యీ బ్రహ్మరక్షస్త్వమును వదలించవలశినదని ప్రార్థించగా దయాళుండై యట్లిచ్చి బ్రహ్మరక్షస్త్వమునుండి విముక్తునిగాఁజేసి తానును సన్నుతి జేరెనని శ్రీధరణీదేవితో వరాహుండానతిచ్చె.

మఱియు బ్రహ్మాండ పురాణమునం దుపోద్ఘాతపాదములో పరశురాములకు అగస్త్యులు కృష్ణప్రేమామృత స్తోత్రముపదేశించుటలో రెండు మృగములు విని ముక్తిజెందెను. మరియు.

శ్లో॥ వనేచరామః వసుచాహరామః । నదీస్తరామః నభయంస్మరామః । ఇతీరయంతో విపినేకిరాతాః। ముక్తింగతాః రామపదానుషంగాత్ ॥

ఇక్కడ పదములచివరను రామ అను రెండు అక్షరములుగల పదములను వుచ్చరించుటచేతనే కిరాతులకు ముక్తి లభించినది.

క. హరి నెరుగని యాబౌలుడు
హరి భక్తులతోడ గూడి ♦ హరి యనువాడు
న్సరియై దోషములడచును
గరువలితో నగ్ని తృణము ♦ గాల్చిన భంగిన్.

ఉ. ఆరయ వీర్యవంతమగు ♦ నౌషధమెట్లు యదృచ్ఛగొన్న ద
చ్చారుగుణంబు రోగముల ♦ చయ్యన బాపెడుమాడ్కి పుణ్యవి
స్ఫారుని నంబుజోదరుని ♦ బామరు డజ్ఞనవజ్ఞ బల్కిన
న్వారక దత్ప్రభావము ధృ ♦ వంబున నాత్మగుణంబు జూపదే.

మరియు ఆపత్కాలమందు ద్రౌపదిని రక్షించినది భగవన్నామమే అయ్యున్నది.

4. ప్రకృతి స్వరూపము.

భాగవతము. తృతీయ స్కంధము.

క. క్రమమున త్రిగుణము నవ్య
క్తము నిత్యము సదసదాత్మ ♦ కము మఱియు బ్రధా
నమునసగా బ్రకృతి విశే
షములవియు విశిష్టమనిరి ♦ సద్విదులెలమిన్.

వ. అందు ప్రకృతి చతుర్వింశతి తత్వాత్మకంబై యుండు. పృథివ్యాప్తేజోవాయురాకాశములును పంచభూతములును తన్మాత్రలు శబ్దస్పర్శరూపరస గంధంబులును త్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వా ఘ్రాణంబులును వాక్పాణిపాదపాయూపస్థలను దశేంద్రియంబులును మనోబుద్ధిచిత్తాహంకారములను నంతఃకరణచతుష్టయంబు, ననుచతుర్వింశతితత్వములనం బడునది. ప్రకృతి. భాగవతము.

5. జీవాత్మ స్వరూప నిరూపణము.

క. జ్ఞానాజ్ఞానంబులకుఁ
దానయుపాశ్రయము బుద్ధి ♦ తత్వాహంకా
రానూన లక్షణాఢ్యం
బైన మెరుక దాని జీవుడని చెప్పు ♦ శ్రుతుల్.

క. నయనముఖపాణి పాదము
లయమహీతావెందు గలిగి ♦ ఆద్యంత పరి
క్షయ వృద్ధిరహితమై ని
ర్ద్వయమగు తత్వంబున క్ష ♦ రంబండ్రు బుధుల్. భాగవతము.

క. తాత్వికములైన పురుష
స్త్రీత్వంబులులేవు పార్వ ♦ తీ! జీవునకా
తత్వమున కహంకృతి గ
ర్మిత్వమొలసి భావ్యవిధము ♦ మెయికొనుచుండుఁ.

ఆనుశాసనీకము॥

సీ. కరణంబు కర్మంబు ♦ కర్తయు నేర్పడి
రాజిత కారక ♦ త్రయముచేత
నఖిలంబు సంవ్యాప్త ♦ మైయుండు ఘ్రాణాదు
లును మనంబును బుద్ధి ♦ యును బ్రవరులు

కరణహేతువులంచుఁ ♦ గంధాది విషయ సం
తతియు మంతవ్యబో ♦ ద్ధవ్యములును
గమ్యహేతువులగు ♦ గప్పకొనగ నాన
గానముట్టగ విన ♦ గా దలంప

తే.గీ. నిశ్చయము దగఁజేయంగ ♦ నేర్పు లేదు
కలదు జీవాత్మునకు నవి ♦ కర్తృహేతు
భూతములు వాని విషయాను ♦ భూతి కతను
దొఱగు నిష్ఠలు మోక్ష హే ♦ తువులు సుమ్ము.

వ. కరణకర్మకర్తృకారకాత్మకుండగు జీవాత్ముండు భోక్త

అశ్వమేధపర్వము. జీవాత్మ స్వరూపనిరూపణ ప్రకారము.

6. జీవుని ప్రమాణ విషయము.

జీవుడణుప్రమాణుఁడు. పిపీలికయందును ఏనుగయందును జీవుడు సమానముగనే యుండును.

7. త్రిగుణ స్వభావము.

గీ. సత్య శౌచదయాదులు ♦ సాత్వికములు
రమణి లోభసంగాదులు ♦ రాజసములు
అనృతహింసాపరత్వ భ ♦ యాలసత్వ
ధైర్యహాని నిద్రాదులు ♦ తామసములు. అనుశాసనికము.

8. సృష్టి.

సీ. హరియందునాకాశ ♦ మాకాశమున వాయు
వనిలంబువలన హు ♦ తాశనుండు

హవ్యవాహనునందు ♦ నంబువు లుదకంబు
వలన వసుంధర ♦ గలిగె ధాత్రి
వలన బహుప్రజా ♦ వళి యుద్భవంబయ్యె
నింతకు మూలమై ♦ యెసగునట్టి
నారాయణుడు చిదా ♦ నంద స్వరూపకుం
డవ్యయుండజుడు న ♦ నంతుడాద్యు

తే.గీ. డాదిమధ్యాంత శూన్యుండ ♦ నాదిసిధ్ధ ను
డతనివలనను సంభూత ♦ మైన యట్టి
సృష్టిహేతుప్రకార మిా ♦ క్షించి తెలియ
జాల రెంతటిమునులైన♦జనవరేణ్య భాగ॥ ద్వితీయము.

9. సృష్టి వివరము.

వ. విను మాయావిభుండైన యీశ్వరుండు దనమాయం జేసి దైనయోగంబునం బ్రాప్తంబులైన కాలజీవాదృష్ట స్వభావంబులు వివిధంబులు సేయనిశ్చయించి గైకొని యీశ్వరాధిష్ఠితంబైన మహత్తత్వంబువలన నగుకాలంబున గుణవ్యతికరంబును స్వభావంబున పరిణామంబును జీవాదృష్టభూతంబైన కర్మంబునజన్మంబునయ్యె రజస్సత్వంబులచే నుపబృంహితంబై వికారంబు నొందిన మహత్తత్వంబువలనం దమఃప్రధానంబై దివ్యజ్ఞానక్రియాత్మకంబునగు నహంకారంబు గలిగె నదియురూపాంతరంబు నొందుచు ద్రవ్యశక్తియైన రాజసంబు క్రియాశక్తియైన తామసంబు జ్ఞానశక్తియైన సాత్వికంబునన మూడు విధంబులయ్యె నందు భూతాదియైన తామసాహంకారంబు వలన నభంబు కలిగె నభంబునకు సూక్ష్మరూపంబు భూతదృశ్యంబునకు బోధకంబైన శబ్దగుణంబు నభంబువలన వాయువు గలిగె వాయువు నకంబరాన్వయంబున శబ్దంబు స్పర్శంబునను రెండు గుణంబులు గలిగి యుండునవి దేహంబునందుండుటం జేసి ప్రాణభూతంబై

యింద్రియ మనశ్శరీరపాటవంబైన యోజస్సహోబలంబులకు హేతువై వర్తించు వాయువువలన రూపస్పర్శ శబ్దంబు లనియెడు గుణంబుల తోడ దేజంబు గలిగె దేజంబువలన రసరూప స్పర్శ శబ్దంబులనియెడు నాలుగు గుణంబులతోడ జలంబు గలిగె జలంబువలన గంధరసరూప స్పర్శశబ్దంబులనియెడు గుణంబులైదింటితోడ బృథివి గలిగె. వైకారికంబైన సాత్వికాహంకారంబువలన జంద్రదైవతంబైన మనంబు గలిగె మరియు దిక్కులు వాయువు నర్కుండు ప్రచేతసుండు మిత్రుండు ప్రజాపతియు ననియెడి దశదేవతలు గలిగెి. తైజసంబైన రాజసాహంకారంబువలన దిగ్దైవతంబైన శ్రవణేంద్రియంబు వాయుదైవతంబైన త్వగింద్రియంబు సూర్యదైవతంబైన నయనేంద్రియంబు ప్రచేతోదైవతంబైన రసనేంద్రియంబు నశ్వినీదైవతంబైన ఘ్రాణేంద్రియంబు వహ్నిదైవతంబైన వాగింద్రియంబు నింద్రదైవతంబైన హస్తేంద్రియంబు నుపేంద్రదైవతంబైన పాదేంద్రియంబు మిత్రదైవతంబైన గంధేంద్రియంబు ప్రజాపతిదైవతంబైనగు హ్యేంద్రియంబులనియెడి దశేంద్రియంబులును బోధజనకాంతఃకరణైకభాగంబైన బుద్ధియు గ్రియాజనకాంతఃకరణంబైన ప్రాణంబును గలిగె. భాగవతము. ద్వితీయము.

---

10. సితి.

సితియున జగద్రక్షకత్వము. (భాగవతము. ఏకాదశ స్కంధము) స్వాయంభువ మనువు అబ్జగర్భునకుమ్రొక్కి యడిగినదేమన మాకెద్ది యాచరణీయమైన కర్మము. దాని నానతిమ్మనిన నీవు నీకుమాళ్ళు యజ్ఞములు చేసి సుఖముగ నుండవసిలనది. ప్రజలను ధర్మమార్గమున నడిపించి సజ్జనులను బ్రోవుమనిన స్వాయంభువు బ్రహ్మకిట్లనియె.

క. అనవుడు నతనికి నతడి

ట్లనితెర్ఘ భవదీయమైన ♦ యానతి యెట్ల

ట్లొనరించెద నాకును నా
తనయులకు వసించియుండ ♦ తగు నెలవెందుఁ.

గీ. అరయ లేరు విధాత యీ ♦ యఖిలజంతు
జాలమునకెల్ల నాధార ♦ భూతమైన
ధరణి యిప్పుడు ఘనజలాం ♦ తర్ని మగ్న
మైన కతమునఁజోటు లే ♦ దరయ తండ్రి.

క. కావున భూమ్యుద్ధరణము
గావించు నుపాయమిపుడ ♦ గైకొని నాకుఁ
దేవా! నీవెరిగింపుము
నావుడు పద్మజుడు దన మ ♦ నంబున దలచెఁ.

మ. జలమధ్యంబున లీనమొందిన ధరా ♦ చక్రంబు నే నేర్పున
న్నిలుపఁ న్వచ్చును బూర్వమందు జగము♦ల్నిర్మించునాఁడాదిన
ప్పల బుట్టించినమీఁద నివ్వసుమతిఁ ♦ బుట్టించితిఁ బుత్రయం
బులలోగుర్వింకి రసాతలాంతరమునుఁ♦బొందెఁగదాపృథ్వియుఁ.

సీ. అఖిల జగత్కల్ప ♦నాటోపమునకుం బొ
ల్పడిన నాచేత నె ♦ బ్బంగి నిపుడు
దవిలి విశ్వంభరో ♦ ద్ధరణంబు గావింప
నగునని సర్వ భూ ♦ తాంతరాత్ము
బురుషోత్తముని నవ ♦ పుండరీకాక్షు ల
క్ష్మీపతి దనమన ♦ స్థితుని జేసి
తలపోయుచున్న ప ♦ ద్మజు నాసికా వివ
రమ్మున యజ్ఞ వ ♦ రాహమూర్తి

తే.గీ. యఁథ్థినంగుష్ఠమాత్ర దే ♦ హంబుతోడ
జననమంది వియత్తల ♦ స్థాయియగుచు
క్షణములోపల భూరి గ ♦ జప్రమాణ
మయ్యె నచ్చటి జనముల ♦ కద్భుతముగ.

అంత మాయామయ వరాహఘుర్ఘురారావంబు బ్రహ్మాండ కఠోర పరిస్ఫోటనంబు గావింప విని జనస్తప సత్యలోకనివాసులైన మునులు ఋగ్యజుస్సామమంత్రంబుల వినుతించిరి. యజ్ఞవరాహరూపుండైన సర్వేశ్వరుండు సత్పురుషపాలన దయాపరుండు గావున దిగ్గజేంద్రలీలావిలోలుండై సప్తసాగరంబును రొంపిగా నుక్కింపగా సముద్రుండు భుజంబులెత్తి విశీర్ణహృదయుండై యార్తునిపగిది యజ్ఞవరాహ! నను రక్షింపుమని యాక్రోశింప నిశితకరాళక్షురతీక్ష్ణంబులయిన ఖురాగ్రంబుల జలంబులవిచ్ఛిన్నంబులు గావించి యపారంబైన రసాతలంబు ప్రవేశించి భూమిం బొడగను నవసరంబున.

క. శరనిధిలోన మహోగ్రా
మరకంటకుఁ డెదురగాంచె ♦ మఖమయగాత్రిన్
ఖురవిదళిత కులగోత్రిన్
ధరణి కళత్రిన్ గవేష ♦ ధాత్రిన్ బోత్రిన్.

ఇట్లు పొడగని దైత్యుండు రోషభీషణాకారుండై

మ. గదసారించి యసహ్యవిక్రమ సమ ♦ గ్రస్ఫూర్తిచే వేయగా
నది దప్పించి వరాహమూర్తి నిజదం ♦ ష్ట్రాగ్రాహతిం ద్రుంచె
బెంపొదవం గ్రోధమదాతిరేక బలశౌ ♦ ర్యోదార విస్తార సం
పదఁ బంచాస్యము సామజేంద్రుఁ జలమొ ♦ ప్పం దుంచు చందంబునన్

మ. దితిజాధీశుని నీగతిం దునిమి యు ♦ ద్వృత్తిం దదీయాంగ శో
ణితపంకాంకిత గండతుండుఁడగుచు ♦ న్విష్ణుండు దానొప్పె వి
స్తృత సంధ్యాంబుదధాతు చిత్రిత సము ♦ ద్దీప్తక్షమా భృద్గతిన్
క్షితి దంష్ట్రాగ్రమునన్ ధరించి జలరా ♦ శింబాసి యేతేరగన్.

తే. బాలశీతాంశురేఖా వి ♦ భాసమాన
ధవళ దంష్ట్రాగ్రమున నున్న ♦ ధరణి యొప్పె
హరికి నిత్యానపాయిని ♦ యైన లక్ష్మి
నెరయ బూసిన కస్తూరి ♦ నికర మనగ.

[భాగవతము. తృతీయము.]

11. ప్రళయము.

ప్రళయప్రకారంబు వినుము. రాత్రియగుటయు నవ్యక్తం బహంకృతి పురుషుబోధించిన నతండు పండ్రెండు మూర్తులుగై కొని రస్మిజాలంబుల జరాయుజప్రభృతి సర్వభూతంబులను యేపుమాపినం గూర్మపృష్ఠంబుగాని పృథివి జలమయంబగు జలంబులోకంబులెల్లం దనమయంబుగాచేర్చి దన్నుం గాలాగ్ని మడయింపంగుందియు బ్రజ్వల జ్వాలాభీలంబగు నయ్యనలంబు అనిలంబుచేతంజెడు. నెండును దానద్గైమై పరగు నమ్మహాబలునాకసంబు మ్రింగు నతివితతంబులగు నవ్వి యత్తత్త్వంబు మనంబు గ్రసియించు మనంబు నయ్యహంకారా ధిష్ఠిత పురుషుండుకబళించు నహంకృతి నవ్యక్తంబులోగాను. ఇట్లు రేయిపోయిన నెప్పటియట్లవర్తిల్లు. (భారతము. శాంతిపర్వము. యాజ్ఞవల్క్య జనకరాజ సంవాదము).

12. పరమపదము.

ఆ. వె. మూడు లోకములకు ♦ మూలమై యాధార
భూతమై త్రికాల ♦ ముల దదభ్యు
దయమునకు నిదాన ♦ మై యొప్పు నెయ్యది
యదియ విష్ణు పరమపదము దెలియ. విష్ణుపురాణము.

గీ. ధ్యానయోగ నిశ్చయ మగు ♦ నంతరంగ
మెడల విడుచు గుణంబుల ♦ నిద్ధశాంత
మైన నిర్గుణ వస్తువు ♦ నంను గలయు
బరమపదమది దానికి ♦ బరము లేదు. శాంతిపర్వము.

శుద్ధసత్వమయమగు నట్టిదియు నిత్యముక్తులుండినట్టిది పరమపదము.

13. మోక్ష ప్రకారము.

జీవుడు ప్రకృతి సంబంధమును విడుచుటయే మోక్షమనబడును.

క. పునరావర్తనరహితుం
డనఘా పరమాత్ము జెందు ♦ నట్టి పురుషుడ
వ్వినుతావస్థను మోక్షం
బని చెప్పదురంతకంటె ♦ నధికము గలదే. భాగవతము.

క. విను కేవలుడగు జీవుడు
తనుబరముగ్నాగ జూచి ♦ తల్లీనత్వం
బున వెలుగునది నిరామయ
మనంతమగు పదముసువ్వె ♦ యతులవివేకా.

క. సంతోషమ్మున నేగతి
శాంతాత్మునకొదవు దాని ♦ సద్గతిగా వే
దాంతవిదులు గొనియాడు దు
రింత నిజము దీని నీవు ♦ నెరుగు మునీంద్రా. శాంతిపర్వము.

క. సంగము బంధమఖిల ని
స్సంగత మోక్షంబు బహు వి ♦ చారములేలా
పింగజటాజూట కలిత
గంగా! బాలేందు మహిత ♦ గౌరీసహితా. అనుశాస.

14. నరకము.

దుష్కృతకర్మఫల మనుభవించుచోటు నరకము.

వ. ఘోరకర్మంబుల నొనరించి ప్రాణిహింసకు లగువారు రౌరవంబు సూకర తాల తప్తకుంభ మహాజ్వాల క్రిమిక్రిమిభక్ష విష్టా కర్ణ మూత్రాకర్ణ అగ్నిజ్వాల మహాఘోర స్వభోజన మొదలగు నరకంబులు యముని పట్టణ ప్రాంతంబున నుండు. (బ్రహ్మాండ

పురాణము) రౌరవము, మహారౌరవము. అంధకూపంబును, క్రిమి భోజనంబును, నావీచిరయంబును సందంశమును, దష్ట్రోర్మియు, రేతః పానంబును, సూచీముఖంబును మొదలగు అష్టావింశతి నరకంబులు గలవు. భాగవతము 5-వ స్కంధము.

15. శరీరము.

గీ. మాంస శోణితాస్థి ♦ మయ శరీరంబులు
తానుగాగ నాత్మ ♦ దలచు నట్టి
కృపణ జనులు వీని ♦ కీడు గానగ లేక
చిక్కిచెడు దురింత ♦ నిక్కవంబు. అశ్వమేధ పర్వము.

క. శారీరస్థితికి ప్రథమ
కారణమై యుండు నాడి ♦ కా దశకము సం
చారికములు నింద్రియముల
కారయనాడికలు మరియు ♦ నై దమలమతీ.

గీ. స్థూలభంగులు పది మును ♦ సూక్ష్మ భంగు
లయిదు నివి వీనికంటె న ♦ త్యంత సూక్ష్మ
భంగి హృదయంబు నడుమగా ♦ బరగియున్న
నాడి యది సర్వగతయగు ♦ జూడజూడ.

క. ఆ చూపుమరగి చిత్తం
బేచవికింబోదు బోయె ♦ నేని మరలు పం
గోచరమగు వెలిచవులం
బాచిన లోచవిని నిలిచి ♦ పరమాత్మ గనుగా.

క. ఆవిధము శుక్లగతి గను
భావమునకు గాని పట్టు ♦ వడదు వినుము శు
క్లావేశము సంకల్పజ
మావాసము శుక్లమునకు ♦ నఖిలాంగకముల్.

ఆ.వె. శుక్లమునకు మనసు ♦ సూక్ష్మరూపము మనో
బలము నిల్వరింప ♦ పక్వబుద్ధి
యోపునరుణ వృద్ధు ♦ లు పపరిజ్ఞాన దా
ర్ఢ్యల్యమూఢవికల ♦ భావులగుట.

క. కావున శుక్లస్థితికిఁ
గావించిన యట్టి పుణ్య ♦ కర్మములకు ద
చ్ఛ్రేవతి యమనియమాదుల
తోఁ ప్రవ సారనువలయు విషయ ♦ దూరాత్మకుడై.

వ. వినుండు సకల జన్మంబులందును ధర్మార్థచరణ కారణం బయిన మానుషజన్మంబు దుర్లభం బందు బురుషత్వంబు దుర్గమం బదియు శతవర్షపరిమితంబయిన జీవితకాలంబున నియతమైయుండు నందు సగమంధకారబంధురంబై రాత్రి రూపంబున నిద్రాదివ్యవహారంబులనిరర్థకంబై.చను దక్కిన పంచాశద్వత్సరంబులు అందును బాల్యయౌవనకౌమార కైశోరవయో విశేషంబులవింశతిహాయనంబులు గడచు కడమ ముప్పది యబ్దంబులు నింద్రియంబులచేత పట్టువడి దురవగాహంబులయిన అరిషడ్వర్గపాశంబుల గట్టువడి విడివడ సమర్థుండుగాక ప్రాణంబులకంటెను మధురాయమాణమైన తృష్ణకులోనై భృత్యతస్కరవణిక్కర్మంబులఁ బ్రాణహానియైన నంగీకరించి పరార్థంబుల నర్థించుచు రహస్య సంభోగ చాతుర్య సౌందర్య విశేషంబుల ధైర్యవల్లికాలవిత్రంబులయిన కళత్రంబులను మహనీయ మంజుల మధురాలాపంబులుగలిగి వశులయిన శిశువులను శీలవయో రూపధన్యలగు కన్యలను వినయవివేక విద్యాలంకారులైన కుమారులను గామిత ఫలప్రదాతలగు భ్రాతలను మమత్వప్రేమదైన్య జనకులగు జననీజనకులను సకల సౌజన్య సింధువులయిన బంధువులను ధనకనక వస్తువాహన సుందరంబులయిన మందిరంబులను సుకరంబులైనపశుభృత్యనికరంబులను వంశపరంపరాయత్తంబులయిన విత్తంబులను వర్జింపలేక సంసారంబు నిర్జించు నుపాయంబు గానక తంతు

వర్గంబున నిర్గమద్వారశూన్యంబైన మందిరంబు జేరి చిక్కువడి వెడలెడి పాటవంబు సాలక తగులువడు కీటకంబు చందంబున గృహాస్థుండు స్వయంకృత కర్మబద్ధుండై శిశ్నోదరాది సుఖంబుల ప్రమత్తుండై నిజకుటుంబపోషణ పారవశ్యంబున విరక్తిమార్గంబు దెలియనేరక స్వకీయపరకీయభిన్నాభిమానంబున నంధకారంబునం బ్రవేశించుగావున కౌమార సమయంబున మనీషాగరిష్ఠుండై పరమభాగవత ధర్మంబుననుష్ఠింపవలయు దుఃఖంబులు వాంఛితంబులుగాక చేకురు భంగి సుఖంబులును గాలానుసారంబులై లబ్ధంబులగుంగావున వృథాప్రయాసంబున నాయుర్వ్యయంబు సేయంజనదు. హరిభజనంబున మోక్షంబు సిద్ధించు విష్ణుండు సర్వభూతంబులకు నాత్మేశ్వరుండు ప్రియుండు ముముక్షువైన దేహికి దేహావసానపర్యంతంబు నారాయణచరణారవిందసేవనంబు కర్తవ్యంబు. సప్తమస్కంధము.

16. శరీర లక్షణము. ఆయుర్వేదము. వైద్య గ్రంథము.

శ్లో॥ కలాస్సప్తాశయాస్సప్తధాతవస్సప్తతన్మలాః । సప్తోపధాతవస్సప్తత్వచస్సప్తప్రకీర్తితాః॥ త్రయోదోషానవశతం స్నాయూనాం సంధయాస్తథా । దశాధికంచద్విశతమస్థ్నాంచత్రిశతం తథా॥ సప్తోత్తరం మర్మశతం సిరాస్సప్తశతంతథా । చతుర్వింశతిరాఖ్యాతా ధమన్యోరసవాహికాః॥ మాంసపేశ్యస్సమాఖ్యాతా నృణాం పంచశతంబుధైః । స్త్రీణాంచవింశత్యధికాకండరాశ్చైవషోడశ॥ నృదేహేదశరంధ్రాణి నారీదేహేత్రయోదశ । ఏతత్సమాసతః ప్రోక్తంవిస్తరేణాధునోచ్యతే॥

తా. మనుజుల శరీరంబున రసాదిసప్తధాతువులకు హద్దుగనుండెడి యేడుకళలును ఉదరంబున యేడుఆశయంబులును, రసము, రక్తము, మాంసము, మేదస్సు, మజ్జ, అస్థి శుక్లములన యేడుధాతువులును, ఆధాతువులకు యేడు మలస్థానంబులును, సప్తధాతువులకు సమీపమున నుండెడు యేడుఉపధాతువులును యేడు చర్మపొర

లును వాతపిత్తకఫంబులను మూఁడు దోషంబులును ౭౦౦ నరములును ౨౧౦ ప్రధానంబులగు సంధులును శరీరంబున కాధారభూతములై ప్రధానంబుగనుండెడు ౩౦౦ యెముకలును జీవాధారంబుగ నుండెడు ౧౦౭ మర్మస్థలంబులును దోషము, ధాతువు, ఉదకము వీటిని వహించెడు ప్రధానంబులగు ౨౦౦ నాడులును రసము వహించెడి ౨౪ నాడులును పురుషుని శరీరంబునందు ౫౦౦ మాంసపు సంచులును స్త్రీల శరీరంబున ౫౨౦ మాంసపు సంచులును నున్నయవి. మరియు స్త్రీ పురుషులకు ౧౬ స్థూల నరంబులును గలవు. పురుష దేహంబున ౧౦ రంధ్రంబులును స్త్రీ దేహంబున ౧౩ రంధ్రంబులును నున్నయవి. వీటి వివరంబులు ఆయుర్వేద గ్రంథములయందు యింకను విపులముగా నున్నయవి యిక్కడ నిక గ్రంథ బాహుళ్య వదిలి పెట్టితిమి. శార్ఙ్గధరసంహిత.

17. పిండోత్పత్తి ప్రకారము.

సీ. కైకొని మఱి పూర్వ ♦ కర్మాను గుణమున
శశ్వత్ప్రకాశకుం ♦ డీశ్వరుండు
ఘటకుండు గావున ♦ గ్రమ్మఱ జీవుండు
దేహసంబధంబు ♦ దివిరి తాల్ప
దొరకొని పురుషరే ♦ తోబిందు సంబంధి
యై వధూగర్భంబు ♦ నందు జొచ్చి
కైకొని యొక రాత్రి ♦ గలలన్ను పంచరా
త్రముల బుద్బుదమును ♦ దశమ దివస

తే.గీ. మందు గర్కంధువై యుండు ♦ నంతమీద
పేశమగు నంతమీదట ♦ బేర్చి యండ
కల్పమగు నొక్క నెల మస్త ♦ కమును మాస
యుగళమై గను గర చర ♦ ణములు బొడము.

వ. మఱిమాసత్రయంబున నఖరోమాస్థిచర్మంబులు లింగచ్ఛిద్రంబులును గలిగి నాలవమాసంబున సప్తధాతువులు పంచమమాసంబున క్షుత్తృష్ణలు షష్ఠమమాసంబున మావిచేతం బొదువంబడి తల్లి కుక్షిని దక్షిణ భాగంబునం దిరుగు మాతృభుక్తాన్నపానంబుల వలన దృప్తిం బొందుచు సప్తధాతువులును గలిగి జంతు సంకీర్ణంబగు విణ్మూత్రగర్భంబందు దిరుగుచు గ్రిమిభక్షితశరీరుండై మూర్ఛలం బొందుచు దల్లి భక్షించు నట్టి తిక్తోష్ణలవణక్షారామ్లాద్యుల్బణంబులైన రసంబులచేత బరితప్తాంగుండగుచు జరాయువునగప్పంబడి బహిఃప్రదేశంబునందు నాంత్రంబులచేత బద్ధుండై కుక్షియందు శిరంబు మోపుకొని భుగ్నంబైన పృష్ఠగ్రీవోదరుండై స్వాంగచలనంబునందు నసమర్థుండగుచు బంజరంబునందుండు శకుంతంబు చందంబున నుండి దైవకృతంబైన జ్ఞానంబునం బూర్వజన్మదుష్కృతంబుల దలంచుచు దీర్ఘోశ్వాసంబు జేయుచు నేసుఖలేశంబునం బొందక వర్తించు నంత నేడవనెలయందు లబ్ధజ్ఞానుండై చేష్టలు గలిగి విట్క్రిమిసోదరుండై యొక్క దిక్కున నుండక సంచరించుచు బ్రసూతిమారుతంబులచేత నతివేష్టితుండగుచు యాచమానుండు దేహాత్మదర్శియు బునర్గర్భవాసంబునకు భీతుండగుచు బంధనభూతంబగు సప్తధాతువులచే బద్ధుండై కృతాంజలిపుటుడు దీనవదనుండునై జీవుండు దానెవ్వనిచే నుదరంబున వశియింప నియమింపబడె నట్టి సర్వేశ్వరుని నిట్లని స్తుతియించు.

క. అనయమును భువన రక్షణ
ము నకై స్వేచ్ఛాను రూప ♦ మున బుట్టెడి వి
ష్ణుని భయవిరహితమగు పద
వనజయుగంబర్థి గొల్తు ♦ వారని భక్తిన్.

చ. పరగుచునున్న దుర్వ్యసన ♦ భాజనమై ఘనదుఃఖమూలమై
యరయగ బెక్కుతూంట్లిడు మ♦హా క్రిమిసంభవమైన యట్టి దు

స్తర బహు గర్భవాసముల ♦ సంగతి మాన్పుటకై భజించెద
న్సరసిజనాభ భూరిభవ ♦ సాగరతారక పాదపద్మముల్.

క. అని కృత నిశ్చయుడయి యే
చిన విమలజ్ఞాని యగుచు ♦ జీవుడు గర్భం
బున వెడల నేరకుండగ
జనియె న్నవమాసములును ♦ జననీ యంతర్.

వ. దశమమాసంబున వాని నధోముఖుంగావించిన నుశ్వాస నిశ్వాసంబులు లేక ఘనదుఃఖభాజనుండు విగతజ్ఞానుండు రక్తదిగ్ధాంగుండై నిపాంధక్రిమింబోలి నేలంబడి యేడ్చుచుండు జ్ఞానవిహీనుండై జడుంబోలియుండి యందనిజభావానభిజ్ఞులగు పరులవలన వృద్ధి బొందుచు నభిమతార్థంబులం జెప్పనేరక యనేక కీటసంకులంబైన పర్యంకంబునందుశయానుండై యవయవంబులు కండూయమానంబులైన గోకనేరక యాసనోత్థానగమనంబుల నశక్తుండై తనశరీరచర్మంబు మశకమత్కుణమక్షికాదులు నొడువ గ్రిములచే వ్యథంబడు క్రిమికుంబోలి దోధూయమానుండై రోదనంబుచేయుచు విగతజ్ఞానుండై యుండుచు శైశవంబునందట్టియానుభవంబు గావించి పౌగండవయస్సున దదనురూపంబులగు నధ్యయనాది దుఃఖంబులనుభవించి తదనంతరంబయౌవనంబుప్రాప్తంబైన నభిమతార్థఫలప్రాప్తికిసాహసపూర్వంబులగు వృథాగ్రహంబులు సేయుచు బంచమహాభూతాదిలబ్ధంబగు దేహంబందు బెక్కుమారులహంకారమమకారంబులం జేయుచు దదర్థంబులైన కర్మంబులాచరింపుచు సంసారబద్ధుండగుచు దుష్పురుషసంగమంబున శిశ్నోదరపరాయణుండై వర్తింపుచు నజ్ఞానంబునం జేసి వర్ధిష్యమాణరోషుండగుచు దత్ఫలంబులగు దుఃఖంబులనుభవించుచు గాముకుండై నిజనాశంబునకు హేతువులగు కర్మంబులం బ్రవర్తింపుచుండు. తృతీయ స్కంధము.

18. శరీరదోషములు.

క. విను కామము క్రోధము భయ
ముసు నిద్రయు నిశ్వసనము ♦ భూవర దేహం
బున గల దోషము లీవై
దును మాపెడు తెరగు చెప్పెదఁ దెలియంగన్. శాంతి.

చ. వినుము జరాను బంధమున ♦ వెంట్రుకతండముబండ్లు వీనులున్
గనుగవయుంజరం బొరయు ♦ గా యొకయప్పుడు తృష్ణ జీర్ణగా
దనయము బేర్చి ప్రాణములు ♦ సప్పక బోవనిరోగమల్ప బు
ద్ధి నరులు ద్రోవలేరది మ ♦ దిఁజారనీరు సుఖార్థులై బుధుల్.
భారతము.

శ్లో॥ ఇంద్రియార్థేషువైరాగ్య మనహంకారఏవచ ·
జన్మమృత్యుజరావ్యాధి దుఃఖదోషాను దర్శనం॥ భగవద్గీత.

వ. మరియు వాతపిత్త శ్లేష్మంబుల వేరవేర జనించు వివిధరోగంబులను సన్నిపాతంబునుగలుగు సత్వరజస్తమ సుస్థితివిషమతమనోవ్యాధియు సంభవించు తక్కిన శారీరకములు యివియు రెండుతెరంగులు.

19. శరీర దోషపరిహారములు. (ఏ) ఆయుర్వేద గ్రంథములు.

సీ. క్షమక్రోధమునకు సం ♦ కల్పవర్జనము కా
మమునకు నప్రమా ♦ దంబు భయము
నకు సత్యసంసేవ ♦ నము నిద్రకును లఘు
భోజిత నిశ్వాస ♦ మునకు వైరు
లనిజెప్పి వెండియు ♦ నను ననేకములగు
దోషముల్ దొలగంగ ద్రోచు వెరవు
లను బెక్కులవి గను ♦ గొను వివేకముగల
పురుషుండు దన్మార్గ ♦ పరిచయమున

తే.గీ. విష్ణుమాయనుదోచు నీ ♦ విష్టపములు
భిత్తిచిత్రంబు విధమున ♦ ఫేనభంగి
బుద్బుదాకృతిగాగను ♦ బుధుడు వీని
సరకు సేయక మోక్షంబు ♦ దెరవు వెదకు. శాంతి.

వ. మరియు వాతపిత్త శ్లేష్మజనిత వివిధ దోషంబుల నివారణకు బ్రహ్మ ఆయుర్వేదమునిర్మించి భాస్కరున కుపదేశించె. ఆయన వలన ధన్వంతరి మొదలగువారు గ్రహించిరి. ఇప్పుడు వాడుక గ్రంథములు:—బసవరాజీయము, భారతకల్పము, శంభురాజీయము, శాంభవీకల్పము, శంకరశాస్త్రము, చరకగ్రంథము, భీమశాస్త్రము, భేషజకల్పము, రంగరాజీయము, రసరత్నాకరము, రసవాదము, రామగారుడము, రేవణసిద్ధకల్పము, నీతిశాస్త్రము, నేత్రాభరణము, నేత్రబుజసంహారము, సూర్యకల్పము, సూత్రస్థానము, సుప్రసిద్ధము, సూర్యశాస్త్రము, చంద్రకల్పము, ఇంద్రగారుడము, కాశిఖండము, గరుడరాజీయము, కర్మవిపాకము ధర్మపాకము, సింధూరమణిదర్పణము, చింతామణియును, అగ్నిమతాంతరము, అన్యశాస్త్రము, సిద్ధసారము, చికిత్సాసారసిద్ధసంగ్రహము, శారీరమును చాటుశాస్త్రము, బ్రహ్మగారుడము, వాగ్భటము, మాధవీయము, అశ్వినీకల్పము, ఆయుర్వేదము, నందినాధీయము, నాకశాస్త్రము, నిత్యనాధీయము, సత్యామృతము, పూజ్యపాదీయము, భుజంగశాస్త్రము, దేవీశాస్త్రము, దినబుతుదివ్యామృతము, వైద్యజీవనము, వైద్యకావ్యము, లోలంబరాజీయము, బాలగ్రహశాస్త్రము, అశ్వశాస్త్రము, విశ్వమూలికానామసంగ్రహము, మృగశాస్త్రము, మృత్యుంజయకల్పము, విహంగశాస్త్రము, విజయశాస్త్రము, భూధరకల్పము, భూతవిమోచనశాస్త్రము, గజశాస్త్రము, విజయజయము, సింధూరజశాస్త్రము, శమనకల్పము, అపత్యశాస్త్రము, భవరోగసంహారము, అంజనీకల్పము, అమృతధారసంగ్రహము, రాక్షసకల్పము, రాజక్రియపబంధము, ద్రవ్యభేదము, ద్రవ్యగుణము, ధనదశాస్త్రము, విసయ

కల్పము, మయూరధ్వజకల్పము, మహాశాస్త్రమునను సమస్త వైద్య శాస్త్రములుపరిశీలించి యేర్పరచిన వైద్యనాథీయము మొదలగు వైద్యశాస్త్రములం గల కషాయములు కల్కములు చూర్ణములు హిమకల్పములు మంథములు కటుకములు లేహ్యములు ఆవిరులు గండూషణములు పట్లు పొగలు కాటుకలు పట్టీలు కట్లు వస్తికర్మ ఘృతములు తైలములు రసాయనములు అరిష్టములు క్షారములు ఫాంటములు భస్మాదులు మొదలగు ఔషధసేవలవలన తద్దోషములు నివారింపం గలవు.

20. శరీరమున స్త్రీ పురుష భాగములు.

క. వనిత గుణంబులు చర్మం
బును మాంసము శోణితంబు ♦ పురుషగుణాగతిఁ
బను మజ్జాస్థి స్నాయువు
లనఘ తపోవిభవ మిట్లు యని ♦ శ్రుతి చెప్పఁగా.

21. ఇంద్రియ వ్యాపార గుణ గ్రహణములు.

శ్లో ॥కురంగమాతంగపతంగభృంగ మీనాహతాః పంచభిరేవపంచ
ఏకఃప్రమాదీసకథం నహన్యతే యస్సేవ తేపంచభిరేవపంచ

తా. కురంగము కర్ణములవల్లను, మాతంగములు త్వక్కువల్లను, పతంగములు నక్షుస్సువల్లను, భృంగము నాసికవల్లను, మత్స్యము జిహ్వవల్లను నశించుచున్నవి. ఒక్కొక్క ఇంద్రియ సేవవల్లనే యిట్టి స్థితి సంభవించెను. పంచేంద్రియ వ్యాపారులకు నెట్టిస్థితి సంభవించునో చెప్పనక్కరలేదు గదా.

చ. వనకరిజిక్కె మైననకు ♦ వాచవికిం జెడిపోయె మీను తా
వినికి నశించె జిల్వ గను ♦ వేదురు జెందెను తేళ్ళు తావిలో

మునిగి నశించె దేటిదర ♦ మా ధర నింద్రియ పంచకంబునర్థా
దనమనమీద నేటికిని ♦ దాశరథీ కరుణాపయోనిధీ.

మఱియు భాగవతము ఏకాదశస్కంధములో శ్రీకృష్ణుడు యుద్ధవునకు పరమార్థోపదేశముచేయుటలో అనేక జంతువులవల్ల ననేక సంగతులు గ్రహించినట్టు వున్నది. అవి యేవనిన.

వ. అతితీవ్రంబైన మోహంబు కొరగాదు. అట్లుగాన నిరంతర హరి ధ్యానపరుండయి భూమి, పవన, గగన, జలకృపీటభవసోమ సూర్యకపోతలివ్య, జలధి, శలభ, మధుక్షికాజగరద్విరేఫ హరిణపాఠీన, పింగళాకురరడింభక, కుమారికా, శరకృత్సర్పాలూపేశ, కృత్తుల, సముదయంబునుండి వానిగుణంబు లెరింగికొని యోగీంద్రులు మెలంగుదురనిన.

క. ఇవి తెలియవలయు నాకును
బ్రవిమలమతి వీని దెలియ ♦ బలుకు మనంగా
గ్రమమున వినుమని కృష్ణుడు
సవినయుడగు నుద్ధవునకు ♦ చయ్యన జెప్పె.

వ. ఇవ్విధంబున భూమివలన సైరణయుగంధవహునివలన బంధురంబగు పరోపకారంబును విష్ణుపదంబువలన గాలసృష్టిగుణసాంగత్యంబును ఉదకంబువలన నిత్యశుచిత్వంబు నగ్నివలన నిర్మలత్వంబును నిశాకరప్రభాకరులవలన నధికాల్పసమత్వ జీవగ్రహణమోక్షంబును గపోతంబువలన గళత్రపుత్రస్నేహంబు నజగరంబువలన స్వేచ్ఛాసమాగతాహారంబును వననిధివలన నుత్సాహశోషణంబులును శలభంబువలన శక్త్యనుకూలకర్మాచరణంబును భృంగంబువలన సారమాత్రగ్రహణవిశేషంబును స్తంబేరమంబువలన గాంతావైముఖ్యంబును సరఘువలన నిరంతరసారసంగ్రహణంబును హరిణంబువలన చింతాపరత్వంబును జలచరంబువలన జింహ్వాచాపల్యంబును బింగళవలన యదృచ్ఛాలాభసంతుష్టియు గురరంబువలన మోహపరిత్యాగంబును కుమారికవలన సంగత్యాగంబును శరకారునివలనం దదేక

నిష్ఠయు దందశూకంబువలన పరగృహవాసంబు నూర్ణనాభివలన సంసారపరిత్యాగంబును గణుందురువలన లక్ష్యగతజ్ఞానంబుననంగల వీని గుణంబు లెఱిగి కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్యం బులను యరిషడ్వర్గంబుల జయించి జరామరణవిరహితంబుగా ప్రా యువశంబు జేసి గాత్రపవిత్రత్వంబున కరుగుచు షట్కర్మరతుండై విజనస్థలియందు సంచరించుచు శరీరధారణార్థంబు నియమితస్వల్ప భోజనుండై ఖేదమోదంబుసరియకా భావించి లోభమోహంబుల వర్జించి నిర్జితేంద్రియుండై యొంటరుంగక యాత్మనిష్ఠచే బవిత్రాంతః కరణుండైన యోగి నాయందు గలియు.

పై విషయముల తాత్పర్య వివరము. భాగవతసారము.

1. భూమివలన కంపాది హేతువులు గలిగినను భూమినిష్కం పముగా నుండును గాన నది నేర్చుకొనదగినది. 2. వాయువువలన సర్వత్రప్రచారముకలిగినను వాయువునకు సువాసన దుర్వాసనలతో సంగములేనట్లు నిస్సంగత్వము వాయువువలన నేర్చుకొనతగినది. 3. అకాశము చరాచరములతో గలసినను వాస్తవముగా నాకాశ మునకు భేదములేనట్లు ఆత్మకు పరిచ్ఛేదరాహిత్యము జూడనగు. 4. జలము స్వచ్ఛత్వస్నిగ్ధత్వమధురత్వముచే జలమెట్లు దానిలో స్నానముచేసిన వారిని బావనముచేయునట్లు స్పర్శనదర్శనధ్యానము వలన మునిశిష్యులను పావనముచేయును. 5. అగ్ని తేజోవంతుడగుట వలన భక్ష్యాభక్ష్యములనుగ్రహించి ననుదోషిగానట్లు బ్రహ్మజ్ఞానికి గూడ వాసిని దినుటవలన దోషములేదని దెలియనగు. 6. చంద్రు నివలన గ్రహించునది దేహమున కీగర్భాదానాది వికారములుగాని ఆత్మకుగావని చంద్రుని క్షీణవృద్ధికళలవలె నరయనగు. 7. సూర్యు నివలన జలపూర్ణఘటాద్యుపాధి భేదముచే భిన్నుడుగ గనబడినను వాస్తవముగ భిన్నుడుగానట్లు పరమాత్మ భిన్నుడుగాడని తెలియనగు. 8. కపోతమువలన గ్రహించునది స్త్రీపుత్రాది స్నేహముచే గపోత మునశించెగాన జ్ఞాని యితరులతో సంగము చేయుతగదు. 9. అజ

గరమువలన గ్రహించునది అదృష్టప్రాప్తమైన పదార్థమజగరమువలె భుజింపవలెననుట. 10. సముద్రమువలన గ్రహించునది నదీనదముల గమనాగమనములచే నేమి కాలవైపరీత్యమునగాని సముద్రమెట్లు చలింపదో యట్లే కామాదులచే క్షోభము నొందక కూడదు. 11. మిడుత (పతంగము) వలన గ్రహించునది అగ్నిరూపముచే మిడుతభ్రమజెంది దానిలోబడి నశించిన రీతిని స్త్రీరూపమును జూచి పురుషుడు మోహమును బొందరాదని తెలియవలయును. 12. భృంగమువలన గ్రహించునది పూవులలోని రసము మాత్రము గ్రోలిన యట్లు మహాత్ములవలన శాస్త్రము విని సారమగు తత్వము గ్రహింపవలయు. 13. మొగగజమువలన గ్రహించునది ఆడఏనుగయొక్క స్పర్శముచే జెడినయట్లు ముని, కాంతా స్పర్శమువలన చెడునని తెలియవలయు. 14. తేనెటీగలవలన తేనెను పోగుచేసిన ఈగను కొట్టి తేనెను తిను బోయ కథవలన ధనసంచయముచే జెడు లుబ్ధవృత్తిమానవలయుననుట. 15. లేడివలన గ్రహించునది శ్రవణేంద్రియలోలత్వముచే చెడిపోయినట్లు చెడునుగాన శ్రవణేంద్రియలోలుడు గాకూడదు. 16. చేపవలన గ్రహించునది జిహ్వాచాపల్యంబువలన చెడినదిగాన జిహ్వాచాపల్యంబు కూడదనుట. 17. పింగళ యను భోగస్త్రీవలన సంసారమందత్యాసక్తి వదలుట. 18. కురలమువలన గ్రహించునది కురలపక్షి మాంసము నోటనుంచుకొని పోవుచుండగా నింకొక పక్షి తీసికొని పోవును గాన ధనసంగ్రహమునకు దానముండవలయునని గ్రహింపనగు. 19. బాలుడువలన గ్రహించునది అభిమానరాహిత్యము మునికవసరమని తెలియనగును. 20. పిల్లచేతి కంకణమువలన గ్రహించునది పిల్లచేతికి కంకణమున్న యెడల నిశ్శబ్దముగా యుండునట్లు సన్యాసి కితర సహవాసము కూడదని. 21 బాణముల చేయువానివలన గ్రహించునది బాణములను చేయువాని వలె నేకాగ్రచిత్తముతో నుండవలయునని. 22. సర్పమువలన గ్రహించునది చీమలు కట్టిన పుట్టలో పాము జేరినట్లు యితరుల యింటిలో సన్యాసి చేరవలె. 23. సాలెపురుగువలన గ్రహించునది ఈశ్వ

రుడు ప్రపంచమున కభిన్ననిమిత్తోపాదానకారణమని గ్రహింపనగు
24. భ్రమరంవలన గ్రహించునదిచేయు నిరంతరధ్యానముచే భ్రమర
మగునట్లు. మానవుడగు ధ్యాతధ్యానముచే ధ్యేయాకారమునగునని
గ్రహింపనగు.

22. ఆత్మ యితరములను గ్రహించు విధము.

యతీంద్రమతదీపికలో :—గ్రహణ ప్రకారస్తు, ఆత్మామనసా సంయుజ్యతే, మనయింద్రియేన, ఇంద్రియమర్థేన, ఇంద్రియాణాం ప్రాప్యకారిత్వనియమాత్ అతోఘటాది రూపార్థస్య చక్షూరూపేంద్రియస్యచసన్నికర్షేసతి అయంఘట ఇతిచాక్షుషజ్ఞానంజాయతే.

తా. ఆత్మ మనస్సుతో కలియును మనస్సు యింద్రియముతో కలియును. ఇంద్రియము పదార్థమును గ్రహించు స్వభావము గలదగుటవలన ఘటాది రూపపదార్థములును చక్షురూపేంద్రియములును సమీపించినవగుటచే 'ఇది ఘట మని గ్రహించునది. చక్షుస్సుజ్ఞానమనముకును.

23. నాలుగు వర్ణములు పుట్టుటకు కారణము.

శ్లో॥ చాతుర్వర్ణం మయాసృష్టం గుణకర్మవిభాగశః ।
తస్యకర్తారమపి మాం విద్ధ్యకర్తారమవ్యయం॥ (భగవద్గీత)

తా. గుణకర్మ విభాగమువలన బ్రహ్మక్షత్రియాది వర్ణచతుష్ట్యయమును ఆయావర్ణాశ్రమోచిత కర్మలను నేను నిర్మించి యున్నాడను. పరమార్థమునందు వానికి నేను కర్తను కాను.

24. సకల శరీరములు కలుగుటకు కారణము.

సీ. సురసిద్ధసాధ్యకి◆'న్నర నరచారణ
 గరుడగంధర్వ రా◆క్షస పిశాచ

భూత భేతాళ కిం ♦ పురుష కూశ్మాండ గు
హ్యక ఢాకినీ యక్ష ♦ యాతుధాన
విద్యాధరాప్సరో ♦ విషధర గ్రహమాతృ
గణవృకహరిఘృష్టి ♦ ఖగమృగాళి
భల్లూక రోహిత ♦ పశువృక్షయోనుల
వివిధకర్మంబుల ♦ వెలయ బుట్టి

తే,గీ. జలనభోభూతలంబుల ♦ సంచరించు
జంతుచయముల సత్వర ♦ జస్తమోగు
ణములదిర్యక్సురాసుర ♦ నరధరాధి
భావములభిన్ను లగుదురు♦పౌరవేంద్ర. ద్వితీయస్కంధము

25. పుణ్యాపాపము లంటియుండుటను గురించి.

క. చనినచను నున్ననుండును
మనుజుం డొకటి సేయ జేయు ♦ మనుజాధిప తో
డనె దగిలి నీడవోలెను
విను జేసిన కీడు మేల్లు ♦ విడువవు వానిన్.

చ. మనుజుడు పుణ్యాపాపములు♦మానుగనిందొనరించుచున్ మదిన్
దనువు దొరంగి పోవునెడ♦దప్పవు కర్మము నీడవోలె దా
వెనుకనె యేగి భూరిముఖ♦విశ్రుతియుః బటుదైన్య దుఃఖముల్
దనుకగ జేయు గ్రమ్మరగ♦దాన యొనర్చు భవంబు దేహికిన్.

(అరణ్యాపర్వము)

శ్లో॥ శరీరం యదవాప్నోతి । యచ్చాప్యుత్క్రామతీశ్వరః
గృహీత్వైతానిసంయాతి । వాయుర్గంధానివాశయాత్ ॥

తా. పరిమళమునకు స్థానమైన పుష్పంబులందుండు వాని సూక్ష్మాంశములైన వాసనలు మాత్రము వాయువు గ్రహించుకొని పోవునట్లు దేహేంద్రియములకు ఈశ్వరుండైన జీవుడు శరీరమునుండి ఉత్క్రమించునప్పుడు సూక్ష్మములైన ఈయింద్రియములను గ్రహించుకొని పోవును. (భగవద్గీత పురుషోత్తమ ప్రాప్తియోగం.)

శ్లో॥ అర్థాగృహే నివర్తంతే । శ్మశానేమిత్రబాంధవాః
సుకృతం దుష్కృతంచైన । గచ్ఛంత మనుగచ్ఛతి॥

తా. మృతుడైన జీవుని ధనము యింటివద్దనే విడుచును. మిత్రబాంధవులు స్మశానము వద్ద విడుతురు సుకృతదుష్కృతములు విడువక వెంటనే వెళ్లును.

26. పుణ్యాపాపముల యనుభవ కాలనిర్ణయము.

క. సమయంబైనను కుసుమ ఫ
లము లెట్టులదోచు తరువు ♦ లాదరితో క
ర్మమునం బొడమును సుఖదుః
ఖములట్టుల నిష్ప్రియత్న ♦ కలితోర్వ్యాతిక్. భారతం.

క. ద్రుమముల దళకుసుమ ఫలో
ద్గమముల క్రియకర్మముల నొ ♦ దవు తత్ఫలముల్
తమాతమతరి కర్తకు భో
గ్యములై నియతి శుభశు ♦ భాకారములర్. భారతం.

సీ. దుఃఖంబు బొమ్మని ♦ త్రోచి సుఖంబు ర
మ్మని తెచ్చికొన వశ ♦ మయ్య! వాని
దొలిబామునందలి ♦ దుష్కృతంబును సుకృ
తంబు హేతువులుగ ♦ దగిలి చేయు
పురుషుని కాలంబు ♦ తిరములుగావని
పొరిబొరివచ్చుచు ♦ బోవుచుండు
నర్థముల్ దుర్బుద్ధి ♦ కైనను సిద్ధించు
నగుకాలముల నార్యులైయ్యు గాని

తే.గీ. కాలమును ఘటింప ♦ గానేరరనిల వ
ర్షాతపేందురుచుట ♦ నధిప కాల

కల్పితములు మంత్ర ♦ శిల్పౌషధమ్ములు
మేలుసేతకాల ♦ లీల దలప. శాంతి.

తా. తరియని చెప్పుటవలన కాలము ఖచితముగా నేర్పడ లేదని సంశయింప బనిలేదు. కాలము నిత్యము జీవుడు నిత్యుడు అగుటవలన అనాదికర్మవాసనవలన యిసుక రాసులవలెనున్న కర్మ వాసనలు అపరిమితములుగాన ఒక యిసుక కణము కదలిన జారి రావటము సిద్ధమే లెక్కకు వీలులేదు. గనుక కాలతరియని చెప్ప బడియె.

27. జీవకోటి రహస్యముగా జేసిన కృత్యములను కనుగొను వాటిని గురించి.

గీ. దినము రాత్రియు ఋతువులు ♦ మనుజు సేయు
సుకృతమును దుష్కృతంబును ♦ జూచుచుండు
గాన నెంత రహస్యంపు ♦ కార్యమైన
నొరులెరుంగరు నన్నని♦యునికి తగదు. అనుశాసనికపర్వం.

చ. విమలయశోనిధీ పురుష ♦ వృత్తమెరుంగుచు నుండు చూవె వే
దములును పంచభూతములు♦ధర్మువు సంధ్యలు నంతరాత్మయుౕ
యముడును చంద్రసూర్యులు న♦హంబునురాత్రియునన్మహావదా
ర్థము లివియుండగా నరుడు ద్రకొ్కనసేర్చునె♦తన్నుమురిచ్చిలౕ
భారతము.

శ్రీమద్రామాయణములో సీతాదేవివారు రావణసంహారానంతరము యుద్ధస్థలమున అగ్ని ప్రవేశము చేయు నప్పుడు

శ్లో॥ ఆదిత్యోభగవాన్వాయుఃదిశశ్చంద్ర స్తథైవచ।
అహశ్చాపితథాసంధ్యేరాత్రిశ్చపృథివీతథా ।
యేచాన్యేపివిజానంతితథాచారిత్ర సంయుతాం।
తథాలోకస్యసాక్షీమాం సర్వతఃపాతుపావకః॥

సీ. ఎవ్వనిచే దన ♦ యిరవొందు త్రిగుణ స్వ
భావమైనట్టి యీ ♦ ప్రాణి చయము
లను గుణనామక్రి ♦ యారూపములచేత
నేర్పడు నతిదాన ♦ మెరుగబడును
నర్యముండనలంబు ♦ నాకాశమును బ్రభం
జనుడు గోచయమును ♦ శశధరుండు
సంధ్యలు దివములు ♦ శర్వరీచయములు
గాలంబు వసుమతీ ♦ జాలములును

తే.గీ. దేహధారికి సాక్షులై ♦ తెలుపుచుండు
దండనస్థాన విధము స ♦ ద్ధర్మగతియు
దగులు మీరిక్రమాను రో ♦ ధనము సేసి
యఖిల కర్మలు దండార్హు ♦ లరయ నెపుడు.

భాగవతము అజామిళోపాఖ్యానము.

28. కార్యఫలముల యెడల తాక ర్తగాడనుట.

గీ. కార్యచయముల యెడను తా ♦ క ర్తననుట
కను నెరుంగమి జువ్వెతా ♦ క ర్తగాని
దగిలి తనదైన కార్య జా ♦ తంబు నెల్ల
జెడక ఫలియించునట్టుగా ♦ జేయరాదె. అరణ్యపర్వము.

క. పురుషుడు కర్మాధీనత
నరుగక తనవశమె యనిన ♦ నాపదలు రుజల్
మరణంబును నివి యేమియు
బొరయక యుండంగ బ్రీతుగ ♦ బోలదె చెపుమా. అర॥ప॥

గీ. సారమతి బరికింపగ ♦ బౌరుషంబు
కంటె దైవంబు ముఖ్యంబు ♦ కార్యసిద్ధి

కేచటనేనియు పౌరుష ♦ మెసగమెసగ
నేని యది దైవదత్తంబ ♦ యంత నిజము. శాంతిపర్వము.

---

29. జన్మ విషయము.

సీ. భూపాలకోత్తమ ♦ భూతహితుండు సు
జ్ఞానస్వరూపకు ♦ డైన యట్టి
ప్రాణికి దేహసం ♦ బంధమెట్లగునన్న
మహినొప్పు నీశ్వర ♦ మాయలేక
కలుగదు నిద్రలో ♦ గలలోన దోచిన
దేహబంధమ్ముల ♦ తెరవు కరణి
హరి యోగమాయా మ ♦ హత్వంబునం బంచ
భౌతిక దేహ సం ♦ బంధుడగుచు

తే,గీ. నట్టి మాయాగుణంబులు ♦ నాత్మయోలి
బాల్యయౌవన కౌమార ♦ భావములను
నరసుపర్వాది మూర్తుల ♦ బొరసియేను
నాయదిదియను సంసార ♦ మాయదగులు.

భాగవతము ద్వితీయ స్కంధము.

---

30. దేహవియోగము, దేవయానపితృయాన మార్గము సూక్ష్మశరీరములు.

అని పలికిన మునీంద్రునకు చతురాననుం డిట్లనియె.

సీ. జీవుడభేద్యుడ ♦ చ్ఛేద్యుడక్లేద్యుండు
నిత్యుడత్యధికుడు ♦ నిర్వికారి
నిర్మలుండాద్యుండు ♦ నిరతిశయానంద
సహితుండు నగుచు వి ♦ శ్వంబులోన

బటికంబుపైవ ర్తి ♦ పాదుగా నిల్పిన
దద్గుణయు క్తమై ♦ తనరుమాడ్కి
నతడు దేహస్థితుం ♦ డగుచు నద్దేహజ
కామ మోహవికార ♦ కలితుడగుచు

తే,గీ. నింత మాత్రనె తన్నుదా ♦ నెరుగలేక
కలుష సంచయములచేత ♦ గట్టువడుచు
బుత్రదారాది సంభ్రాంతి ♦ బొదలిపొదలి
యంత్యకాలమున దన దే ♦ హంబు విడచి.

గీ. యంత నాదేహసంగతుం ♦ డగుచు నంత
నట్టి జీవుండు పాపసం ♦ ప్రాప్తి ఘోర
తీవ్రనరకానుభవముల ♦ దెమలితెమలి
మించ దుఃఖము తన్ను ♦ నిందించుకొనుచు.

వ. మఱియు నజ్జీవుండు పాపఫలానుభవాంతంబున గర్మపాశ కర్షితుండగుచు వారుణలోకంబున కేతెంచి వర్షధారామార్గంబున భూలోకగతుండై తృణగుల్మలతాదులయందు సంక్రమించియున్న రూపంబున బురుషుని దేహంబు ప్రవేశించి రేతోరూపంబై ఋతు కాలంబున స్త్రీగర్భంబు జొచ్చి తద్రక్తమంబున బొదుగుకువడి నవ మాసంబులుండి జననంబు నొందు. మత్స్యపురాణము.

మరణాంతమున ప్రతి మనుజుడును వేర్వేరు మార్గములచే వేర్వేఱు లోకములకేగవలసి వచ్చును. ఈ మార్గములకే పితృయా నమనియు, దేవయానమనియు పేర్లు ఉత్తరాయణ శుక్లపక్ష పగటి యందు మరణము నొందిన దహింపబడిన పిమ్మట నాయగ్నియం దుండి జ్యోతిస్సు రూపమున ప్రయాణముచేసి బ్రహ్మపదము చెం దుచున్నారు. మరల మనుష్య లోకమున జన్మింపడు. ఇదియ దేవ యానము. పితృయానము, దక్షిణాయన కృష్ణపక్ష రాత్రి యందు మరణము నొందిన వారు జ్ఞానికానియెడల ధూమరూపమున చంద్ర లోకమునకేగి భోగములనుభవించి మరల నిహలోకమున జన్మిం

చును. శాస్త్రోక్తములగు పుణ్యకర్మల నల్పముగనైన జేయక యావజ్జీవము పాపము చేయుచుండు వారు ఈ రెండు మార్గముల వెళ్లక తక్షణమే పశుపక్ష్యాది తిర్యగ్యోనులందు జన్మింతురు. దీనిని మూడవ మార్గమని చెప్పుదురు.

మరియు సూక్ష్మశరీర విషయము స్థూలశరీర వియోగానంతరం పంచమహాభూతముల సమ్మేళన శరీరము 24 తత్వములలో పంచమహాభూతములును కర్మేంద్రియములు అయిదును కలిసి తొమ్మిది నశించినను మిగత జ్ఞానేంద్రియములు 5 పంచతన్మాత్రలు 5 మనోబుద్ధి చిత్తాహంకారము వెరశి పదునాలుగింద్రియములు జ్ఞానహీనుడగు జీవుని తగులుకొనియే యుండును. గాన జననమరణ చక్రమునుండి విడివడదు ఇదియె సూక్ష్మశరీరము. ఇటులనే తిలకు గారి కర్మయోగశాస్త్రమందును వివరింపబడియె. అయితే వారు యిరువదిమూడు తత్వములని వక్కాణించివ్రాసిరి. భగవద్గీతయందు "మనష్షష్ఠానీంద్రియాణి" అని వున్నది. మనస్సు జ్ఞానేంద్రియములు అయిదును కలిసి సూక్ష్మశరీరమని వున్నది. మనుస్మృతియందు పంచతన్మాత్రయగుసూక్ష్మరూపమున శరీరముప్రాప్తమగుననియున్నది. గాన భగవద్గీతయందును మనుస్మృతియందు చెప్పబడినవి పదియును మనోబుద్ధిచిత్తాహంకారములతో కలసి పదునాలుగు తత్వములు సూక్ష్మశరీరమై యున్నది. పుష్పమునకు వాసన అంటియుండినట్లు ఆత్మకు అంటియుండును. విద్యావంతుడయిన సూక్ష్మశరీరమువదలి స్వచ్ఛుడై పరమాత్మను పొందును. చీకటివదిలి వెలుతురే గదా.

31. పునర్జన్మవిషయము.

తే.గీ. ఎదుట నిలుచు దాని ♦ నీక్షించి యన్యంబు
మరచి దానియంద ♦ మదిని నిల్పి
ప్రాణములను విడిచి ♦ హరిణమై పుట్టె ప్రా
ణావసాన భావ ♦ నావశమున. విష్ణుపురాణము.

మ. భరతుండల్లన సంత్యకాలము వెస ♦ న్బ్రాపింపగా నప్పుడా
హరిణంబున్గడు భక్తి పుత్రిగతి స ♦ త్యాసక్తి వీక్షింపనా
హరిణంబున్దన యాత్మలో నిలిపి దే ♦ హంబంతట న్బాసితా
హరిణీ గర్భమునం జనించి హరిణం♦బై యొప్పెబూర్వస్మృతిన్.
భాగవతము.

గీ. వినుమవిద్యకామ ♦ మునకు కామము కర్త
మనకు బుట్టబట్టు ♦ లనఘ యింత
వట్టు గారణముగ ♦ వచ్చు బుసర్జన్మ
మందురి తత్వవేదు ♦ లయిన మునులు. శాంతిపర్వము.

మరియు బ్రహ్మాండ పురాణములో మృగమును పులి చంప బోవుచుండగా నొక బ్రాహ్మణ కుఱ్ఱవాడు పులిని కొట్టబోవుచు రాయి తగిలి పడి ప్రాణిబోవు సమయమందు మృగముమీద దృష్టి చేత మృగమై జనించె నని యున్నది.

తే,గీ. మది గురంగిని మరిమరి ♦ స్మరణ జేయు
చునె త్యజించితి నాదేహ ♦ మును గనుక నే
మృగముగా బుట్టినాడ నో ♦ సొగసులాడి
యెరుగ నెటు బోయిరో భ్రాత ♦ లెల్లనచట.

32. మగశిశువు కలుగుటకు, మాతృపితృ సామ్యము కలుగుటకు వివరము.

(బ్రహ్మకైవర్తపురాణం–ప్రకృతిఖండము)

వ. పురుషుని శుక్లము యోన్యభ్యంతరంబునంబడిన శుక్లశోణితములకు సంయోగంబు వేగిరంబుగ దక్షణంబున నగును. రక్తాధిక్యంబగునేని మాతృసామ్యంబును శుక్లాధిక్యంబగునేని పితృసామ్యంబును సంభవించు ఋతుస్నానప్రభృతి యుగ్మ దినంబులనయ్యోనేని పుత్రుండు గలుగును. తదితరదినంబులనయ్యోనేని కన్యక సంభ

వించు. రవి, భౌమ, గురువారంబులం దగునేని యది కుమారుండగును. అయుగ్మదినంబులందును తదితరవారంబులందు నయ్యేనేని యది కన్యక యగును. గాన యుగ్మదినంబులందును రవి, భౌమ గురువారంబులయందును నయ్యేనేని మగశిశువగును.

మరియు స్కాందం–నాగర ఖండము.

చ. ప్రతిదివసంబున న్మధుర ♦ భక్ష్యము లన్నము నారగించి స
ద్వ్రతముల బర్వవేళలను ♦ దక్క బ్రశస్తములైన తారల౯
బుతువుల గూడెనేనియు ద♦యించు సుపుత్రుడు సర్వలక్షణా
న్వితుడగుచు౯ జెలంగు నభి♦వృద్ధి వహించు జిరాయురున్నతి౯.

౩౩. చిరంజీవులుగ నుండుటకు కారణము.

బ్రహ్మకైవర్తపురాణములో–ప్రకృతి ఖండము.

వ. ఎవ్వనికి౯ ప్రథమ యామంబున స్త్రీపురుష సంయోగమువలన కలిగిన శిశువు అల్పాయుష్యు డగును. ద్వితీయ ప్రహరంబున దానికంటె నధికంబగు నాయువుగలవాడును, చతుర్థయామంబున చిరంజీవి యగును. ఆయుర్వేదంబున గూడ నాలుగవ యామము రమించుటకు శ్రేష్ఠమని తెలుపబడెను.

౩౪. దుష్టాత్మసంభవుడైనను జన్మరాహిత్యమునకు మార్గము.

గీ. వామలోచన వినుము దు ♦ ర్వర్ణ హేమ
మగ్నిపుటమున బరిశుద్ధ ♦ మై వెలుంగు
నట్లు దుష్టాత్మ సంభవుం ♦ డయ్యు వంశ
పావనుండగు హరిపాద ♦ భక్తుడగుట. భాగవతము తృతీ.

గీ. దనుజ భుజగ యక్ష ♦ దైత్య మృగాభీర
సుందరీ విహంగ ♦ శూద్ర శ్వపచ

డైన పాపజీవు ♦ డైన ముక్తికి బోదు
రఖిల జగము విష్ణు ♦ డనుచు దలచి. భాగవతము.

క. హరిసేవనా ప్రియ వ్రతు
డరయగ కైవల్య పదవి ♦ నందుట యరుదే
ధర చండాలుండైనను
హరినామస్మరణ జెందు ♦ సవ్యయ పదముస్. భాగవతము.

గీ. హీన కులజుడైన ♦ హింసకుండైనను
బాప రహితుడైన ♦ బతితుడైన
విష్ణు భక్తి కలిగి ♦ విమలుడై వర్తింప
గలుగు నతని కమృత♦నిలయ మమర. మత్స్యపురాణము.

35. తెలివి వృద్ధి పొందుటకు మార్గము.

శృతిస్మృతులవలన అనగా వినిన మంచి సంగతిని శ్రద్ధతో తిరిగి మననము చెయ్యడము.

36. మనుష్య శరీరము కలిగినందుకు చేయవలసిన కార్యము.

గీ. పడయరాని యాయు ♦ వొడలికి కలిగిన
బాపకృతుల దాని ♦ బదట గలువ
దగునె? పుణ్యవిధి స ♦ మాచరణములు గై
సేయవలయు గాదె ♦ చెలువు మిగుల. శాంతిపర్వము.

క. పరహితము సేయ బూనిన
పురుషుడు పాపంబు సేయ ♦ డందను కీర్తిన్
బరమహాని యగు నగస్త్యుడు
పరోపకారార్థకృతిని ♦ భవ్యుండయ్యెన్. శాంతిపర్వము.

గీ. ధర్మ సాధనంబు ♦ తనువు ధర్మము పరి
జ్ఞానదాయి యట్లు ♦ గాన దనువు

నోమవలయు మర్త్యు ♦ డేమిట నేమర
కాత్మ హితము గోరి ♦ యనఘ చరిత. భారతము. శాంతి.

సర్వ ప్రపంచముయొక్క కల్యాణార్థము యత్నించుటయే ముఖ్యము

గీ. పవనము నియమించి ♦ పరిహృత సంగుడై
యింద్రియముల వర్గ ♦ మెల్లమాపి
హరి విశాలరూప ♦ మందు జిత్తముజేర్చి
నిలుపవలయు బుద్ధి ♦ నెరపి బుధుడు. భాగ. ద్వితీయము

మరియు దుర్వృత్తుల కెడమియ్యక సద్వృత్తులయందె అరు వది గడియలు బంచిపెట్టి ప్రతి దినము గడుపవలయు.

సర్వభూతములయందు నొక పరమాత్మయె కలడను నీ పర మావధియగు బ్రహ్మనిష్ఠయొక్క స్థితి మనకు నేటిరున ప్రాపించు నని యెన్నుచు దాని నిమిత్తమై మనుజుడు యత్నించవలయును. బెల్లమున మాధుర్యము లోపలను వెలుపలను సమానముగ నెటులుం డునో యటులే భగవంతు డంతట నిండి యుండుటను తెలిసికొన వలయును.

37. భగవంతుని కనుగొనుటకు ముఖ్యమైన సంగతి.

క. విను దక్కనుటకు మూలం
బనఘంబగు తపమయగు ట ♦ నతి నిష్ఠతపో
ధన సంయుగ్విధ సముపా
ర్జనము నవశ్యంబు వలయు ♦ సన్మతులారా.

38. యోగనీతి ప్రకారము.

గీ. యోగధర్మంబు కంటెను ♦ నుత్తమంబు
గలుగ నేరదు ధర్మ మొ ♦ క్కటియు నవుస

రాగమంబగు పదమున ♦ కిరయు నిదియు
మేటినిచ్చిన సంయమి ♦ కోటికెల్ల. భారతము.

తే,గీ. మహిత ధర్మాళి యోగ ధ ♦ర్మంబు పరమ
పావనంబులలో నది ♦ పావనంబు
మంగళంబులలో నది ♦ మంగళంబు
గాన యోగరతుల జెప్ప ♦ గలుగు ముక్తి.
బ్రహ్మాండ-ఉపోద్ఘాతపాదము.

సీ. విను మాత్మవేత్తకు ♦ విష్ణు స్వరరూపంబు
నెరుగంగబడు నది ♦ యెట్లటన్న
గగనస్థుడగు దిన ♦ కరు కిరణచ్ఛాయ
జలముల గృహకుడ్య ♦ జాలకముల
వలన దోచిన ప్రీతి ♦ ఫలితంబుచేత దా
నూహింపబడిన య ♦ య్యనునిపగిది
నర్థిమనోబుధ్య ♦ హంకార త్రితయ నా
డీ ప్రకాశముచేత ♦ నెరుగవచ్చు

తే,గీ. నాత్మ తత్వస్వరూపంబు ♦ వలతిగాగ
జిత్తమున దోచు నంచిత ♦ శ్రీదనర్చి
యమ్మహామూర్తి సర్వభూ ♦ తాంత రాత్మ
డగుట నాత్మజ్ఞునకు గాన ♦ నగును గాదె. భాగవతము

క. ధీనిధులయ్యును యోగ వి
ధానంబున జేసి మనము ♦ తగ విమలంబై
మానితమగు మత్పదముం
బూనుదురీ యోగ ధర్మ ♦ మును నెఱిగింతుం.
భాగవతము-కపిల మహాముని చెప్పినది.

వ. అదియెట్లనిన శక్తికొలది స్వధర్మాచరణంబును శాస్త్రవిచారంబుల నిషిద్ధధర్మ కర్మంబుల మానుటయు దైవికంబై వచ్చిన యర్థంబువలన సంతోషించుటయు మహాభాగవత శ్రీపాదారవిందా

ర్చనంబు గ్రామ్య ధర్మనివృత్తియు మోక్షధర్మంబులందు రతియు మితంబై శుద్ధంబైన యాహారసేవయు విజనంబై నిర్బాధకంబైన స్థానంబున నుండుటయు హింసారాహిత్యంబు సత్యంబు నిస్తేయంబు తన కెంత యర్థంబు నుపయోగించు నంతయర్థంబు స్వీకరించుటయు ఈషణత్రయంబు వర్జించుటయు ప్రకృతిం జేరక వైరాగ్యంబవలంబించి బ్రహ్మచర్యంబు తపశ్శౌచంబులు స్వాధ్యాయపఠనంబు పరమపురుషుండైన సర్వేశ్వరునర్చనంబు మౌనంబు నాసనజయంబును జేసి స్థైర్యంబు ప్రాణవాయు వశీకరణంబు నింద్రియని గ్రహరూపంబున ప్రత్యాహారంబు మనంబుచే యింద్రియంబుల విషయంబువలన మరలించి హృదయంబున నిల్పుటయు దేహగతంబున మూలాధారాది స్థానంబులలో నొక స్థానంబునందు హృదయగతంబైన మనస్సుతోడంగూడ ప్రాణాధారణంబు వైకుంఠుండైన సర్వేశ్వరుండు ప్రవర్తించిన దివ్యలీలాచరిత్ర ధ్యానంబు మానసైకాగ్రకరణంబు పరమాత్మయగు పద్మనాభుని సమానాకారతయు యిదియునుంగాక తక్కిన ప్రతదానాదుల జేసి మనోదుష్టంబైన యసన్మార్గంబును బరిహరించి జితప్రాణుండై మెల్లన యోచించి శుచియైన దేశంబునం ప్రతిష్ఠించి విజితాసనుండై యభ్యస్తకుశాజిన చేలోత్తరాసనంబునైన యాసనంబు జేసి ఋజుకాయుండై ప్రాణమార్గంబును కుంభక రేచకపూరకంబులను గోశశోధనంబు జేసి కుంభకపూరకంబులచేతఁ ప్రతికూలంబుగావించి తీవ్రంబైన యమంబునం ప్రతిష్ఠంబై విగతసమస్తదోషంబగు చామీకరంబు కరణివిరజంబు జేసి జితమారుతుండగు యోగికిఁ గ్రమ్మరం ప్రాణాయామంబులను పావకునిచేత వాతపైత్య శ్లేష్మంబులను దోషంబులు భస్మీకరంబులు జేసి ధారణంబుచేత కిల్బిషంబులును ప్రత్యాహారంబుచేత సంసర్గంబును రాగంబులదహనంబు జేసి సత్వాదిగుణంబులన్ను నివారించి పరమాత్మానుసంధానము చేయుచుండవలయు. భాగవతము.

క. నదిరయము వారణేంద్రుఁడు
గుదియించినయట్లు పోలె ♦ గురువరదైన్యా
స్పదమగు విషయోల్లాసము
గుదియించును యోగసిద్ధ♦గురు హృద్బలుఁడున్. భారతము.

క. జనవర యసిధారావ్రత
మన దగినొడు ధారణా ని ♦ యతి పనుపడు నె
వ్వని చిత్తంబున నాయో
గ నిరూఢున కరిదియైన ♦ కార్యము గలదే. భారతము.

క. యోగ నిరూఢుఁడు సంగ
త్యాగానందైక నిరతుఁ ♦ డతనికి జన సం
యోగము వృత్తిదైన్యంబును
భోగాభోగ సుఖదుఃఖ ♦ ములు లేవధిపా. భారతము.

క. ప్రకృతి పదారు వికారము
లకు నాశ్రయ మాత్మ కవి నె ♦ లవు విను మాత్మం
డ కుటిల తేజోరూపత
బ్రకృతియు వికృతియును గాక ♦ ప్రస్ఫురితుఁ డగున్.

గీ. రత్నములు హేమములు నను ♦ రాగలీల
నమ్మకంబుల నావల ♦ నీవలైన
భంగినరులందు పురుషుండు ♦ నెలమి తిరుగు
చుండు దానెందు చెడఁడు......॥ భాగవతము.

ఉ. చెందుచునుండు పుణ్యములు ♦ చేసి సురత్వము మధ్యకర్మడై
యొందు నరత్వము న్దురిత♦యోగమున నన్పశుకీట భావమున్
బొందు సుఖంబు దుఃఖమును ♦ బొందిన జీవుఁడు దీనిభేద శ
క్తిన్ దెలియంగనేర్చిన మ♦తి న్గల యాతఁడుఁ గోరు మోక్షమున్.

క. క్షయవృద్ధుల జందుఁడు న
బ్ధియు లోనుగ బొందుచుండ ♦ తెలియదు బంధు

క్షయమునకు వగచు నజ్ఞుం
డయి మహితా దీని నెరుగు ♦ ట మలత దెచ్చున్.

గీ. విష్ణుమాయను దోచు నీ ♦ విష్టపములు
భిత్తిచిత్రంబు విధమున ♦ ఫేనభంగి
బుద్బుదాకృతిగాగను ♦ బుధుడు వీని
సరకు సేయక మోక్షంబు ♦ తెరవు వెదకు.

క. విను తెవులుకు పగభేషజ
మునకు న్దలకొనిన చంద ♦ మున మది సత్యం
బును శౌచము శమమును దమ
మును నెలకొలుపంగ వలయు ♦ మోహచ్యుతికిన్.

గీ. ఎల్లయెడలకు వెలువడు ♦ నింద్రియముల
చాల వృత్తుల తండ్రియు ♦ బోలె నాగు
నవియు మనమును నిశ్చలై ♦ త్యాగ భావ
మొందు టుత్తమపదము స ♦ ముజ్వలాత్మ.

క. భూతము లన్నియు నడగిన
యాతటి దను తాను గనుచు ♦ నంజనరహిత
జ్యోతికయి మెసగ వెలిగెడు
నా తెలివాతత్వమునకు ♦ నమరు మహేశా. అనుశాసనికము

క. పరులెవ్వరు తామెవ్వరు
పరికింపగ నేకమగుట ♦ భావింపరు త
త్పరమ జ్ఞానము లేమిని
పరులును తామనుచు దోచు ♦ బ్రాణుల కెల్లన్. భాగవతం

గీ. తనకు దాన గలదు ♦ జననంబు శవప్రాప్తు
మరణమువనుసు గతి ♦ నరకములను
తల్లిదండ్రి దక్క ♦ నెల్ల బంధులు శరీ
రంబు వనుగమించి ♦ క్రమ్మఱుదురు.

గీ. ధర్మసాధనంబు ♦ తనువు ధర్మము పరి
జ్ఞానదాయి యిట్లు ♦ గాన దనువు
నోమవలయు మర్త్యు ♦ డేమిట నేమర
కాత్మ హితముగోరి ♦ యనఘ చరిత.

క. అసమాలంబమశబ్దము
రసగంధస్పర్శ రూప ♦ రహితమగుణము
ల్లసిత గుణమ్మగు వెలుగున
భ్యసన నియతి పరుడౌకండు ♦ బడయుఁ బుత్రా.

గీ. అనఘ ముంజ గర్భ ♦ మును నిషీక నిదర్శ
నంబుగాగ గనుగొ ♦ నంగవలయు
దనువు ముంజ మాత్మ ♦ దదిషీక నిష్కర్మ
విధము సుమ్ము యోగ ♦ విదుని వెరవు.

క. తనువువలన నిష్కర్మం
బొనరిచి జీవాత్మగాంచు ♦ యోగివరుం డ
య్యును నొదవి యట్లు దన్ను
న్గనినప్పుడు జనన మరణ ♦ గతులం దొరగుఁ.

క. తనయందు తన్ను లెస్సగ
గనుట న్గడచిన సుఖంబు ♦ గలుగదు లోకం
బున నందు దాని కయ్యెడు
వినుతానుష్ఠానమునకు ♦ విసువమివలయుఁ.

గీ. పాలకడవ పెక్కు ♦ పశువుల లోపల
డించి నాతడెట్లు ♦ దానినరసి
కొనుచు నుండునట్లు ♦ నునుచిన మనసు నే
మరక యాత్మ వెదకు ♦ తెలివు మేలు.

గీ. అయ్యనాది తత్వము చక్షు ♦ రాదికంబు
లైన ఇంద్రియములకు గ్రా ♦ హ్యంబు గాదు

సకలమలనిరాసాద్య ప్రి ♦ సన్నుతర మ
నఃప్రదీపంబు తద్దర్శ ♦ నం బొనర్చు.

గీ. ప్రాణుబోదవుట ప్రాణి యు ♦ పాను జెంది
తాను దానభూతాత్ముడై ♦ దనువు విడచి
వ్యానచేష్టిత సర్వసం ♦ వ్యాప్తినొంద
మనసు సుస్థితినొందు స ♦ మానునందు.

సీ. విను మహోరాత్రంబు ♦ లును శుభాశుభములు
సత్యానృతంబులు ♦ సదసదా హ్వ
యములునునైన ద్వం ♦ ద్వములు ప్రాణాపాన
ములకు నామాంతర ♦ రములు తదీయ
మధ్యవర్తితనొప్పు ♦ మహనీయ వహ్నిను
దానంబు దాని ని ♦ ద్వంద్వభావ
మాంతరయోగ వి ♦ ద్యాప్రవీణులు గందురి
పరమశాంతి యనంగ ♦ బ్రహ్మమనగ

తే.గీ. నరయభేదంబు లేదన్న ♦ యట్టులుండు
నమ్మహావస్తువునకును ♦ నాకృతిది యు
నంగ జెవియాంరవిందుము ♦ నలినగర్భ
చేతనవి దివ్యముని యిట్లు ♦ చెప్పె కరుణ.

క. యీలోకంబుల నెల్లం
కాలము పక్వమ్ము సేయ ♦ గా నెవ్వం డ
క్కాలము పక్వము సేయుడ
జాలును నతడమృతునజరు ♦ సత్యు గనుటకున్.

క. మనసును నింద్రియములునున్
దనయందొదుగంగ జేయు ♦ తాను తెలివి నొం
ది నిరంజనత్వసిద్ధిన్
గని గతధూమానలంబు ♦ కరణి వెలుంగున్.

గీ. దిక్కువలుకక దివియెల్ల ♦ బిక్కటిలగ
దానయున్నట్టు గనుచు నే ♦ మేని గుడిచి
యెద్దియేనియు గట్టి ♦ యందేని శయనించు
నతని దేవతల్ బ్రాహ్మణు ♦ డండ్రు బుతా్ర.

క. అవయవము లెట్లు కూర్మము
నివురించును లోనికడచు ♦ నెరివట్లులభూ
తవితతి భూతాత్ముండును
ప్రవర్తన నివర్తనముల ♦ బొల్పద జేయున్.

క. విను పైదింద్రియములకును
మనంబుషష్ఠంబు సప్త ♦ మత్వము బుద్ధిన్
పనిగొను భవ్యక్షేత్ర
జ్ఞుని యందష్టమత గల్గు ♦ సుగుణాభరణా.

క. విను మూర్ణనాభితంతువు
జనియింపగ జేసినట్లు ♦ సాత్వికగుణ సం
జనకంబగు నది పురుషుడు
గనుట నుదాసీనతను వి ♦ కారము గలదే.

క. ధనములు బంధులు భోగము
లనియెడు నస్థిరములెల్ల ♦ నాత్మకెరవు చే
సిన శాంతియలవడును మన
మున శాంతి శ్రీసమృద్ధి ♦ మోక్షము నిచ్చున్.

గీ. మనసు మనసుసంద ♦ మడియించి యాత్మను
ఆత్మయందుగాంచు ♦ నట్టి యతడు
సర్వవిదుడు తన్ను ♦ సకల భూతవితతి
గనుచునుండు ♦ నిర్వికల్పముగను.

గీ. ఆత్మతత్వమేకంబ దీ ♦ పాంతరముల
గలుగజేయు ప్రదీపంబు ♦ కరణి నావ

హించు రూపాంతరముల న ♦ య్యేలమియును బు
ద్ధుండు గనుగొని భ్రమయక ♦ యుండు నకటా.

క. పవనం బేకము ప్రాణా
దివిభేదము లైదు విను త ♦ దీయంబులు వా
ని విధంబులరయ నిశ్చల
మవునది యాసుకృత మంత ♦ రాత్మను జూపుఁ.

గీ. అపుడు బుధ్యమానుని గను ♦ నవ్వరిష్ఠ
తత్వమవ్యక్తమందుఁ బ్ర ♦ ద్దర్శియగు ప్ర
బుద్ధుఁ డాతని నతనిని ♦ బుద్ధుఁడెరుగు
చుండు నివి యాత్మ దశలఁత ♦ డొకడ యనఘ.

వ. అవ్యక్తప్రభవంబును బుద్ధిస్కంధంబును నహంకారవిటపంబును మహాభూతోపశాఖంబును నింద్రియకోటరంబును సంతతశాద్వలంబును శుభాశుభఫలంబునునై సంసార వృక్షంబు నొప్పుచుండు

క. జ్ఞానాసినదినరికి యభి
మానాహంకార దూర ♦ మతియగు బురుషుం
డానందము ప్రస్ఫుటముగ
గానంగా నేర్చు విగత ♦ కల్మషులారా.

గీ. పరమనియతి యనగ ♦ ప్రాణసంయమ మనం
బడి క్రమాభివృద్ధి ♦ నలవరింప
గా ప్రసాదలబ్ధి ♦ కలిమి ధృవంబ వ్వి
శేష కలనమిష్ట ♦ సిద్ధి జేర్చు.

క. వినుడీ సత్వస్థు పురుషు
గనుగొను డనుమాన కలన ♦ గాని మదిం ద
క్కిన తెరగేమిటనైన
న్గనుకొనిమొద మనుట వెరవు ♦ గాకుండు జుడీ.

గీ. తటినిదగనుత్తరించు నం ♦ తకును పోత
మాశ్రయించి తక్కొల్లని ♦ యట్లు పురుషు
దర్శనము సంభవించు నం ♦ తకును సత్వ
మాది విదప దత్సంబంధ ♦ ముడుగు డనిరె.

క. భూతముల తారతమ్యము
చేతోగతమైన యట్టి ♦ శిష్టజనము ప్ర
ద్యోతితుడగు పురుషుగని ని
రాతంకావ్యయ పదంబు ♦ ప్రాపింపగనుఁ.

క. శరనిధితరగలభంగిఁ
బొరిబొరి నవ్యక్తమునన ♦ బుట్టు నడంగుఁ
సురనరధరణీరుహచయ
చరాచరానేక భూత ♦ జాలము లెల్లఁ.

క. అవ్యక్తాదిక సకలము
నవ్యయుడగు పురుషుడాశ్ర ♦ యంబుగ బరగుఁ
నువ్యక్తంబుగ నిది గను
భవ్యులు వడయుదురు మోహ ♦ బంధ విముక్తిఁ.

క. మమతాహంకృతి విడిచి త
పమున ప్రజాపతి సమీప ♦ భవ్యపదము సం
యమి పొందునిందు సందే
హ మొకింతయు లేదు నిర్మ ♦ లాత్మకులారా.

గీ. సాధు లింద్రియ విభ్రాంతి ♦ సంహరింతు
రఘము తెలసి ప్రాయశ్చిత్త ♦ మాచరింతుర్
దానమ ప్రకాశంబుగ ♦ నాచరింతు
రఖిల భూతదయాళుత్వ ♦ మరయగలరు.

క. నేయిపాలుపడిన దివియయు
మాయుకరణి కర్మసిద్ధి ♦ మలిగిన హీన

త్వాయత్తుండై తానును
మాయును దైవానుకూల్య ♦ మహిమ మహేశా.

క. కోరికయు నొల్లమియు లే
కేరూపున భూతములకు ♦ యెగ్గగు తెరగుం
జేరక యకామవృత్తి త
పోరతినున్నతఁడు బ్రహ్మ ♦ ముం బ్రాపించుం.

గీ. కాలచక్రంబు నిరవధి ♦ కంబు దీన
సర్గములు ప్రళయంబులు ♦ జనుచు నుండ
ప్రళయమున పరమాత్మునందు ♦ ప్రకృతిజెంది
యఖిలమును సృజియించు క ♦ ల్పాదియందు.

క. ఇదినాయదియను మూత
న్మది నెయ్యది పట్టుకొల్పి ♦ ననువాసితమై
తుదిచేటునొంది వానికి
నదిశోకము నావహించు ♦ సత్యంతంబుం.

గీ. సత్కులంబున బుట్టుట ♦ సకల వేద
ములు బురాణంబులును శాస్త్ర ♦ ములును చదువు
టయును సద్గతుజేయు ప్రా ♦ ఫలవిగావు
శీలసామగ్రిలేని దు ♦ శ్చేష్టితునకు

గీ. హింసలేక యునికి ♦ ఇంద్రియ జయము వై
రాగ్యమ చపలత్వ ♦ మను గుణములు
నాల్గుగల్గునట్టి ♦ నరునకు కరతలా
మలక మంతరాత్మ ♦ మహిమ లెల్ల.

గీ. సత్యమార్గాభిరతి యాత్మ ♦ తత్వ దర్శ
నంబు గావింప దనుదాన ♦ నరుడు గాంచు
విశ్వమున దాను దనయందు ♦ విశ్వమును వ
సించుటయు జూచుచును ము క్తి ♦ జెందియుంట.

గీ. జ్యోతి యాత్మయందు ♦ నున్నది గాంచ శ
క్యము సమాహితాత్ము ♦ డైన మునికి
నొరులవలన తనకు ♦ నొరులకు తనదెస
భయము లేక యున్న ♦ బరముగాంచు.

గీ. ఇంద్రియములలో నొక్కటి ♦ యేని పటుత
పడక నెడలిన నాగంటు ♦ ప్రజ్ఞగారు
నట్లు గావున మనసు ము ♦ న్నాగివినికి
యావియగు నైదు క్రమమున ♦ నాగవలయు.

క. సుత విను శబ్ద బ్రహ్మని
యతివర్తించు భువన త్ర ♦ యమునను యోగా
న్వితుడగు మునిగనునజు శా
శ్వతు నచలు బురాణతము న♦జరు బరమాత్మున్.

గీ. ఇంద్రియముల నేనింటి ♦ నిట్లు విషయ
ములకు నొలయక యుండగ ♦ నిలువరించి
తలపులుడిగెనేనియు ప్రేమ ♦ దమున నాను
భంగి తృప్తుడైయుండియు ♦ పరముగాంచు.

చ. తన కుసుమంబులన్ ఫలవి♦తానము మూర్కొన నాన మానినునే
రని క్రియగాన నేరడు బ ♦ రంబగు తత్వము నైజభంగి వి
న్నవున నంతరాత్మగను ♦ నైష్ఠికత న్గనుచుండ వట్టి పా
మెనసిన తోలువాయు క్రియ♦నీవు దొరంగుడు పాపపుంజమున్.

క. ఒరులకు దావెరవక తన
కొరులు వెరువకుండు నట్టు ♦ లొప్పెడు సమతన్
దిరమైన నడవడిక గల
పరిణత చిత్తుండు సువ్వొ ♦ బ్రాహ్మణు డనఘా.

క. పోరిబోరి భూతముల గుణో
త్కరము విశేషాన్వితముగ ♦ గనుగొను సంవి

త్వరుదుఃఖము సౌఖ్యముచే
విరియు దరణిచేత దమము ♦ విరిసిన భంగిన్.

గీ. తనదియనక యే వి ♦ ధంబున బ్రియమొందు
యద్ది గుడువకుండ ♦ నెనగుతృప్తి
యిచ్చపొందు లేక ♦ యెయ్యది సుఖమిచ్చు
దాని గనుట శ్రుతుల ♦ తలపు గనుట.

క. ఇనురూపము జలముల దో
చిన క్రియబుద్ధి ప్రతిబింబ ♦ సిద్ధత వెలుగొం
దిన యాత్మను పరమార్థత
గను సత్వస్థులకు నిజము ♦ గానంగ నగున్.

క. కర్మారాముడు సంతత
ధర్మసఖుడనై యసంగ ♦ తానిష్ఠమతిన్
నిర్మలుడగు వానికి ని
ష్కర్మత్వానంద సిద్ధి ♦ గలుగు మునీంద్రా.

గీ. నగములెల్ల పుణ్య ♦ నగములు నదులెల్ల
పుణ్యనదులు వినుము ♦ భూసురాగ్ర
గణ్య యకలుషంబ ♦ కర్దమ మనజాలు
నాత్మవిధమెరుంగు ♦ న కలుషునకు.

క. అనఘామృత్యువు నమృతం
బును దేహమునందు గలవు ♦ మోహము మృత్యు
త్వ నిరూఢమున్నరూపును
గను టమృతత్వోపహితము ♦ గాన నెరుగుమీ.

గీ. అధిపలఘ్వాశియై ఇంద్రి ♦ య పరివంచ
జయముగలిగి మోక్షార్థోక్త ♦ సారధర్మ
నిరతినుండెడు వానికి ♦ పరమమగు ప
దంబు తంగేటి జున్ను చం ♦ దంబు నొందు.

గీ. కలిమియును లేమియును విను ♦ కాలవశ గ
తములు బోధవిహీనుల ♦ దర్పదైన్య
కలిత సుఖ దుఃఖముల బెట్టు ♦ గాక యర్థ
ముల యనిత్యత యెరిగిన ♦ కలదె వికృతి.

గీ. వినుము దనుజనాథ ♦ విష్ణునం దఖిలంబు
గలుగు నిలుచు లయము ♦ బొందు నతని
యందు భక్తి నింద్రి ♦ య జయంబునకు బోలె
దాన ధర్మ విధుల ♦ గానరాదు.

క. రసకర్మజ్ఞుడు దారము
పసిండి సేతకు బ్రయత్న ♦ పరుడై శుద్ధ
త్వసమగ్రము సేయు క్రియల
వినువక పరిశుద్ధి జీవు ♦ నకు జేయుటయుల్.

క. అనఘ దురన్నము శాల్యో
దనమును భూమియును మృతుల ♦ తల్పం బజిన
మ్మును సురుచిరచీనాంబర
మును సరి యెవ్వనికి నతడు♦ముక్తినొ్పరయుల్.

క. జాతుడు మృతుడౌట ధ్రువము
భూతోల్లాసముల నిత్య ♦ ములు వినుదన్యః
పాతియగు శరీరంబున
కైతోరగునె ధర్మపథము ♦ నార్యుండనఘా.

గీ. అనఘ మూఢాత్ము చిత్తంబు ♦ నందు విషయ
జాలమత్యంతగాఢ సం ♦ సక్తి నెందు
లక్కరసము దండాదుల ♦ జిక్కబట్టు
చందమున దీని గనుట ప్ర ♦ శాంతికరము.

క. ఆరయ కదళీ గర్భా
సారము సంసార మింత్ర ♦ చింత మెరిగిన

స్వైరవు జనన మరణములు
గారించును దీని భంగి ♦ గానక యున్నన్.

క. ఒరుల పనికిగా నిజహిత
విరహితు డగునట్లుగాదె ♦ వివిధేంద్రియ కా
ర్యరతుండై యాత్మను ము
ద్ధరణంబొగి చేయకునికి ♦ ధరణీనాథా.

క. వినుము మృణాళంబు ననం
టినరొంపి జలంబులో గ ♦ డిగినను బెడబా
సిన క్రియ విమలజ్ఞానం
బున సంసారంబు వాయు ♦ పురుష నరేంద్రా.

క. నరనాయక శిశ్నోదర
పరాయణుండగుచు నొందు ♦ పరికింపడు దు
ర్నరు డెలుక బిల్లి వాడవిన
వరుసన జరవాడవు ముక్తి ♦ బడయక బొరియున్.

గీ. వ్రేగు పెద్దైన నోడ వా ♦ రిధి దరింప
లేని భంగి మనోభవా ♦ లీఢ వృత్తి
యగుచునుండు జీవుండు భ ♦ వాబ్ధి యుత్త
రింపలేడది నిజము గ ♦ రిష్ఠచరిత.

గీ. యోగతంత్రంబు సకల శా ♦ స్త్రోదితంబు
విను విశేషించి లోకైక ♦ విభుడు చెప్పె
దీని నారాయణుడు ముని ♦ మాననీయ
మిది మనంబున తెలసి కొ ♦ మ్మిద్ధచరిత.

గీ. అమలవాయు సేవ ♦ నము నిర్మలత్వంబు
గలుగగా బదారు ♦ కళలు పూర్ణ
డగు సుధాంశుమాడ్కి ♦ నక్షరమమలి న
ఖండ శాంతి బోధ ♦ ఘనత వెలుగు.

క. విచ్చలవిడి నింద్రియముల
నెచ్చటికైనం జనంగ ♦ నిచ్చిన నరకం
బచ్చుపరచు గుదియించిన
దెచ్చు సుగతి నరున కది స ♦ తీమాళి మణీ.

గీ. ప్రకృతిదొరగిన దన్ను ♦ బన్నుగా జూచు వి
వేక దృఢతపంచ ♦ వింశకుండు
సంగరహితమైన ♦ షడ్వింశపదము ని
స్సంశయముగ గాంచు ♦ వంశవర్య.

గీ. మాతృపితృదారపుత్రక ♦ భ్రాతృశత స
హస్రములు గల్గి సంసృతి ♦ ననుభవింప
బడియె నందులో నెవ్వరి ♦ కడలువాడు
నరుడ నిత్యత యూహించు ♦ టరయ నురువు.

సీ. కొంచపు టశనంబు ♦ గొనుచు సంగములు
బాసి యింద్రియముల ♦ పజ్జనమి
శబ్దాదిమైన వి ♦ షయజాత మంతరం
గమునకు సందడి ♦ గాకయుండ
సద్బుద్ధి దృఢమగు ♦ సాధనంబును గొని
మరలిచ్చి యాత్మను ♦ మనసు నిలిపి
అపగతసంకల్పు ♦ డై యుపలస్థాణు
భంగికస్థితి బను ♦ పడి దినంబు
తే.గీ. రాత్రియును యోగసేవాను ♦ రతినివాత
దీపమునుబోలె వెలుగ నా ♦ త్మీయ మూర్తి
గనుచు నెడనెడ నుపశమ ♦ కాలములు స
నంగ వర్తించు యోగి యా ♦ నంద మొందు.

క. యోగులచేత నుపాయము
రోగంబులు బొడమకుండ ♦ రోయబడియె నా

శాగత జలమట్లనిలము
దాగ్రిగవలెఁ మెల్లనఁ జి ♦ తశ్రముడగుచుఁ.
(మార్కండేయం.)

ఉ. ఆదిని నాభియుఁ హృదయ♦మంత నురంబును కంఠముఁ ముఖం
బాదట నాసికాగ్రమును ♦ నక్షులు భ్రూయుగమధ్యముల్ శిరం
బీదశకంబునందు నొక ♦ యించుక పూర్వముకంటె పైపయిం
బోదిగ ధారణాదశక ♦ ముఁగొని యోగిత దక్షరాత్ముడా.

తే. రాజయోగంబుబూని ని ♦ రంతరంబు
పట్టుగా నభ్యసింపంగ ♦ పాలుమాలి
కొన్ని వేదాంత యుక్తులు ♦ కూడబెట్టి
బలుక నేర్చిన బ్రహ్మంబు ♦ భవముగలదే.
(సీతారామాంజనేయం.)

క. యుక్తాహారవిహారుడు
యుక్తస్వప్నావబోధు ♦ డు రుకర్మములఁ
యుక్తవిచేష్టుండగు ఘన
యుక్తునకగు పరము రాజ ♦ యోగము సుఖమై.

చ. ఇతరముమాని తన్ను మది ♦ నెంతయు నెమ్మి భజించువారి నా
శ్రిత జనసేవితాంఘ్రి సర ♦ సీరుహుడైన సరోజనాభు డం
చిత దయతోడ నిష్కపట ♦ చిత్తమునం గరుణించు నట్టి వా
రతుల దురంతమై తనరు ♦ నవ్విభు మాయ దరింతు రెప్పుడుఁ.
(ద్వితీయ స్కంధము.)

చ. జనవర సౌఖ్యముం బొరసి ♦ సాత్వికభావ సముద్గతంబు సు
మ్మనియును దుఃఖముల్ గదిరి ♦ నప్పుడు రాజసభావభంగి సు
మ్మనియు జడత్వ సంగ సమ ♦ యంబున దామసభావ వృత్తి సు
మ్మనియునుదోచివానిబడ ♦ కాత్మరతిన్నిలుపిచ్చు మోక్షముఁ.
(శాంతి.)

39. సాంఖ్యప్రకారము వసిష్ఠుడు జనకునకుపదేశము.

క. అనులోమంబున సృష్టియు
జనవర ప్రతిలోమవృత్తి ♦ సంహారముగ
ల్గును జననప్రళయంబుల
తనకు బహుత్వంబు నేక ♦ తయు శోభిల్లున్.

వ. క్షేత్రంబన ప్రకృతియన నొక్కటియ. జీవుండు ఆ క్షేత్రంబును నెఱింగినవాడు గావున క్షేత్రజ్ఞుడును క్షేత్రక్షేత్రజ్ఞులు వేరగుట ప్రస్ఫుటంబు అవ్యక్తంబు, జ్ఞానంబు, నిర్గుణంబు, నిర్మలుడు, స్వయంప్రకాశి, నిత్యుడు, అమృతుడు, అక్షరుడు, అవ్యయుండు, అనుతుడు, అనాశుడు, సనాతనుడు. ఇది సాఖ్యప్రకారంబు. ఇట్లు సాంఖ్యానురూపంబున ప్రకృతినేర్పరచి పురుషుండు తన్నుదాన గనుచుండ గైవల్యంబు సిద్ధించు నట్టిదయ పునరావృత్తి పదంబు పంచవింశ తత్త్వవిశిష్టుండగు పురుషుండు ప్రబుద్ధుడు అక్షరుడనంబరగు.

గీ. జలము గదిసియుండ ♦ జలముచే నార్ద్రంబు
గాక యుండు నట్టి ♦ కమలదళము
భంగి నంతరాత్మ ♦ ప్రకృతి బొందియు నంద
వికృతి బొందకుండు ♦ వీతదోష.

గీ. యోగి చూచు భంగి ♦ నుర్వీశ సాంఖ్యుండు
చూచు సాంఖ్యుడరయ ♦ చొప్పు యోగి
వరుడు సరయ గాన ♦ వారిద్దఱును నొక్క
తెరవు వారలండ్రు ♦ పరమ మునులు.

40. భగవత్కథలు చదువుటవల్లను పెద్దల సేవ చేయుటవల్లను గల్గు లాభము.

క. శ్రుతములవలన శ్రోత్రియుడగు
నతుల [illegible] క్తి గడు ♦ [illegible] వదలున్

ధృతిచే సహాయయుతుడగు
సతిశయముగ బుద్ధి మంతు ♦ డగు బుధసేవన్.

సీ. ధరలోన బ్రహ్మంబు ♦ దపమున దానంబు
లను గృహ ధర్మంబు ♦ లను జలాగ్ని
సోమ సూర్యులచేత ♦ క్రతులచేనైనను
పరమ భాగవతుల ♦ పాదసేవ
బొందిన మాడ్కిని ♦ బొందగ రాదని
పల్కుదు రార్యులు ♦ పరమ మునులు
ఘనతపోబాహ్యా సా ♦ ఖ్యములకు విముఖులు
నైపుణ్యులు హరి గు ♦ ణానువాద

గీ. మోదితాత్ములు నగు బుధ ♦ పాదసేవ
ననుదినంబును జేసిన ♦ నంత మీద
మోక్షమార్గంబునకును ప ♦ ద్మాక్షునందు
పట్టువడియుండు నెప్పుడు ♦ బరగ బుద్ధి.

(భాగవతము పంచమస్కంధము.)

భగవత్కథలు చదువుటవలన తారకయోగ మలవడును.

---

41. చూపు నిలచి తపస్సువలన గలుగు ఫలము.

తే. తపమువలన విరాట్టు ప ♦ దంబు గలుగు
బ్రహ్మ కర్మమ్ము సన్యాస ♦ వశత గలుగు
బ్రకృతి విజయంబు గలుగు వై ♦ రాగ్యకల న
జ్ఞాన సిద్ధి కైవల్య వా ♦ సంబు దొరకు.

(బ్రహ్మాండ పురాణము.)

క. నారద పర్వత దేవల
భారద్వాజాదులైన ♦ పరమమునులు బుధ

ర్మారంభంబున వడసిరి
గౌరవమట్లగుటధర్మ♦కరణమువలయుఁ. (శాంతిపర్వము)

42. పురాణ శ్రవణ ఫలము.

గీ. విమల ధర్మకథల్ పురా ♦ ణములు పలుకు
గాన సంసారవారిధి ♦ గడవగోరు
వారు విననగు దత్కథా ♦ వర్ణనమున
బూర్వ జన్మార్జితాఘముల్ ♦ పొలియుకతన.

---

43. దృఢాభ్యాసమువలన కలుగు ఫలము.

శ్లో॥ భావితంతీవ్రసంవేగా దాత్మ నాయత్తదేవసః
భవత్యాశు మహాబాహావిగతేతరసంస్మృతిః॥

తా. గొప్ప భుజములుగల రామా! పురుషుడు యేవస్తువైన దృఢాభ్యాసంబుచేత చిత్తంబు నిలుకడ కలుగు నటుల భావించి ఇతర వస్తువును భావింపక యుండెనేని త్వరగా ఆ వస్తువె తానయ్యెడినని యర్థము. (వాశిష్ఠ రామాయణము.)

---

44. ధర్మముయొక్క ఫలితము.

ఉ. ధర్మమునఁ బ్రజాహితము♦దార్కొను వేల్పులు మెత్తురార్యులుఁ
గూర్మి వహింతు రర్థమును♦గూర్వకయే యభివృద్ధి బొందు దు
ష్కర్ములు భీతి జెందుదురు ♦ శతృలడంగుదు రిష్టసిద్ధియా
నిర్మల కీర్తియు స్థరణి ♦ నిల్చు దివంబును గల్గు పుత్రకా.

(ఉత్తర రామాయణము.)

గీ. అర్థసిద్ధికంటె ♦ నరయ నెక్కుడు ధర్మ
సిద్ధి దాన సకల ♦ సిద్ధులును బ్రశ
స్తభంగి జేరు ♦ శాశ్వత కీర్తియు
సంభవించు గలుగు ♦ సద్గతియును. (శాంతిపర్వము.)

45. సత్యా నొకనివలన గలుగు నమిత ఫలము.

సీ. ధర్మదేవత దయ ♦ దళుకొత్తగా గల్గె
జనులార మీరెల్ల ♦ స్వర్గమునకు
రండు దుర్లభమది ♦ రమ్యవిమానాగ్ర
కోటి సంకులమయ్యె ♦ కుతల మస్మ
దీయ లోకమున కే ♦ తెంచు నిట్ల యో
ధ్యాపురంబున కేగి ♦ యమర విభుడు
బలికిన విని జను ♦ ల్బహు హర్షకలితులై
యారాజు కరుణచే ♦ సకల జనులు

గీ. పుత్రభృత్యకళత్ర సం ♦ పూర్ణులగుచు
తగు విమానము లెక్కుచు ♦ గగనమెల్ల
నిండ జని స్వర్గలోకము ♦ నుండి రప్పు
డా హరిశ్చంద్రునకు మోద ♦ మతిశయిల్లె. (మార్కండేయ పు)

హరిశ్చంద్రుని కడకు దేవతలు వచ్చి తత్పుత్రుని బ్రతికించుటలో సత్యహరిశ్చంద్రుని చరిత్రము యెల్లరకు విశదమే.

46. ధర్మమునెడ ననాదరణ చేసినవానికి కలుగు నష్టము.

క. ధనమునకై ధర్మము దేవ
ననాదరము చేసినన ♦ నా నృపతికి న
ష్టమగుచు నదియు నత్యంతక ష్టం
బున్నర్గానదుర్గతి దుర్గతియును ♦ పాటిలు ననఘా. (శాంతి)

47. గురువును నరునిగాఁదలఁచిన గలుగు నష్టము.

క. హరి మహిమ తనకు జెప్పెడి
గురువుఁ నరుఁడనుచు దలఁచు ♦ కుంఠిత భక్తిః
దిరుగు పురుషు శ్రమ యెల్లను
కరిశౌచము క్రియ నిరర్థ♦కంబగు నధిపా. భాగవతము.

48. ముక్తపురుషుఁడనుకొను విషయము.

శ్లో॥ తవామృతస్యందిని పాదపంకజే। నివేశితాత్మా కథమన్యదిచ్ఛతి।
స్థితేऽరవిందే మకరందనిర్భరే। మధువ్రతో నేక్షురకం హివీక్షతే॥
(ఆళ్వందారు వాక్యము.)

శ్లో॥ త్వదాశ్రితానాం జగదుద్భవస్థితి। ప్రణాశసంసార విమోచనాదయః। భవంతి లీలా విధయశ్చవైదికా। స్త్వదీయ గంభీర మనోనుసారిణః॥ (డిటో)

సీ. మందారమకరంద ♦ మాధుర్యమున దేలు
మధుపంబు వోవునే ♦ మదనములకు
నిర్మల మందాకి ♦ నీ వీచికల దూఁగు
రాయంచ చనునె త ♦ రంగిణులకు
లలితరసాల ప ♦ ల్లవఖాదియై చొక్కు
కోయిల సేరునే ♦ కుటజములకు
పూర్ణేందుచంద్రికా ♦ స్ఫురిత చకోరక
మరుగునే సాంద్ర నీ ♦ హారములకు

తే.గీ. నంబుజోదరుదివ్య పా ♦ దారవింద
చింతనామృతపాన వి ♦ శేషమత్త
చిత్తమేరీతి నితరుల ♦ జేరనేర్చు
వినుతగుణశీల మాటలు ♦ వేయునేల. (భాగవతము)

క. ప్రకృతికి నాకును నుదకము
నకు మత్స్యమ్మునకు బోలె ♦ నైసర్గికమై
ప్రకటంబైనది వేర్పా
టకట యహంకార వశత ♦ నదియే నంటిన్. (శాంతి.)

గీ. ప్రకృతి జేసెనే ఈ యప ♦ రాధమరయ
నాయవిదయ కాక వేరొకం ♦ డో యనంగ
కలితుడగు నేను దానితో ♦ గలియనేల
గలిగె బహురూపములు దాన ♦ గాదె నాకు. (డిటో)

క. మమతంగాదే బహు జ
న్మములయ్యెడు దీని విడిచి ♦ నానాయోని
భ్రమణంబున్ బాసెద న
త్యమలుడనగు నాకు ప్రకృతి ♦ యాశ్రయమేలా.

గీ. ఎన్ని రూపులు గొనివచ్చి ♦ యెట్లు పొడవు
జూపెనేనియు దానినే ♦ జూడ మమత
తో నహంకారమును గల్గు ♦ వాని జేర
నీక దొలిచిన ప్రకృతితో ♦ నెట్లు తోచు. (శాంతిపర్వము)

49. పశ్చాత్తప్తుడనుకొనవలసిన విషయము.

వ. సమస్త చేతనులను గర్భమందున్నప్పటినుంచి రక్షించెడు స్వామీ! మనోవాక్కాయైరనాదికాల ప్రవృత్తానంతా కృత్యకరణ కృత్యాకరణ భగవదపచార భాగవతాపచారా సహ్యాపచార రూపనానా విధానంతాపచారానారబ్ధ కార్యాన్ కృతాన్ క్రియమాణాన్ కరిష్యమాణాంశ్చ సర్వానశేషతః క్షమస్వ.

తా. మనోవాక్కాయములచేతను అనాదికాలము నుండి వచ్చుచున్న యనంతములగు జేయదగని పనులను జేయుటయును

జేయవలసిన పనుల జేయక పోవుటయును, భగవదపచారము భాగవతాపచారము అసహ్యాపచార రూపమగు వివిధములగు ననేకాపచారములను ఆరబ్ధకార్యములను చేసిన వాటిని చేయబోవు వాటిని సమస్తమును మిగులకుండు నటుల క్షమించుమా. (గద్యత్రయము)

శ్లో॥ నధర్మనిష్ఠోస్మినచాత్మవేదీ నభక్తిమాం స్త్వచ్చరణారవిందే।
అకించనోనన్యగతిశ్శరణ్య స్త్వత్పాదమూలం శరణం ప్రపద్యే॥

శ్లో॥ అపరాధసహస్రభాజనం పతితం భీమభవార్ణవోదరే।
అగతిం శరణాగతం హరే కృపయా కేవలమాత్మసాత్కురు॥
(ఆళ్వందారు స్తోత్రము.)

అ. శాంతిపర్వములో శౌనకముని వద్దకు జనమేజయుడు బుద్ధిపూర్వక బ్రహ్మహత్యా సమపాపము బాపుకొనుటకు వెళ్లినప్పుడు ఆయన శ్రుతపరచినది.

చ. దురితముచేసి తాపమున ♦ దూలిన నింకెటు సేయ నన్మతిం
బొరసిన ధర్మసంచరణ ♦ బుద్ధియ మేలని యాదినంగ్రియా
పరుడై మేలుచేసినను ♦ బాదము పాదముగా గ్రమంబున
న్విరియు సమస్తముం దదఘ ♦ విష్టకలంకము నిర్భయంబుగన్.

చ. నరవరవాసవుం డడిగి ♦ న న్గురు డిట్లని చెప్పె బుద్ధితో
బొరయని పాతకంబులు స ♦ బుద్ధిక పుణ్యములు న్నశించు నం
బరమున బట్టినట్టి మల ♦ పంకముగారములోన నద్దగా
విరిసిన యట్లు నమ్ముమిది ♦ వేదము చెప్పిన నేను జెప్పితిన్.

50. అవ్యక్తనామతత్వ విషయము.

సీ. అవ్యక్తనామకం ♦ బగు తత్వమరయ న
లింగంబు పురుషు డ ♦ లింగు డతడు
క్షేత్రంబు నెరుగుట ♦ క్షేత్రజ్ఞుడన జను
క్షేత్రంబనంగ ప్ర ♦ కృతి యనంగ

సవ్యక్తమునకు నా ♦ మాంతరములు గుణ
పరిభవమూ తత్త్వమూ ♦ ప్రభువు గుణము
లెరుగవు చేత నా ♦ హీనముల్గాన న
య్యంతరాత్ముడు తత్క్రి ♦ యా ప్రపంచ

గీ. మెరుగునట్టు లగుట ♦ యెరిగి గుణమ్ముల
విడిచి నిలిచి తత్త్వ ♦ వేది యంత
రాత్మ వేశనమున ♦ నచల నిరామయా
వ్యయ పదంబునందు♦ననఘులార. (అశ్వమేధపర్వము)

వ. క్షేత్రంబన నవ్యక్తంబనం బ్రకృతియన ప్రధానంబనం బరగు తత్త్వంబొకటియ దాని నసత్త్వంబండ్రు జీవుండాక్షేత్రంబు నెరింగెడు వాడు గావున క్షేత్రజ్ఞుడను నవ్యక్త పురంబున వసియించుటం జేసి పురుషుండన వెలుంగు క్షేత్రక్షేత్రజ్ఞులు వేరగుట ప్రస్ఫుటంబు.

(శాంతిపర్వము.)

గీ. ప్రకృతివాడు లవ్యక్తంబు ♦ ప్రకృతియండ్రు
ప్రసవధర్మిణియైన యా ♦ ప్రకృతి దన్ను
బుద్ధ్యహంకారములు బంచ భూతములును
విషయములు నింద్రియములుగా ♦ విస్తరించు.

వ. పురుషునివలన నివి యెల్లనుం గలుగు పురుషుం డింతకు నధిష్ఠాతయైయుండు. 4 వ అంశముగా నుండిన ప్రకృతియు అందుల చేరికయై యుండినది.

61. స్వర్గనరకములు వచ్చుటను గురించి.

క. స్వర్గనరకంబు లింద్రియ
వర్గపరాభ్వాకరణమున ♦ వచ్చును వినవే
వ్యగ్రముగ దన్నివారణ
మగ్రతముగ నన్నికోర్వ ♦ మార్గములత వెంబుగా.

వ. మరియు యజ్ఞయాగాది క్రతువులును అన్నదానాదికములు మొదలగు సుకృత కార్యములు చేయుటవలన స్వర్గంబును పంచ మహాపాతకములు మొదలగు క్రూరకార్యములు జేయుటవలన నరకంబును గలుగును.

52. సుఖదుఃఖముల రాకకు కారణము.

క. విను లోభము సంతోషం
బును దుఃఖ సుఖప్రదములు ♦ పురుషున కవి సం
జనితములగుట తపములే
కునికి గలుగుటను జూవె♦యుర్వీనాథా. (శాంతిపర్వము)

క. యోగంబును దపము పరి
త్యాగంబును గాక యొందు ♦ లగునె హితంబుల్
రాగము సరిదుఃఖమ్మును
త్యాగము బోలెదు సుఖంబు ♦ నరయంగలవే. శాంతి.

క. వైరాగ్యంబుపశాంతికి
కారణము ప్రశాంతి ముక్తి ♦ గను మోక్షానం
దారామ జరామృత్యువు
కేరూపున జేరనేర ♦ విద్ధచరిత్రా.

క. వ్యాప్తింబొందక వగవక
ప్రాప్తంబగు లేశమైన ♦ బదివేలనుచుం
దృప్తింజెందని మనుజుడు
సప్తద్వీపములనైన ♦ చక్కంబడునే. (భాగవతము.)

శా. ఆశాపాశము దాగడు న్నిడుపు లే ♦ దంతంబు రాజేంద్ర వా
రాశిప్రావృత మేదినీవలయు సా ♦ మ్రాజ్యంబు చేకూడియుం
గాసింబొందిరి గాక వైన్యగయ భూ ♦ కాంతాదులున్నర్థకా
మాశక్తిబాయగ నేర్చిరే మునునిజా ♦ శాంతంబులంజూచిరే.
(భాగవతము.)

సీ. సంతుష్టుఁడీ మూఁడు ♦ జగముల పూజ్యుండు
సంతోషి కెప్పుడు ♦ జరుగు సుఖము
సంతుష్టిగానున్న ♦ సంసార హేతువు
సంతసంబున ముక్తి ♦ సతియు దొరకు
బూటపూటకు జగం ♦ బున యదృచ్ఛాలాభ
సంతుష్టి తేజంబు ♦ తోన పెరుగు
పరితోష హీనత ♦ బ్రభ జెడిపోవును
జలధార ననలంబు ♦ సమయునట్లు

గీ. నీవు రాజవనుచు ♦ నిఖిలంబు నడుగుట
తగవుగాదు నాకు ♦ దగిన కొలది
యేను వేడుకొనిన ♦ యీపదత్రయమును
చాల దనక యిమ్ము ♦ చాలుచాలు. (భాగవతము.)

గీ. తనువు జరనొంద జీర్ణించు ♦ దంత కేశ
సముదయము జీవితాశయు ♦ స్వర్ణమందు
దగులు నాశయు జీర్ణింప ♦ కొంగి స్ఫుటత్వ
మొందు దానిని వదలిన ♦ నొందు సుఖము.
(బ్రహ్మాండ పురాణము.)

53. చిత్తవృత్తి ప్రసరించు కారణము.

శ్లో॥ యదా ప్రస్పందతే ప్రాణో నాడీసంస్పర్శనోద్యతః ।
తదా సంవేదనమయం చిత్తమాశు ప్రజాయతే॥

తా॥ ఎప్పుడు ఈ ప్రాణవాయువు నాడుల మనోవహంబు లనుసరించి సంచరింప నుద్యుక్తంబై కదలెడినో అప్పుడు చిత్తంబు త్వరగా వృత్తిజ్ఞాన ప్రచురంబగును. (వాశిష్ఠ రామాయణము.)

54. దేహికర్మంబు జేయుటకు మూలకారణము.

గీ. కోరి కర్మంబు నడిపెడి ♦ వారికెల్ల
గలిత శుభములు నశుభము ♦ లగుచుండు
నరయుగా దేహి గుణసంగి ♦ యైన యతఁడు
పూని కర్మంబు సేయక ♦ మానరాదు. (భాగవతము)
(అజామిళోపాఖ్యానము.)

55. పురుషుడు చెడిపోవు విధము.

గీ. మించురాగమ్మునను బ్రీతి ♦ వించు గ్రోధ
మందు వలనను లోభమా ♦ నందు మోహ
మందు స్మృతి విభ్రమంబగు ♦ నందువలన
బుద్ధి నశియించు దానిచే ♦ పురుషుఁడణగు.
(మార్కండేయ పురాణము.)

56. కులాచార విషయము.

తే. బ్రాహ్మణ క్షత్రియులు వైశ్య ♦ పాదభవులు
స్వకుల ధర్మతత్పరులై ♦ వాసుదేవు
నొనర నర్చింపగాదగు ♦ నొండు విధము
నను దదారాధనము సేయ ♦ ననువు గాదు.
(విష్ణుపురాణము.)

తే. స్వకుల విహిత సదాచార ♦ వంతుడైన
పురుషుడు జనార్దనుని పరమ ♦ పురుషు నవ్య
యాత్ము నారాధితుని జేయ ♦ నగును నన్య
చిత్తుడై వాంఛితార్థ సం ♦ సిద్ధి నొందు (డిటో.)

తే. వృత్తవంతుఁడు వెండియు ♦ వివిధగతుల
విత్తవంతుఁడుగా నేర్చు ♦ వృత్తహీను
డైన వాఁడు విహీనుండ ♦ యందుఁ గాన
విత్తరక్షకు గడుమేలు ♦ వృత్తరక్ష. (అరణ్యపర్వము.)

గీ. అనఘ యాచార మాయువు ♦ బెనుచు నదియ
కాదు శ్రీయును కీర్తియు ♦ నలుగ జేయు
విను దురాచారు డాయువు ♦ పెనుపు పొంద
డతని నఖిల భూతంబులు ♦ నభిభవించు.

క. కావున నాచార పరత
భూవరమేల్ సాధుజనులు ♦ వోవు తెరవు సం
భావించుట యాచారము
డావర్ణాశ్రమననుర♦తం బరగున్నృపా. అనుశాసనీకము.

క. వర్ణాశ్రమ ధర్మంబుల
నిర్ణయమును వదిలి వేద ♦ నిందకులైదు
ర్వర్ణుల గూడిన వారల
వర్ణనమిపుడేలపు♦త్రదారల యోగుల్. బ్రహ్మాండపురాణం

చ. అనుటయు నాతడిట్టులను ♦ నక్కురు భర్తకు వేగమేటికిఁ
ఘనభుజ యొల్లచందములు ♦ గాలము తోడివచుమ్ము వర్ణ ధ
ర్మనిరతి చిత్తపాకము క్ర ♦ మంబున దెచ్చు కషాయ పక్వతం
బనుపడ కర్షుడేలగు నృ ♦ పాల కుమారుడు సన్యసింపగఁ.

శ్లో॥ సహజం కర్మ కౌంతేయ సదోషమపినత్యజేత్
సర్వారంభాహి దోషేణధూమేనాగ్నిరివావృతాః॥

తా. తనజాతికి సహజ సిద్ధంబైన కర్మదోషముండినను దా
నిని త్యజింపరాదు అగ్నిని పొగ చుట్టుకొని యుండు రీతిగా సమస్త
కర్మలును దోషముచేత నావరింపబడి యుండును.

(భగవద్గీత మోక్షసన్యాస యోగము.)

57. సర్వవర్ణములు ఆచరించవలసిన యాచారములు.

క. పరధన పరదారంబుల
హారియింపమి దేవ పితృ స ◆ మారాధనముఁ
గరుణయు నతిథిసపర్యయు
గిరితనయా యెల్లవారి ◆ కిఁ గృత్యంబుల్.

గీ. అన్యమాంసమున ని ◆ జాంగ మాంసమ్ము బో
షింతు ననుటకంటె ◆ చెడ్డ లేదు
మాంసభక్షణంబు ◆ మానుటకంటెను
మేలు లేదు కర్మ ◆ జాలకమున. (భాగవతము.)

గీ. వినుము దానంబు తపమును ◆ వృద్ధసేవ
నము నహింసయు నియతకృ ◆ త్యములు సర్వ
జనులకు మహాగుణమ్ములు ◆ మనమునందు
దృఢమ్ముగా నిల్పి నడుపుము ◆ ధీరవర్య.

క. విమలాత్మ యహింసయు దా
నమ్ము సత్యము గ్రోధవర్జ ◆ నంబును వినుము
త్తమ ధర్మరాశి యిది ధ
ర్మమునకు బరసీమ దీని ◆ మరువుము మదికిన్.

(భారతము.)

క. ఇనుమును కనకము నిందయు
వినుతియు సమములుగ గనుచు ◆ వివిధాంగకముల్
తనలోన నడచు కమఠము
ననువున నింద్రియములడచు ◆ నతడు శివుగనున్.

క. కులమ్మును విద్యయు వృత్తము
నమలమ్ములీ యున్నమిద్దుట ◆ నైకి యుండుగంగా
వలవదు విపృని నాదర
ములరంగానిద్దుట లెన్న ◆ యడిగినమాత్రన్. అనుశాసనికం.

క. కోరిక నొల్లమి లేకయు
మేరూపున భూతములకు ♦ నెగ్గగు తెరగుం
జేరక యకామవృత్తి త
పోరతి నున్నతడు బ్రహ్మ ♦ మును బ్రాపించున్.

గీ. సర్వవర్ణాశ్రమములకు ♦ శమముదమము
గలిగి యునికి విశిష్ట ప్ర ♦ కారమగుట
బ్రాహ్మణునకు విశేషించి ♦ రాజవర్య
దమ సమాహిత వృత్తి పె ♦ ద్దయును వలయు.

క. సమదర్శియై యఖిల భూ
తములను దనయట్లగాగ ♦ దలచును నెవ్వాం
డమల న్యాయపరుండగు
నమరు లతని వందనీయు ♦ డందురు నరేంద్రా.

గీ. పాప మించుక దొడరెడి ♦ పనుల నెట్టి
ఫలము గలిగిన వలదల్ప ♦ పలవిధాయి
యైన పుణ్యమిశ్రిత కార్య ♦ మాచరించు
నది శివంబగు దానని ♦ హమ్ము బరము.

క. మనసును వాక్కును రక్షణ
బనుపడు నెవ్వనికి శ్రుతి త ♦ పస్త్యాగము లా
తని చేతిలోనివగునని
మునిజనములచేత వింటి ♦ ము నిరంతరమున్.

గీ. బ్రహ్మచర్యంబు శంసెను ♦ బరము మత్స్య
మాంసములు రెండు నుడుగుట ♦ మనుజనాథ
లోకయాత్రలు వాటించు ♦ లోలు పత్వ
శమము గలిగి వర్తించుట ♦ శౌచవిధము.

క. మొదలు జలమిడిన భోజము
మది నడుమను జల్లవనము ♦ దొరకొనుటాడ్కి

న్నొమ్మదలను హారికిని మొక్కిన
ముదమొందుదు మెల్లవేల్పు ♦ మూకలు పేర్మిన్.
(భాగవతము.)

క. పరహితము సేయు నెవ్వడు
పరమ హితుండగును భూత ♦ పంచకమునకున్
పరహితమె పరమ ధర్మము
పరహితునకు నెదురులేదు♦పర్వేందుముఖీ. భాగవతము.

గీ. దారరక్షణంబు ♦ దగును దివాస్వప్న
మైధునములు నీర్ష్య ♦ మానవలయు
పరుల మదికి తాప ♦ కరమైన కర్మము
జంతు పీడ జేయ ♦ జనదు పుత్రా. మార్కండేయము.

గీ. సర్వవర్ణములందు నా ♦ శ్రమములందు
నున్న సామాన్య ధర్మంబు ♦ లుగ్గడింతు
సత్యమును శౌచమును సహిం ♦ సయు ననూయ
లేమి క్షయము నృశంస్యము ♦ ల్వినుము మరియు.

క. దీనత్వము లేమియు నిజ
మానస సంతోషమును స ♦ మరజనగుణ సం
తానం బీయష్టకమిల
మానవ మాత్రునకు గలిగి ♦ మనుటొప్పు సుతా.

౭౪. ధర్మముల విమర్శనమును గురించి.

క. మైత్రిం బోలెడు ధర్మము
ధాత్రీ దివిజులకు లేదు ♦ దాని నడపినన్
బుత్రా యేకర్మంబు న ష
విత్రతయును వలవదది వి ♦ వేకము జేర్పన్.

సీ. దానంబు సత్యంబు ♦ దపము యజ్ఞము నాజ్ఞ
వము కామలోభాది ♦ వర్జనంబు
గురుజన శుశ్రూష ♦ క్రోధరాహిత్యంబు
దమము సంతోష మ ♦ ధ్యయన నిరతి
డాంబికత్వములేమి ♦ దైన్యంబువారయుమి
యనసూయ యనహంక్రి ♦ యాభియుక్తి
దలపంగ నాద్యమై ♦ తనరు ధర్మము నెప్డు
గాని యాటనాస్తిక ♦ గోష్ఠి జనమి

గీ. శీలసంరక్షతీర్థ సం ♦ సేవ శౌచ
మఖిల భూతములందు ద ♦ యార్ద్రదగుట
మితహితోక్తులు సంశ్రిత ♦ మిత్రగుప్తి
యున్నియును శిష్టచరితంబు ♦ లిద్ధచరిత.

క. కోపంబు లేమి సత్యా
లాపము నిజదార్థ పరవి ♦ లాసము శుచితో
గోష సముగ్రాపీహాంబవ
నీపాలక సర్వవర్ణ ♦ నియతుల గుణాంబుల్.

గీ. జంతుపదములెల్ల ♦ దంతిపదంబులో
నడగు క్రియను యహింస ♦ యందు సకల
ధర్మములు నడంగు ♦ కర్మసంత్యాగికి
నైన భూతదయయు ప ♦ మఘ్నగుణము.

క. కొందరు కర్మ కరణ మతి
నందింతురు పారలౌకి జ ♦ నన మరణంబుల్
పొందక పోరాడు మహా
నందము బొందుదురు నిత్య ♦.

గీ. తిరిసియేనియు నన్నంబు ♦ దెచ్చి యతిథు
లైన విప్రుల యాకలి ♦ యణపహరించు

బురుషు డూర్ధ్వలోకమ్మున ♦ బురుషవరుల
కర్చనీయుడై వెలుగుచు♦నందయుండు. అనుశాసనికము.

గీ. దినము సంధ్యంబుగాకుండ ♦ దివిరి యన్న
పానదానంబు లొదవిన ♦ భంగిజేసి
మరిభుజించుట బోలెడు ♦ మహిత ధర్మ
కార్య మొండొక టెందును ♦ గలదె యరయ.

గీ. నిరయమునకు ప్రాప్తి ♦ నిగ్రహంబునకును
పదవిహీనతకు ని ♦ బంధమునకు
నర్థభంగమునకు ♦ నఖిల దుఃఖములకు
వెరవ దేవ! బొంక♦వెరచినట్లు. (భాగవతము.)

క. మనసున వాక్కున గాయం
బున నెవ్వడు సర్వభూత ♦ ములయందు శుభం
బొనగూడ దలచు నాతడె
వినుడీ జ్ఞానమ్ము నొందు ♦ విగత భయుండై.
(బ్రహ్మాండపురాణము ఉపోద్ఘాతపాదము.)

క. పరులకు భీతిల జేయక
పరులవలన భీతినొంది ♦ పారక కామో
ద్ధురుతం బొందక ద్వేష
స్ఫురణము నొందని యతండు ♦ పొందును ముక్తిన్.
(బ్రహ్మాండపురాణము.)

ఉ. కామము భోగయోగమున ♦ గాంచదు తృప్తి నికేమియున్నను
ద్దామ గతింజెలంగు నిది ♦ తథ్యము వహ్నిహవిః ప్రధానతన్
దామహిశాంతి నొందున ని♦తాంతము వృద్ధినిబొందుగాక యిం
కేమి యొనర్చినన్ జెడమి♦హీనముగున్ గడుయోర్చియుండినన్.
(బ్రహ్మాండపురాణము.)

మ. తను నిందించిన గొట్టియున్ క్షమయె స్వ♦ద్రవ్యంబుగాగల్గు న
మ్మునులాశారహితుల్ సుశాంత మనసుల్ ♦మోదంబునేకాంతు ర

య్యనఘుల్ ప్రత్యపకారముం దలపక ♦ త్యంతక్షమావంతులై
పునరావృత్తి విహీనమౌ పదమునే ♦ పొందంగనుందుర్ గదుర్

తే. ఎవఁడు దుష్టులచే నతి ♦ హీన వాక్య
ములను దండాది తాడనం ♦ బులును బొంది
యును మదిఁ క్షోభమొందక ♦ యుండు నతఁడె
సాధువనఁబడు వానికే ♦ సౌఖ్యమబ్బు.

క. దండించిన వానిని బ్రతి
దండనమును బొందఁజేయు ♦ దౌర్భాగ్యుఁడు భూ
మండలమున దగు బాపా
త్ముండని చెప్పంగ దాన ♦ దోసగులు పొసగుర్.

తే. శ్రాద్ధములచేత పితరులా ♦ రాధితులయి
సోము సంతోషపరతురు ♦ సోముఁడలరి
యెల్లలోకంబులను బ్రీతి ♦ యొసగ వృద్ధి
బొందఁజేసెడు వాఁడు స ♦ త్పురుషచంద్ర.

చ. పితరులకెల్ల సోముఁడును ♦ వీరుఁడు మేటియునై చెలంగు న
ప్రతిమ గుణాఢ్యు నాతనిని ♦ శ్రాద్ధవిధిం బరితృప్తిఁజేయ నీ
క్షితిగల సర్వభూతముల ♦ చేతనయుక్తిని బొందఁజేయుచున్
సతతము వృద్ధిఁజేయు దరు ♦ జాతము దీగెల నాతఁడెంతయున్.

(బ్రహ్మాండపురాణము.)

గాన, చెట్టునందలి యొక పలుదోము పుల్ల విరచిన సోము పెంచిన బిడ్డను గిల్లినట్లర్థము.

తే. తపములెన్నో విధంబుల ♦ దనరు వాని
యందు చూడంగ యోగంబె ♦ యలరు మేటి
యగుచు గావున బరమేష్ఠి ♦ ధ్యానయోగ
సక్తినసరారి సృజియించె ♦ జగములవని.

గీ. బ్రహ్మచర్య మహింస నా ♦ బరగు పరమ
ధర్మములు రెండునువ్వా యు ♦ త్తమ తపంబు

దాని గలవాడు నిర్మల ♦ జ్ఞానయోగ
వంతుడై చూడనేర్చు స ♦ ర్వంబు ననఘ. (శాంతి.)

క. ఒరులేయవి యొనరించిన
నరవరయ ప్రియము దన మ ♦ నంబునకగు దా
నొరులకు నవి చేయకునికి
పరాయణము పరమ ధర్మ ♦ పథములకెల్లన్.

క. క్షమయును సత్యంబును శౌ
చమును సుధర్మములు బ్రహ్మ ♦ చర్యం బత్యు
త్తమ ధర్మము వానికి జి
త్తమునలవఱుపంగవలయు ♦ ధైర్యము పేర్మిన్.

గీ. అన్నమైన దోయ ♦ మైన ద్రవ్యమయిన
శాకమయిన దనకు ♦ జరుగు కొలది
యతిథి జనుల కడ్డ ♦ మాడక యిడలేని
లేమ వారు పుడమిం ♦ లేనివారు. (భాగవతము.)

59. వృత్తి విషయ ధర్మము.

క. ఇల బత్తుల కాశ్రయమై
ఫలియించెడి తరువునరుకు ♦ పాపాత్ములు నం
కెలలబడి ఘోరనరకా
గ్నుల గూలరె యముని భటులు ♦ కొరవులజూడన్.
(పద్మపురాణము.)

వ. గాన, యజ్ఞమ్మందు మాత్రము పశువును బట్టవలయును సంతర్పణలయందు వంటచెరుకు నిమిత్తము మాత్రమే చెట్టుకొట్టవలయును స్వకార్యములకు పుల్లకూడ విరువకూడదు.

60. ఏకాంతిక ధర్మ ప్రకారంబు.

వ. అనిన విని జనమేజయుండు వైశంపాయనునితో నేకాంతికజనంబులు లోకోత్తరులని చెప్పితి వయ్యేకాంతికత్వం బెట్టిది. ఎఱింగింపవే యనుటయు నతండతని కిట్లనియె.

గీ. సాంఖ్యయోగ పరమ ♦ సార భూతంబిది
మున్ను వింటె యుద్ధ ♦ మునకు జోరక
కరుణ నార్ద్రుడైన ♦ గాండివి బోధింప
కృష్ణు జెప్పినట్టి ♦ గీతలందు.

క. నిర్మలమగు నైకాంతిక
ధర్మము నారాయణోది ♦ తంబై క్రియలం
గర్మఠుడగు బ్రహ్మమతని
ధార్మికవర యొసగె నతడు ♦ దయ జగదోత్తరా.

క. దత్తునకు నెఱింగించిన
దత్తుడు బోధించె దనదు ♦ దౌహిత్రు జగ
చ్చ్యుతుని కాసవిత్రుండు వ
ను క్షితిపతికిచ్చె నవ్య ♦ నుత ధర్మంబుల్.

క. మనువివ్వాహన కొసగె న
తనివలన దదీయ యోగ్య ♦ తాకలితులు స
జ్జనములు వడసి రనేకులు
విను నారాయణునిచేత ♦ విని నారదుడున్.

క. తగిమొదు శిష్యుల కొసగెను
జగతీశ్వర యిట్లరి ప్ర ♦ శస్తంబై యి
జ్జగములను గలిగె వినుమ
య్యాగాధ ధర్మంబు దుష్కృ ♦ తా ప్రాప్యంబుల్.

క. దానికహింసయె మూలము
దానవ హరిప్రియుడగు న ♦ తండన ధరణీ

జూనీ క్షేత్రజ్ఞుం డన
గా నొక్కఁడ యగుట దెలియ గావలయు దగన్.

క. ఏకద్విత్రి చతుర్వ్యూ
హాకారత దోచుచుండు • హరిభక్తజనా
లోకనను వాసుదేవో
ద్యోగప్రాప్తముగ దత్త • దుచితస్ఫూర్తిన్.

గీ. వాసుదేవుండు ప్రథమము • వసుమతీశ
మౌళిసంకర్షణుండు ప్ర • ద్యుమ్నుడని ద్వి
తీయకంబు దృతీయంబు • తెల్లమచ్చ
తుర్థమని రుద్ధుడిట్లు చ • తుర్విధములు.

క. యీ నెలవులదోచును హరి
తా నెక్కఁడ యింద్రియ ప్ర • తతికందండే
కానూనభక్తి కగుపఁడు
దానికి దపమును శమంబు • దమమగు వలయున్.

క. శాంతి పరినిష్ఠునకు నే
కాంతిక ధర్మంబు కరత • లామలకమగున్
జింతాతంతు తృటనా
త్యంత విదగ్ధంబు సూవె • యని మనుజేంద్రా.

61. సకల జనులకు సనాతన ధర్మము.

వ. నారదుండు ధర్మరాజునకు వర్ణాశ్రమ ధర్మనిర్ణయంబుప దేసించుటలో ధర్మరూప మఖిలంబు నెరింగింపు. వినగ నిచ్ఛగలమ విమలచరిత యనిన నారదుండు ధర్మరాజుం జూచి దాక్షాయణి యందు నిజాంశంబున జన్మించి భువనశోభనంబు కొరకు బదరికాశ్ర మంబున తపోనిరతుండై యున్న నారాయణునివలన సనాతన ధర్మం

బువింటి నది సెప్పిద సకల వర్ణంబుల జనులకు సత్యంబును దయయు నుపవాసాది తపంబును శౌచంబులును స్థైరణయు సదసద్వివేకంబును మనోనియమంబును బహిరింద్రియజయంబును హింసలేమియు బ్రహ్మచర్యంబును దానంబును యథోచిత జపంబును సంతోషంబును మార్దవంబును సమదర్శనంబును మహాజనసేవయు గ్రామ్యంబులైన కోరికలు మానుటయు నిష్ఫల క్రియలు విడుచుటయు మితభాషిత్వంబును దేహంబుగాని తన్ను వెదకికొనుటయు నన్నోదకంబులు ప్రాణులకుంబంచి యిచ్చుటయు ప్రాణులయందు దేవతాబుద్ధియు నాత్మబుద్ధింజేయుటయు శ్రీనారాయణ స్మరణ కీర్తన శ్రవణసేవార్చన నమస్కారదాస్యాత్మ సమర్పణ సఖ్యంబు లనియెడి త్రింశల్లక్షణంబులు గలిగి విధిచోదిత ప్రకారము చతురాశ్రమములు జరిపి ముక్తి నొందుట.

62. భాగవత ధర్మము.

క. వర్ణాశ్రమ ధర్మంబులు
నిర్ణయ కర్మముల జెడక • నిఖిల జగత్సం
పూర్ణుడు హరియను నాతడ
వర్ణింపగ భాగవతుడు • వసుధాధీశా.

63. పరస్త్రీలయందు పరద్రవ్యములయందు సకలభూతములయందు పురుషుల కుండవలసిన భావనావిషయము.

సీ. తనయందు నిఖిల భూ • తములందు నొకభంగి
సమహితత్వంబును • జరుపువాడు
పెద్దల బొడగన్న • భృత్యుని కైవడి
లేచి నమస్కృతుల్ • సేయువాడు

కన్నుదోయికి నన్య ♦ కాంతలడ్డంబైన
మాతృభావము జేసి ♦ మరలువాడు
తల్లిదండ్రుల భంగి ♦ ధర్మవత్సలతను
దీనులగావ జిం ♦ తించువాడు

గీ. సఖులయెడ సోదర స్థితి ♦ జరుపువాడు
దైవతములంచు గురువుల ♦ దలచువాడు
లీలలందును బొంకులు ♦ లేనివాడు
లలిత మర్యాదుడైన పు ♦ రుషుడు డధిప.

శ్లో॥ మాతృవత్పరదారాంశ్చ పరద్రవ్యాణిలోష్ఠవత్ ।
ఆత్మవత్సర్వభూతాని యఃపశ్యతిసపశ్యతి॥

64. ధర్మార్థకామముల తారతమ్యము.

వ. వినోదగోష్ఠినుండి విదురునిం దమ్ముల నుపలక్షించి ధర్మార్థకామంబులయం దుత్తమ మధ్యమాధమత్వనిరూపణంబు సేయుడు చూతమని పల్కిన నవ్విభునకు విదురుం డిట్లనియె.

క. విను ధర్మంబున ధనమగు
ధనమున సిద్ధించు గామ ♦ తంత్రంబటు గా
వున మధ్యమంబు నధమము
ధనకామము లుత్తమంబు ♦ ధర్మంబధిపా.

65. పాతివ్రత్య ధర్మము.

క. సవతాలికి బతివలచి న
నవ్వుగాకని యుత్తి యిచ్చ ♦ ననురూపముగా
[illegible] నడచు పతి దైవము
శివయది తగునెల్ల జనము ♦ చే మ్రొక్కంగాన్.

గీ. ఎఱుక గలిగి పిదప ♦ నేనియు పతి భక్తి
గలిగి ధర్మమోపి ♦ సలిపి శాంతి
గలిగియున్న మున్ను ♦ గల పాపములువాసి
పురుషుతోడ దివికి ♦ బోవగందుర్.

క. ఉపవాసంబులు వ్రతములు
దపములు వెయ్యేల భర్త ♦ దైవతమని ని
ష్కపటత గొల్చిన సాధ్వికి
నృపవర దుర్లభము లేదు♦నిఖిలజగములన్. భాగవతము.

సీ. నిలయము వాటించి ♦ నిర్మల దేహియై
శృంగార మేపార్చు ♦ జేయువలయు
సత్యక్రియాలాప ♦ చతురయై ప్రాణేశు
చిత్తంబు ప్రేమ రం ♦ జింపవలయు
దాక్షిణ్య సంతోష ♦ ధర్మ మేధాదుల
దైవతమని ప్రియు ♦ దలపవలయు
నాథుడేపద్ధతి ♦ నడచు నాపద్ధతి
నడచి సద్బంధుల ♦ నడుపవలయు

గీ. మార్దవమున బతికి ♦ మజ్జనభోజన
శయనపాన రతుల ♦ జరుపవలయు
విభుడు పతితుడైన ♦ వెలది పాతివ్రత్య
మహిమ బుణ్యు జేసి ♦ మనుపవలయు. భాగవతము.

క. తరుణి తన ప్రాణవల్లభు
హరి భావమ్మున భజించి ♦ యతడును దానున్
సిరికై వడి వర్తించును
హరి లోకము నొందు సంత ♦ తానందంబున్.

శ్లో॥ కార్యేషుదాసీ కరణేషుమంత్రీ రూపేచ లక్ష్మీః క్షమయాధరిత్రీ।
భోజ్యేషుమాతా శయనేషురంభా షట్కర్మయుక్తా కులధర్మపత్నీ॥

66. పతివ్రతామాహాత్మ్యము-మార్కండేయ పురాణము.

సీ. కౌశికుండను పేర ♦ గలడు మున్నొక్క వి
ప్రుండు ప్రతిష్ఠాన ♦ పురమునందు
నాతండు జన్మాంత ♦ రాఘంబువలన కు
ష్ఠవ్యాధి పీడిత ♦ సకలగాత్రు
డాతని భార్య మ ♦ హా పతివ్రత పతిఁ
దేవునివలె భక్తి ♦ సేవ జేయు
పాదసంవాహన ♦ ప్రక్షాళన స్నాన
భోజనాచ్ఛాదన ♦ పూర్వకముల

గీ. శ్లేష్మమూత్రమలవ్రణా ♦ సృక్ప్రవాహ
మార్జనక్షాళనాదుల ♦ మంజువచన
రచనల రహస్య సంప్రీతి ♦ రంజనోప
చారములచేత నర్చించు ♦ సంతతమును.

క. ఇటులర్చించుచు నుండిన
జటుల క్రోధుం డతండు ♦ సతినివిసీరఁ
కటుతరవాక్యంబులచే
బటపటయన పండ్లుగొరికి ♦ భర్జన సేయుఁ.

క. ఏమన్నను కోపింపక
తామన్ననతోడ తనదు ♦ దైవతమనియుఁ
దామెయి నతిభీభత్సుని.
సీమంతిని దలచు నతని ♦ శ్రీమునిగాఁగ.

సీ. ఇటులున్న నొక్కనా ♦ డింతితో కౌశికుం
డిట్లను సాధ్వినే ♦ నించుకైన
సంచరించగలేను ♦ చారువరమోరూప
లావణ్యముల నొప్పు ♦ లలితగాత్రి

యొక వేశ్య నేనింట ♦ నుండగ నావీధి
జనుచు దటాలున ♦ కనులబడియె
నది మొదల్ గాగ నా ♦ మదవతి నామది
బొదలుచున్నది దాని ♦ వదల వశమె

గీ. చారుపీనపయోధర ♦ చటులనయన
నిమ్ననాభి పృథుశ్రోణి ♦ నీలవేణి
ఇట్టి సర్వాంగ సుందరి ♦ నేనయనుకన్న
మ్మృతుని ననుగాంతు వఖిలజ్ఞ ♦ వతివ వినుము.

క. కాముడు త్రైలోక్యమునకు
వాముండటుగాన దాని ♦ వయసుంగనినన్
వేమంది వెంట దిరుగదు
రామానినిగూర్పుమి పుడ ♦ యతిరయమొప్పన్.

క. ప్రాతఃకాలమునను నే
నాతరుణీగంటి నిప్పు ♦ డయ్యెను నిశనీ
వా తెరవ గృహంబున కివు
డేతగగొని పొమ్ము లెమ్ము ♦ డెందంబలరన్.

క. దానిని బొందక యున్నన్
మానిని బ్రతుకంగ వశమె ♦ మరియెవ్వరికిన్
దానికడను జనసంకుల
మైనదిగా దోచుమరి ♦ డే నౌన క నిశిన్.

మ. అలకామాతురుడైన భర్త వచనం ♦ బాలించి యాసాధ్వి స
త్కుల సంజాత మహాపతివ్రత కటిన్ ♦ కోకన్ బిగన్ గట్టి సా
మ్ములు శులాంగ్రధమౌలెల్లగట్టి ప్రియునిన్ ♦ మూపై వహించి జేసి వి
న్నలమన్ మేనుమృదుత్తమంబున దటన్ ♦ దివ్యాకాగరథ్యన్ జనెన్.

గీ. అంధకారంబు బ్రమ్మర ♦ మాఘమ్ముమంద
శాజమార్గంబులోన నా ♦ రజనియందు

బతిప్రియము సేయు బుద్ధి న ♦ య్యతివ మిగుల
మందగతి బోవుచుండె న ♦ మ్మార్గమందు.

క. చోరాపదేశమున నతి
దారుణమగు శూలమందు ♦ దగిలించిరి దు
ర్వారభటులు నిత్య తప
స్సారుఁ మాండవ్యమౌని ♦ సత్తమునిపురిఁ.

శా. నారీస్కంధమునఁ వసించి జనునం ♦ తఁ వీవు పాదంబు శూ
లారూఢుండగు మౌనికిఁ వ్యథకరం ♦ బై దారువుండాక నా
ఘోరంబై దగు వేదనఁ గొనుట స ♦ క్రోధాత్ముడై మౌని దు
ర్వారోగ్రంబగు శాపమిచ్చెనట ద్యా ♦ వాభూములల్లాడగఁ.

వ. అది యెట్లనిన.

గీ. ఘోరతరాయ్యతమందు ♦ ఘోరంబుగా గుచ్చ
బడి మహోగ్ర మంటు ♦ పాలుబడుచు
నున్న నన్ను గదిపి ♦ యుడికించె నెవ్వాడు
వాడు జచ్చు నినుడు ♦ వచ్చునపుడు.

క. రవికాంతి జూచినపుడు తు
డవశుండై చచ్చుగాక ♦ యని శపించుట
ధవునకగు శాపమును విని
యువిద బలికె సూర్యుడుదయ ♦ మొందడటంచుఁ.

గీ. ఆ పతివ్రత [illegible] ♦ యగుటుగాక
[illegible] నుడియించె ♦ తడడ తపను
డంత బహురాత్రి లోకము ♦ యంధకార
మగ్నమై యుండె జగములు ♦ మాయదొడగె.

ఉ. దేవతలెల్ల భీతిలి మ ♦ దిఁ దలపోసిరి
లేవు వషట్కృతుల్ మడిసె ♦ లినములయ్యెను దైవపైత్ర కా

ర్యావళి యీజగంబికల ♦ యంబును బొందక యుండుటెట్టులో
కావున రాత్రియుంబవలు ♦ గల్గక యుండిన నిల్వవచ్చునే.

గీ. వసుధలో దివారాత్రి వ్య ♦ వస్థలేక
నగునె మాసర్తు విజ్ఞాన ♦ మదియు లేక
దక్షిణోత్తరాయణములు ♦ దనరుటెట్టు
లవి దనరకున్న వత్సర ♦ మగుట గలదె.

సీ. వత్సరజ్ఞానంబు ♦ వర్తిలకుండిన
నితర కాలజ్ఞాన ♦ మెట్లు గలుగు
నలపతివ్రత బల్కు ♦ బలమున భాస్కరు
డుదయింపకుండె ని ♦ట్లు ♦ న్న స్నాన
దానాది సత్కృతుల్ ♦ దప్పిపోవును మరి
యగ్నిహోత్రాదులు ♦ నణగు నందు
వలనను మనకింక ♦ గలుగ దాప్యాయనం
బాప్యాయితులమైన నంబువృష్టి

గీ. గలుగ జేతుము దానచే ♦ గద ఫలించు
నోషధులు సస్యముల ఫల ♦ మొంది నరులు
హవ్యముల మనకిచ్చెద ♦ రధ్వరముల
నచిరతులమయి గావింతు ♦ మఖిమతములు.

సీ. వసుధ నరుల్ హవి ♦ ర్వర్షంబుచే నూర్ధ్వ
వర్షులౌదురు జల ♦ వర్షమునను
మనమధోవర్షుల ♦ మనబడుదుము నిత్య
నైమిత్తికములనే ♦ నరులు మనకు
సంతుష్టి జేసెదు ♦ జన్మంబులను మాని
వారె భుజింతురు ♦ వారిదుష్ట
బుద్ధుల నాశంబు ♦ బొందింప క్షితిజులా
ఖలజాయువుల వరి ♦ కలుషములుగ

గీ. జేసి దోషంబులను గల్గ ♦ జేతుమంత
మనుజులా దుష్టతోయాదు ♦ లనుభవింతు
రందునను మృత్యుహేతువు ♦ లగు నుపద్ర
వంబులను బొందెదరు స్వాపా ♦ పంబువలన.

క. మనలకా హావ్యంబులచే
దనిపి యెవరు శేషమునని ♦ దనిసెదరో త
న్మనుజులకు సదన్వయమును
ఘనతర లోకముల నొసగి ♦ కాతుము కరుణన్.

క. ఇది యెల్లవృష్టి సంస్థితి
నొదవక యుండినను వీర ♦ లోనరింతురె యె
ట్లుదయించును భాస్కరుడని
త్రిదశులు దారిట్లు బల్కి ♦ రి మనోవ్యథతోన్.

క. జన్నము లుత్పన్నములై
నన్నరులును మనము కీడు ♦ నన్ బొరసెద మం
చున్న యెడగాంచి సురలకు
నన్నలువ వచించె నిట్టు ♦ లన్నిర్దయు దోలుకన్.

క. వినుడీ తేజము తేజం
బున తపమున తపము శాంతి ♦ బొందు నటుల గా
వున నవిమిషులార వికి
ర్తన్నామ్నుదయ మిది పతివ్ర ♦ తా మహిమముచేన్.

క. మనుజులకును మీకును న
య్యనుడుదయము నొందకున్న ♦ నిడుమగు నటు గా
వున నత్రిభార్య ననసూ
యనునగనుడాయుమ పతివ్ర ♦ తా గ్రణిగానన్.

క. ఆయమ బ్రసన్నగాగన్ జే
యుడు మీకార్యమబ్రుడ ♦ చేయుననిన వ

ల్లేయని సురలత్రి ముని
ప్రేయసిగని వేడుకొనిరి ♦ బ్రీతి దలిర్పన్.

చ. అమరులు వేడుకొన్న నపు ♦ డత్రిమహాముని భార్య సుప్రసా
దమహితయై భవద్ధితము ♦ తప్పక జేసెద జెప్పుమన్న పూ
ర్వమువలె రాత్రియుంబవలు ♦ వచ్చుచు బోవుచు నుండునట్లు జే
యుమనుడు సాధ్వియిట్లనియె ♦ నోసురలార వినుండు జెప్పెదన్.

మ. సతిమాహాత్మ్యమనల్ప మెట్టులగునో ♦ సాధ్వీప్రదంబరా
నతిసమ్మానితజేసి సేవవలురా ♦ నర్థించి గావింతునే
స్థితిమున్నుండె నహర్నిశాగతులు త ♦ ద్రీతిన్ దగన్ జేతు త
త్పతిపంచత్వము బాపి జీవితునిగా ♦ బాటింతునంచున్ వడిన్.

చ. అని యిటుబల్కి సాధ్వి సుర ♦ లందరు గాసతి భవ్యమందిరం
బునకు జటాలునన్ జని వి ♦ భున్ పరిచర్యల దన్పుచున్న సా
ధ్విని గని క్షేమమారసి స ♦ తీ నిజధర్మము భర్తృధర్మమున్
దనరును గాదె విఘ్నములు ♦ దాకక యుండును గాదె సుందరీ

వ. అని మరియు నయ్యనసూయాదేవి కౌశికపత్ని కిట్లనియె

క. పతిమోహముగాంచి నప్పుడు
మతిముదమును గాంతుగాదె ♦ మాన్యతచే దే
వతలందరి కంటెను నీ
పతి నెక్కుడుగాగ దలతె ♦ భవ్యచరిత్రా.

సీ. భర్తృశుశ్రూషా ♦ వర్తనచే నాకు ఘ
హాఫలం బిట్టుల ♦ ప్రాప్తమయ్యె
నంగన వర్ణాశ్ర ♦ మ్యా ఫలంబు సిద్ధించు
నుపథమా భర్తృశు ♦ శ్రూషవలన
పంచఋణములు దీర్చు ♦ బడవేశె నతనిచే
నాత్మవర్ణోచిత ♦ మయిన ధర్మ

మునసె గూర్పగవలె ♦ ధనసంచయంబు నా
ధనమును సత్పాత్ర ♦ మునసె వ్యయము

గీ. సలుపవలయు శక్తి ♦ కొలదిగ సత్తపో
దానధర్మశౌచ ♦ దయలు నార్జ
వంబు గలిగినియతి ♦ వర్తింపవలె నింక
వినుము చెప్పెదను వివేకమలర.

సీ. శాస్త్రనిర్దిష్ట ప్రశస్త కర్మములను
రాగవిద్వేష వ ♦ ర్జనముగాగ
దన శక్తికొలది శ్రద్ధాపురస్కృతిగాగ
ప్రతిదిన మాచరిం ♦ పంగవలయు
వినునరుల్ నిజజాతి విహితలోకముల బ్రా
జాపత్యముఖముల ♦ జాలక్లేశ
ములబొందు దురుక్రమం ♦ బున నిటు బురుషుల
చేత గష్టమున నా ♦ ర్జింపబడిన

గీ. సకల పుణ్యంబులందును ♦ సగము వనిత
లొందుదురు పతిశుశ్రూష ♦ యొప్ప జేసి
శ్రాద్ధముపవాసములు వేర ♦ జన్మములును
లేక వసియింతురీప్సిత ♦ లోకములను.

క. పతి యాతుల గాన పీనా
బతిశుశ్రూషణముఁ బందుఁ ♦ బరతగలిగి స
మ్మతివర్తింతురు గాత
పతిసేవ పరమగతి గాన ♦ భామల కెల్లన్.

క. సురలకు బితౄదులకును
బురుషుం డాచరించు సట్టి ♦ పూజాదులలో
వరశుశ్రూష సతి త
త్పరత నసన్యాత్మయైన ♦ భాగము గొనున్.

సీ. అనసూయ పల్కుల ♦ త్యాదరంబున విని
సంభావనము జేసి ♦ సాధ్వి తనిసి
యత్రిపత్నికి నిట్టు ♦ లనియె నో ప్రకృతి క
ల్యాణి నీవిప్పు డి ♦ ట్లని వచించి
నాశ్రద్ధ వృద్ధి నొందగ జేసితివి గాన
జన్మంబు నాకిపుడు ♦ సఫలమయ్యె
ధన్యనై తిని దేవ ♦ తలప్రీతికాస్పద
నై తిని నారుల ♦ కరసి జూడ
ఆ. వె. పతి సమానమైన ♦ గతి లేదు తత్ప్రీతి
యుభయలోక గతికి ♦ నుపచరించు
పతి ప్రసాదముననె ♦ బడయు కీర్తి సుఖంబు
నితడె దైవమింత ♦ యొరుక గలదు.
గీ. ఆర్య యేమిపనికి ♦ నై యిందు వచ్చితో
పలుకు మిక్క మహాను ♦ భావురాల
భర్తవలన నొండొ ♦ పణతి నావలననో
జేయువలయు దాని ♦ జెప్పుమనిన.
వ. అనసూయ కౌశికపత్ని కిట్లనియె.
సీ. వీరె యిందాదిబృం ♦ దారకుల్ ననుగాంచి
వగచిరి భవదీయ ♦ వాగవాప్త
సత్కర్మ దినరాత్రి ♦ సన్నిహానలై
పూర్వరీతి నఖండేమగనహర్ని
శాదిదశా ప్తిని ♦ యాచించి రమతె
దేధకిమై యిచటికి ♦ సరుగుదెంచి
నినుగాంచితిని విను ♦ నీరజలోచన
పవలురేయన్నను ♦ బహులయాగ
ఆ. వె. కర్మములు నశించె ♦ కర్మవిచ్ఛిత్తిచే
సురలకు వృష్టి ♦ భావమయ్యె

దినము లేనినాఁడె ♦ చెగు నన్నికర్మము
లందుచే నవగ్రహంబు బొడము.

క. దానఁ జగము నశించుం
గానఁ బత్యమున నీ జ ♦ గంబును విశదం
భోనిధి సముద్ధరింపగ
బూని యుదయ మొంద జేయు♦ము రవిఁ గరుణన్.

వ. అనిన నా బ్రాహ్మణి యిట్లనియె.

గీ. విను మహాభాగ మాండవ్య ♦ ముని శపించె
సవిత యుదయింప నాభర్త ♦ నిమయునట్టు
లేమి సేయుదు ననిన న ♦ య్యింతి బలికె
సాధ్వి వినుము నేను బల్కెద ♦ సత్యముగను.

క. ఆముని వచనముచే నీ
భూమీసురు డమృతుఁడైన ♦ పూర్వమువలె నీ
స్వామి శరీరము కోమల
మై మెఱయఁగ జేతు నమ్మ ♦ మగువ వినుమా.

క. పతిదేవతల మహాత్మ్యము
సతతంబభివంద్య మగుట ♦ సన్మానింతున్
మతిదలఁపు మనిన కౌశికు
పతిగా నిమ్ముటులె యనుచు ♦ సమ్మతి బడిరోఁ.

క. అనసూయ సదర్ఘ్యాంజలి
గొని పదిదిశ లొక్కటైన ♦ ఘోరతమో నిశ
న్వినయతయై సూర్యుని ర
మ్మని పిలిచెను దక్షిణంబ ♦ మార్తాండుండున్.

గీ. ఫుల్లపద్మారుణాభాణ ♦ పూర్ణమండ
లంబు దనరంగను దయాంద ♦ లంబు నొక్క

సంతలోన నాక్రాంతుఁ ◆ డపగతాసుఁ
డగుచు బడియెను భూపృష్ఠ ◆ మందు నంత.

ఉ. అతని పత్ని సావిత్రను ◆ వల్లన బట్టి భజించి భర్తృని
న్నాతర తన్నిపాదమును ◆ గొంతరొ మానుము నాకలంబునం
[illegible]యుగాక భద్రగుణ ◆ జూడు మటంచును భర్తృభాగ్య వి
ఖ్యాతి చరిత్ర సాధ్వి మహి ◆ మాతిశయం బలరంగ నిట్లనెన్.

సీ. భర్తృశుశ్రూషచే ◆ బాతివ్రత్యము తపము నా
కించుకంతైన వ ◆ ర్తించెనేని
భర్తతో సరిగాగ ◆ పరపూరుషుని నెట్టి
చోటనైనను మది ◆ జూడనేని
మహనీయ రూపవా ◆ క్చాతుర్యములచేత
పౌరునితో బతిభేద ◆ మరయనేని
భర్తతో సమమైన ◆ పరదైవతము నొందు
వారినెన్నడైన భా ◆ వించనేని

తే.గీ. యట్టి నా సత్యమున నిప్పు ◆ డిట్టి విప్రు
డఖిల రోగములను బాసి ◆ యౌవనంబు
దనర జీవితమును బొంది ◆ దారయుక్తు
డగుచు నుండెడుగాక నూ ◆ రబ్దములను.

క. మనమున వాక్యున కర్మం
బున పతిశుశ్రూషయందె ◆ పుణ్యసుమూర్తిన్
దవిలితినేని నిరామయు
డనుదినమున ద్విజుడు బ్రతికె ◆ డు నెమలరంగన్.

క. అని యిటు లనసూయ వచిం
చిన విప్రుడు లేచె మరల ◆ జీవితుడై త
ద్వనము నిరోగతయును దగ
తనుకాంతుల పొల్పుమీఱ ◆ దగ దేవునన్.

గీ. పుష్పవృష్టి గురిసె ♦ భోరున దేవదుం
దుభులు మ్రోసె ముదము ♦ దొంగలింప
నఖిల సురలు నిట్టు ♦ లధిరథసూనుతో
వరము లిత్తు మేమి ♦ వలతొ చెపుమనా.

గీ. వినుము కల్యాణి కేసిటి ♦ విబుధకార్య
మధిక దుష్కర్మ మటుగాన ♦ నమరులెల్ల
వరదులైరి నీ మదినున్న ♦ వాంఛితంబు
దీర నడుగు మనంగ సా ♦ ధ్వియు వచించె.

క. కమలభవుడు మొదలగు నీ
యమరులు నాపై బ్రోసన్న ♦ లైరేని సురో
త్తములార వరము గొన వ
హ్నాబైన దానవయి నట్టు ♦ లరసితి రేని.

గీ. బ్రహ్మ విష్ణు మహేశ్వరుల్ ♦ పరమ కృపను
బుత్రులై నాకు గ్రమమున ♦ బుట్టవలయు
పతియుతంబుగ యోగంబు ♦ బడసి క్లేశ
ముక్తి గనగా వలయునని ♦ ముదిత బలుక.

క. సురలెల్ల తేనమస్త్వని
పరమామోదమున వత్త ♦ పస్విని నధికా
దరమున గొనియాడుచు నా
హరిహార కమలాసనాదు ♦ లరిగిరి దివికిన్.

67. తల్లిదండ్రులయెడ నడుచవలసిన విధి విమర్శనము.

సీ. అరయ నాచార్యుండు ♦ పరతత్త్వరూపంబు
దండ్రి దలంపగ ♦ ధాతరూపు
రూపింప భ్రాతయు ♦ రుత్పతి రూపంబు
తెలియంగ తల్లి భూ ♦ దేవిరూపు

భగిని దయారూపు ♦ భావంబు ధర్మ స్వ
రూపంబు దానర్థి ♦ రూపు మొదల
నభ్యాగతుడు మున్న ♦ యగ్ని దేవుని రూపు
సర్వభూతములు కే ♦ శవునిరూపు

తే,గీ. గాన తండ్రి వేగ ♦ గడు నార్తులకు పితృ
జనులమైన మమ్ము ♦ జల్లజూచి
పరభయంబు వాపి ♦ నిరుపమంబగు తపో
మహిమచేత మెరసి ♦ మనువుమయ్య.

సీ. జననుత వీరు నా ♦ జననియు జనకుండు
జువ్వో వీరలకు శు ♦ శ్రూష జేసి
ఇట్టి పరిజ్ఞాన ♦ మేను బ్రాపించితి
నమరుల బూజింతు ♦ రర్థినెల్ల
వారును నొండు దై ♦ వంబును నొల్లకీ
వృద్ధులు నాపాలి ♦ వేల్పులనుచు
గమనీయఫల పుష్ప ♦ గంధ భూషణ వస్త్ర
ములు మనోహర భక్ష్య ♦ భోజ్యములను

తే,గీ. వీరి కెపుడు నివేదింతు ♦ వేడ్క బుత్ర
దార సహితుండనై నియ ♦ తముగ సేవ
యాచరింతును వేదముల్ ♦ యజ్ఞములును
వ్రతములును వీర నాకను ♦ వ్రతము దృఢము.

ధర్మవ్యాధుడు కౌశికునకు చెప్పుట. (భారతము.)

గీ. గురువు లందరిలో నైదు ♦ గురు విశేష
పూజ్యులందును ముగురొగి ♦ పూజ్యతములు
వారిలో మాతృపూజ స ♦ ర్వంబుకంటె
నంతకంటెను దైవత ♦ మన్యమేది. (కూర్మపురాణము)

గీ. తల్లితో తుల్యమైనట్టి దైవమేది
తండ్రికంటెను గురుడేక ధాత్రిఁ గలఁడె
వారలను దగు నత్యుప కారమున్న
నొకటి గలగన వలెమ యే మున్నదింక.

క. మాతాపితౄవరాయణు [illegible]
లై తేనరు మహానుభావు లశ్రమమున గో
పైతృమహాసురగంధ
ర్వాతతలోకములు గవన ముద్దులు చెలియా.

మ. మునుకొని తండ్రి తూజ్ఞ దల మోచి నిజోచిత కృత్యమెమి పం
చిన దన శక్తిచేత నైన సేయక చేయుట పుండరీకలో
చన వతసేవ చేయుట ప్రజాపరిపాలనశాలి యాలయుఁ
జననుతుండై సూతుండ పర చర్యలొనర్చుట చువ్వో పుత్రకా.

చ. అన విని రాముడిట్లనియె నార్యజనోత్తమ పుత్రలబ్ధికై
జనిగొని తల్లిదండ్రి పడు పాటులకుం బ్రతిసేయనౌనె యిం
పున దలఁజూచి నీళ్లు కడు పుంగని యన్నము పోశి పెట్టి యొం
దను భడిగాలి తోతును దినంటును వారలతుల్యులే యొరుల్.

(ఆంధ్ర)వాల్మీకి రామాయణము.)

క. తనుదాను గాచుకొన జా
లని దశ దేవుడు [illegible] లించు [illegible]
ర్థన మొనరింతును సత్పు
త్రుని భక్తుడురయ్య వారు ముచ్చట మీఱఁగ.

ఆంధ్రవాల్మీకి రామాయణము. శ్రీరాములు వసిష్ఠునితో చెప్పుట.

వ. మనుష్యులకు తల్లిదండ్రి ఆచార్యుడు వీరలే ముఖ్యము లగు దైవములగుదురు. శరీరమును కలుగ జేయుటచేతను సన్మార్గమును బోధించుటచేతను ఆముగ్గురే ముఖ్యులగుదురు. ఏకాలమందును వారిని పూజింపవలయును. వారు చెప్పినరీతిగా నడువవలయును.

తల్లిదండ్రుల పూజించు వానికి దేవబ్రాహ్మణ పూజయు పుణ్యస్థల యాత్రయు తీర్థయాత్ర మొదలయిన వానిని చేయకున్నను చేసిన ఫలమిచ్చును. సమస్తపాప విమోచకుడగును. (గరుడ. 11 వ అ.)

క. చెల్లుబడి గలిగి యెవ్వడు
తల్లికి దండ్రికిని దేహ ♦ ధనములు వృత్తుల్
చెల్లింపడట్టి కష్టుడు
ద్రెల్లమడామీద నాత్మ ♦ పలలాశి యగున్.

తా. ఏమనుజుడు తనకు సాధ్యమైనంతవరకు తల్లి దండ్రులను పోషింపడో అట్టిమనుజుడు మరణించి యమలోకమునకు బోయి నపుడు నాతనితో యముడిట్లనును. నీ దేహమునకు కారణులగు తల్లిదండ్రుల నీవిహలోకంబున పోషించలేదు గాన నీ కిచ్చుట దినుట కేమియును లేదు నీ దేహావయవములను గోసికొని వాటిని భక్షింపవలయునని యముండు జెప్పునని శాస్త్రములలో జెప్పి యున్నది. గాన ఆ నికమతావలంబకు లందరు తల్లిదండ్రుల బోషింపవలయును.

68. అన్నదమ్ముల విషయములో నడువవలసిన ధర్మము.

క. విను భక్తియు వెరపు గలిగి
యనుజన్ములు పెద్దవాని ♦ నారాధింపన్
జనవర యతండు దమ్ముల
గొనియాడన్ సిరికి బట్టు ♦ గుమరుజ్జ్వలులై.

క. అనుజుడొకడు వొంగలియై
నను దప్పడు గాని పెద్ద ♦ నకు గార్య జ్ఞా
న నిరూఢి లేక తక్కిన
యనుజన్ములు సిక్కునడుదు ♦ రవనీనాథా.

చ. జనవర యన్నదమ్ములు ప్ర ♦ సన్నమతిన్ గలకల్మి పంచి కు
డ్చిన వినుతించు లోకమును♦ శ్రీయు బొరింబొరి పొంపునొందు బో

భనిరతి పెద్దకాసపడి ♦ పాడితొరంగిన బ్రాణిగొడ్డవుం
బనులగు నవ్విధంబు మన ♦ పడ్డదిగాదె జగం బెరుంగగన్.

తే,గీ. తండ్రి పిమ్మట నన్నయ ♦ తండ్రి పిన్న
వారలకు నెల్ల నాతని ♦ వనిత తల్లి
తల్లికడ చన్ననని చెప్పి ♦ తాత మరియు
మనుమనికి నిట్టులను నభి ♦ మన్యుపౌత్రి.

క. మానవనాయక యగ్రజు
డైనను ననుజన్ముడేని ♦ నన్యాయంబున్
బూని సహోదరులకు గీ
డైన నతము దండ్యుడందు ♦ రవనీ పతికిన్.

69. దేవతల కిచ్చు హవిస్సుల ఫలిత విషయము.

(మార్కండేయ పురాణము.)

సీ. వసుధ నరుల్ హవి ♦ ర్వ్యర్షణంబుచే నూర్ధ్వ
వర్షులౌదురు జల ♦ వర్షమునను
మన మధోవర్షుల ♦ మనబడుదుము నిత్య
నైమిత్తికములనే ♦ నరులు మనకు
సంతుష్టి జేసెదు ♦ జన్నంబులను మాని
వారె భుజింతురో ♦ వారి దుష్ట
బుద్ధుల నాశంబు ♦ బొందింప క్షితిజలా
నలవాయువుల నతి ♦ కలుషములుగ

గీ. జేసి దోషంబులను గల్గ ♦ జేతుమంత
మనుజులాదుష్ట తోయాము ♦ లనుభవింతు
రందునను మృత్యు హేతువు ♦ లగు నుపద్ర
వంబులను బొందెదరు స్వపా ♦ పంబునలన.

క. మనల న్హవ్యంబులచే
దనిపి యెవరు శేషమునను ♦ దనిసెదరో త
న్మనుజులకు సదన్వయమును
ఘనతర లోకముల నొసగి ♦ కాతుము కరుణన్.

---

70. నాలుగు వర్ణముల ధర్మములను గురించిన వివరము.

క. దమమును శౌచము దపమును
శమమును మార్దవము గృపయు ♦ సత్యజ్ఞాన
క్షమలును హరి భక్తియు హా
ర్షము విప్రలక్షణము లగ్ర ♦ జాతికి నధిపా.

(సప్తమ స్కంధము)

ఉ. శౌర్యము దానశీలము బ్రసాదము నాత్మజయంబు దేజముం
ధైర్యము దేవభక్తియును ♦ ధర్మము నర్థము గామనముం బుధా
చార్యముకుంద సేవలును ♦ సత్కృతియుం బరితోషణంబు స
ద్వీర్యము రక్షణంబు పృథి ♦ వీవరశేఖర రాజచిహ్నముల్.

క. ధర్మార్థకామ వాంఛయు
నిర్మల గురుదేవ విప్ర ♦ నివహార్చనముల్
నిర్మద భావము ప్రమదము
కర్మకరత్వములు వైశ్య ♦ జన లక్షణముల్.

ఉ. స్తేయము లేని వృత్తియు శుచిత్వము సన్నుతియుం నిజేశుల
న్మాయలు లేక డాయుటయు ♦ మంత్రము చెప్పక పంచయజ్ఞముల్
సేయుటయు న్ధరామరుల ♦ సేవయు గోవుల రక్షణంబు న
న్యాయము లేమియుం మనుజ ♦ నాథ యెరుంగుము శూద్రధర్మముల్

తే. ఎట్టి వర్ణాశ్రమంబుల ♦ నెట్టి ధర్మ
ములతి శాస్త్రోక్తమైయుండు ♦ విడువ కెపుడు

నియతి దాని ననుష్ఠించు ♦ నిపుణమతులు
దక్క నొరులచ్యుతు భజింప ♦ దగరు సుంత.

గీ. స్వకులవృత్తిని జీవింప ♦ శక్తుడయ్యు
నన్యధర్మంబు పూనుట ♦ నగును వృత్తి
సంకరంబిది గావున ♦ సకల జనులు
గడగి నిజవృత్తి వదలక ♦ నడువవలయు.

(విష్ణుపురాణము.)

71. చతురాశ్రమముల విషయము. (అశ్వమేధపర్వము.)

సీ. గురునకు బ్రియహిత ♦ కరుడయి వేదాధ్య
యన మొనరించుచు ♦ నశనమమల
భిక్ష నొనర్చుచు ♦ బిల్వపలాశ దం
డములలో నొకటి ధా ♦ ర్యముగ జేసి
స్నానశీలుడు బ్రహ్మ ♦ చర్యపరుండును
నియతేంద్రియుండును ♦ నిత్యశుచియు
యజ్ఞోపవీతియు ♦ నబహుభాషియు మేఖ
లాఢ్యుండు నైశయ ♦ నాసన ప్ర

గీ. చార విధములు సముచితా ♦ చరితములుగ
సత్యధర్మ నిరూఢుడై ♦ శాంతి గలిగి
వేళ్లయిరుపొద్దు నడపుచు ♦ గర్మమంపు
బనుల కొలయక వర్తించు ♦ బ్రహ్మచారి.

సీ. అహర్ప్రకార స ♦ మావర్తనుండయి
నిజదార నిరతుండు ♦ నిర్మలప్ర
చారుండు పంచయ ♦ జ్ఞపరుండు నతిథిశి
ష్టాశియు శుక్లవ ♦ స్త్రాన్వితుండు

శక్త్యమగుణదాన ♦ శాలియు నచపలేం
ద్రియుడును శుచియు నై ♦ త్రీపరుడును
స్వాధ్యాయశీలుండు ♦ సద్వ్రత నిష్ఠుండు
నై యాజనంబు న ♦ ధ్యాపనంబు

గీ. శక్యమయిన నల్పి ♦ క్షమగల్గి నత్ప్రీతి
[illegible] ♦ లహితులనక
మాటకార్యమునను ♦ మధ్యస్థుడై గృహ
స్థుండు నడచు దురిత ♦ దూరు డగుచు.

సీ. గ్రామంబు దొఱగి యా ♦ రణ్య స్థలంబున
బర్ణశాలావాస ♦ పరత నొంది
స్నానతంత్రము రెండు ♦ సంధ్యల నడుపుచు
బ్రహ్మచర్య వ్రత ♦ భాషియగుచు
బూరిపంటలు ఫలం ♦ బులు మూలములు శాక
సముదయంబును నశ ♦ నముగ గొనుచు
నజినంబువల్కల ♦ మంబరంబుగ గొని
శయన కృత్యంబు భూ ♦ స్థలి నొనర్చి

గీ. యతిథులకు నెవమిచ్చి యా ♦ హారములను
భక్తినాత్మీయములలోన ♦ బంచిపెట్టి
యధ్యయన హోమశీలుడై ♦ యన్ని యింద్రి
యముల గెలచి వానప్రస్థు ♦ డతిశయిల్లు.

సీ. సర్వభూతదయాను ♦ షంగంబు గలిగి యా
శీత వస్తువుల చిం ♦ తింపకెదన
నాగతంబులమీద ♦ నాశ సేయక వర్త
మానలబ్ధము లుపే ♦ క్షానిరూఢి
గూర్మచ్ఛందములను ♦ గూర్మమెట్లట్ల యిం
ద్రియములలోనికి ♦ దిగిచికొనుచు

సముచితకాల భి ♦ క్షాచర్య దొరకొన్న
యంతన నిజదేహ ♦ యాత్ర నడపి

గీ. గ్రాసమాచ్ఛాదనంబు ద ♦ క్కంగ నైవ్య
డర్థిఁ నెయ్యది యిచ్చిన ♦ నంద నేక
వారభోజి యగుచు నమ ♦ స్కార సఖ్య
మతి నిరాకృతి రహితుఁడై ♦ యతి

క. అనసూయయు నక్రోధం
బును దమమును బ్రహ్మచర్య ♦ మును ఋజుభావం
బున్ సత్యంబు నపైశున
ము నహింసయు జూవె యతికి ♦ ముఖ్య వ్రతముల్.

గీ. వృక్షమూల నదీతీర ♦ విజననిలయ
విపినగిరి గుహా నిత్య వి ♦ విక్తశేవ
సదనవాసియై కౌటిల్య ♦ సాధ్యవస్తు
సంచయనము లుడిగి యతి ♦ సంచరించు.

క. తనమేలు ప్రకాశింపక
తనుగనుగొనునట్టి జనులు ♦ దాసీనతమై
నునికికిదగియెడు చందం
బున వర్తించు యతి సర్వ ♦ ముక్తత నొందుఁ.

అశ్వమేధపర్వము. (అవ్యక్తనామ తత్వనిరూపణములో.)

---

72. ఆశ్రమములలో శ్రేష్ఠము. (కర్మయోగ శాస్త్రములో.)

వ. బౌధాయనాపస్తంబులు గృహస్థాశ్రమమె ముఖ్యమైన దని యు దానిచే నమృతత్వము ప్రాప్తియగుననియు స్పష్టముగ విధించిరి. బౌధాయన సూత్రమున "జాయమానోవై బ్రాహ్మణః త్రిభి ర్ఋణవాజాయతే" ప్రతి బ్రాహ్మణుడును జన్మ మొదలుకొని

మూడు ఋణములను తన వీపుపై వైచుకొని వచ్చినాడు అనునది మొదలుగాగల తైత్తిరీయ సంహితయందున్న వచనములను మొదట చెప్పి యనంతర మీ ఋణముల దీర్చుకొనుట కొరకు యజ్ఞయాగాది పూర్వకముగ గృహస్థాశ్రమము నాశ్రయించు మనుజుడు బ్రహ్మలోకము నొందుచున్నాడనియు బ్రహ్మచర్యముగాని సన్యాసమునుగాని ప్రశంసించు మనుజులు దుమ్ములో గలసిపోదురనియు జెప్పబడినది.

(బౌ ౯, ౬, ౧౧, 33 మరియు 3౪) మరియు నాపస్తంబ సూత్రమందును నవి యటులే విధింపబడి యున్నది. (ఆప ౨, ౯, ౨౪, ౮) ఈ రెండు ధర్మ సూత్రములలోను సన్యాసాశ్రమము వర్ణింపబడక పోలేదు. దానిని వర్ణించినను గృహస్థాశ్రమము యొక్క మాహాత్మ్య మధికమైనదని చెప్పబడినది. దీనివలనను విశేషముగ మనుస్మృతియందును కర్మయోగమునకు "వైదిక" మని విశేషణ మిచ్చుటచేతను కర్మత్యాగాను రూపమగు సన్యాసాశ్రమముకంటె నిష్కామకర్మయోగమైన గృహస్థాశ్రమము మనుస్మృతి యొక్క కాలము కంటెను ప్రాచీనమని తెలియుచున్నది. మరియు, కలియుగమందు సన్యాసాశ్రమము నిషేధింపబడినది.

---

73. రాజుయొక్కయు ప్రజలయొక్కయు అన్యోన్య ధర్మము.

క. రాజునకు ప్రజశరీరము
రాజు ప్రజకు నాత్మగాన ♦ రాజును ప్రజయుఁ
రాజోత్తమ యన్యోన్య వి
రాజితులై యుండవలయు ♦ రక్షార్చనలన్. భారతము.

క. తనవారు పెద్దసేయని
మనుజేశుని రాష్ట్రజనులు ♦ మదిని సరకు గా

గొనరది భూప్రజకొప్పదు
విను కావున బతికి ప్రజలు ♦ వెఱచుట యొప్పన్.

చ. అతడును మందహాస సహి ♦ తాలపనంబును సత్యభాషణ
వ్రతమును సంవిభాగ నిర ♦ వద్యతయున్ సమభావమున్ గృత
జ్ఞతయు జితేంద్రియత్వము ప్ర ♦ సాద ఫలంబును గల్గి భూమికిం
బితృసముడై విరోధి జన ♦ భీషణ సారతనొప్ప బెంపగున్.
(శాంతి పర్వము. రాష్ట్రిజనులకు అర్థాధర్మము చెప్పుటలో.)

వ. అంగీరస భార్గవాదులగు పెద్ద లిట్లని చెప్పిరి. శ్రోత్రత్వ క్చక్షుర్జిహ్వాఘ్రాణంబులును వాక్పాణిపాదపాయూపస్థలును కర్మేంద్రియంబులును మనంబునుం గూడ జయించి కామజంబులగు నక్ష మృగయాస్త్రీపానార్థదూషణంబులను గ్రోధజంబులగు వాక్పారుష్యదండపారుష్యంబులను సప్తవ్యసనంబులం దగులక దుర్మంత్రిల కుటిల వాక్యంబులకు లోనుగాక యవిక్రమ క్రమజ్ఞులైన యమాత్యులతో దేవమానుష చింతనంబు చేయుచు యశుభనిరాసంబును శుభాపాదనంబును నొనర్చుచు బ్రజలం బాలించు భూపతి యుభయ లోకసిద్ధులం బొందు.
(శాంతి. బృహస్పతి వసుమనస్సను రాజునకు చెప్పు రాజనీతిలో.)

గీ. ప్రజల నౌరస పుత్రుల ♦ పగిది బ్రోచు
చును సమస్తాధ్వరముల వి ♦ శుద్ధమతిని
పూర్ణ దక్షిణ లిచ్చి య ♦ పూర్వ రీతి
జేసె ఋత్విక్పురోహిత ♦ చిత్తశత.
(మార్కండేయము. మరుత్తు చరిత్రలో.)

74. కృతఘ్నత విషయము.

1. మేలు చేసిన వాని కపకారము చేయుట.

2. మేలు చేయుచుండు తరిసే అపకారము చేయుటయు కృతఘ్నత యనబడును.

(భారతము. నాళీజంఘుని చరిత్ర చెప్పుటలో.)

వ. నైమిశారణ్యంబున నాళీజంఘుండను నొక బకంబొక వట వృక్షమును నాశ్రయించి యుండెను. అచటికొకనాడు ధనాశాపీడి తుండగు నొక బ్రాహ్మణుడు రాగా నాబకంబతని జూచి గార వించి యతని మిత్రుండగు విరూపాక్షునిచే నతనికి కావలసిన ధనం బిప్పించె. అంత నా బ్రాహ్మణుండు నాళీజంఘుండను బకంబతనికి చేసిన మేలును మరచి నాళీజంఘుండు నిద్రబోయెడు సమయంబున నతనిజంపి తన్మాంసంబు భక్షించెను. తదుపరి నాళీజంఘుని మిత్రుం డగు విరూపాక్షుం డీసంగతి తెలుసుకొని యా విప్రుని జంపించి యాతని శరీరమును బార వేయుగా నట్టి కృతఘ్నుని శరీరంబు శునకం బులు కూడ తిననొల్లవయ్యె.

క. వెడకండ నెత్తుకొలుకం
బడదోంచిన వచ్చి కుక్క • పదువు వెనుకకుఁ
జడిసె గబళింప నొల్లక
కడుపులు నకనకఁ పడంగ • గౌరవ ముఖ్యా.

వ. అని భీష్ముండు.

క. విను మది యట్టిద కుక్కలు
దినగా రోయును గృతఘ్ను • దేహము మాంసం
బని చెప్ప నాగమంబులు
మను జేశ్వర తెల్లమయ్యె • మానక ప్పోటకా.

అని పలికి వెండియు నిట్లనియె.

క. అరయ మిత్ర ద్రోహము
దారుణమగు పాతకము కృతఘ్నతకంటె
న్నేరముగాని పెనుముప్పును
న్నావెంతు దెలుగు వారి • వార్తల విన్న నదే.

75. ముఖ్యమైన యజ్ఞములు.

చ. వినుము ప్రభూతదానములు ♦ విశ్రుత యజ్ఞములుఁ సధర్మతా
వినుతికి నెక్కఁజాలవు వి ♦ వేకనిధీ పరిశుద్ధశోభితా
ర్జనమున దెచ్చుకున్నది ది ♦ రంబగు పాత్రము నర్హకాలముఁ
గని లఘువస్తువేని నొస ♦ గంగడునుజ్వల ధర్మమారయఁ.

(అశ్వమేధ పర్వములో సక్తుప్రస్థుడనే బ్రాహ్మణుండు సకుటుంబముతో బ్రహ్మలోకమునకు బోవుటలో.)

క. విను పశుయజ్ఞము హింసన
మనంతఫలదంబుగా ద ♦ హంకృతి సహితం
బనఘా వాఙ్మన సమయం
బను యాగంబిచ్చు నవ్య ♦ యానందంబుఁ. (శా॥ప॥)

గీ. వివిధ సంకల్పయజ్ఞము ♦ విడిచి యాత్మ
యందు నిష్టమై నగ్ని స ♦ మాహితముగ
జేసి నిస్పృహుడై విష్ణు ♦ చిత్తవృత్తి
చేర్చువాడవ్యయస్థితి ♦ జెందనేర్చు. (అనుశాసనీకము.)

క. యజ్ఞంబుల్లలోన తపో
యజ్ఞంబుత్తమము దాని ♦ నాదరణమునం
బ్రాహ్మణోత్తమ తేజము స
ర్వజ్ఞుడు ప్రీతుడగు శాంత ♦ రసమొప్ప జుమ్మీ.
(అశ్వమేధపర్వము.)

గీ. పరము డీశ్వరుండు ♦ బ్రాహ్మణ ముఖమున
నాహరించి తుష్టు ♦ డైన భంగి
నగ్ని ముఖమునందు ♦ హవ్యరాసులు గాని
తైన దుష్టినొంద ♦ డనఘ చరిత. (భాగవతము)

సీ. అమరాధిపతి తొల్లి ♦ యాగంబు సేయంగ
దొడగ మహాముని ♦ స్తోమములును
సురసంఘములు గూడి ♦ కురుముఖ్య యుత్విగ్గ
ణముల నేర్పరచి సాం ♦ పమర వేది
గల్పించి తగ నగ్ని ♦ కార్యంబు నడపంగ
నర్హ్యాలు పశునిచ ♦ యంబు దేర
నమ్మును ల్గనుగొని ♦ యధిక కటూర్ధ్రింబు
లగు చిత్తములతోడ ♦ నమ్మహేంద్రు

గీ. నాననంబు జూచి ♦ యక్కట హింస ధ
ర్మంబుగాదు కృతయు ♦ గంబు సొచ్చె
ననఘ వత్సరత్ర ♦ యము పాత్రితలయిన బీ
జంబు లిపుడు యజన ♦ సాధనములు. (అశ్వమేధపర్వము)

మరియు నగస్త్యులవారు హింస రహితంబుగా జన్నము చేసి నట్టు లున్నది. (అశ్వమేధం చివరను.)

శ్లో॥ శ్రేయాన్ ద్రవ్యమయాద్యజ్ఞాత్। జ్ఞానయజ్ఞఃపరంతప
సర్వం కర్మాఖిలంపార్థ। జ్ఞానేపరిసమాప్యతే॥ భగవద్గీత॥

తా. ద్రవ్యమయమగు యజ్ఞము కంటె జ్ఞానము శ్రేష్ఠము. సమస్తమైన కర్మములు జ్ఞానముచేత పూర్తియగును.
(అశ్వమేధపర్వంబున.)

వ. ధర్మరాజుయొక్క అశ్వమేధయాగ సమయమున విస్మయంబు చేయజాలునట్టిది యేమేని గలిగెనేని వినవలతునని యడిగిన యమ్మహీనాయకునకు వైశంపాయనుం డిట్లనియె.

క. ఆ ద్విజులు బహుభూరి ధవళా
ధమ్మున భూమి గల యట్టి ♦ బ్రాహ్మణు లెల్లన్
వామ్మోదమొంద హాయమే
ధమ్ముజన్వలభంగి నొప్ప ♦ దర్పమయమునన్.

గీ. అఖిల జనములు సన్నొరు ♦ వొంద ధర్మ
నందనుని మానసమున నా ♦ నంద మొలయ
శతనిపై మకరంద ధా ♦ రాభిశోభి
కుసుమ వర్షంబు పెల్లుగ ♦ గురిసె నధిప.

వ. అట్టియెడ.

సీ. ఒక్కబిలంబున ♦ నుండి వెల్వడి యొక్క
నకులంబు విప్రజ ♦ నంబు నడుమ
నిలచి సకుపర్షు ♦ నలఘు ధర్మంబు నే
మియుబోలదీ యశ్వ ♦ మేధమనిన
నవ్విప్రు లతి విస్మ ♦ యంబంది యమ్ముంగి
గన్గొని మంత్ర వ ♦ ర్తనము దంత్ర
గమనికయును వివి ♦ ధములైన దానవి
ధులు బహుళత్యాగ ♦ ములును లోక

గీ. సంస్తుతములయ్యె భక్తియు ♦ శ్రద్ధయును బ్రి
యంబు వినయంబు సురము ని ♦ హర్షమావ
హిల్లజేసె నీ వేమిట ♦ నిమ్మహాధ్వ
రంబు గీడంటి చెప్పుము ♦ పరిస్ఫుటముగ.

వ. అనుటయు నన్నకులంబు వారల కిట్లనియె. కురుక్షేత్రమున రోషకామవిరహితుండగు నొక మహాద్విజుండు ఉంఛవృత్తి చే దానును భార్యయు కొడుకును కోడలియు నలువురు జీవించుచుండ ననావృష్టిదోషమావహిల్లె. అట్టియెడ ఆహార మొనర జేసుకొనుటకు కఠినమై చెల్లుచుండ నొక దినంబు నతిథి యొక్క ధరామరుండరుగుదెంచిన ప్రియంబున వారెదుర్కొని బర్ణశాలాభ్యంతరమున కతని దోడుకొనిపోయి యాసనస్థునిగ జేసి అడుగులు గడిగి ప్రీతిమెసలారగ దద్దయు నెమ్మిబల్కి తనపాలి సక్తువు నొసంగిన దానినతడు తృప్తిబొందకునికి యేమిట నితండు తృప్తుడగు నెట్లు సేయుదునొకో యను విచారంబు బొడమ దదీయ భార్య తదింగితంబూ

హించి యతనితోడ నా పాలి సక్తువులిచ్చెద నీ పురుషుని దృష్టిజే
యుమీ యనిన నతడిట్లనియె.

క. మృగములు పక్షులులోనుగ
ధగు నాహారములు దెచ్చి ♦ తమ ప్రియులకు నిం
పుగ నిచ్చు నాకు గానగ
నగునె భవద్భోజ్యమైన ♦ ద్రవ్యము సాధ్వీ.

వ. అనిన విని యప్పతివ్రత యతని వదనంబునంజూడ్కి నిలిపి

గీ. పతియ చుట్టంబు బక్కంబు ♦ బతియ చెలియు
బతియ తల్లియు దండ్రియు ♦ బతియ గురువు
బతియ దైవంబు గావున ♦ నతనిపని యొ
నర్చుటయ చూవె ధర్మంబు ♦ నాతికరయ.

వ. అని తన సక్తువిచ్చిన ప్రియమ్మున నమ్ముని యమ్మహా ద్విజుం గైకొనుమన్న నతండు ప్రీతి నెక్కొని భుజించినన్గోరతగ నుండిన నంతరంగము గనుగొని యత్తపస్వి చింతనొందిన తదీయ తనయుండు తద్దశావిశేషం బెఱింగి తనపాలి సక్తువు తండ్రికిజూపి యీ యతిథి తృప్తి జేయు మనఘ దీనయనిన యొంత ప్రియంబు చనినను జనకునకు సుతుండు బాలుండ యాకలికి బాలుడు తగ్గలమందుదురు గావున నిది యనుచితంబనిన దనయుండు దండ్రి [illegible] నొక్కనిన కృత్యంబాచరించుట యుక్తధర్మమని విని యుంటి గాన యుష్పిండ[illegible] ఈ మహాత్మున కిచ్చి నన్ను గావుమనిన గొడుకు మాటల కమ్మహాత్ముండు ప్రీతుండై యా సక్తువా యతిథికి నిచ్చినం బుచ్చుకొనినను యాకలివోని తెల్లాగు దోచిన యమ్ముని డెందంబు గుందునొందినం గోడలు [illegible] ప్రియంబు గనుంగొని తన యా[illegible] పిండి మామ ముందరికి దెచ్చి యిదియు నతిథికి నిండనిన నక్కట యాకట దగిలిన యంగకములు శిథిలంబులయినవి నెప్పాట జూత జాలనని నాలన మీరు మమ్ము[illegible] గాదె

పాత్రములు భృంగములు గలిమి యున్నన సంయమివరుఁడయ్యుఁగొని యతనికి నచ్చెలువ పాలి సక్తువు నిచ్చె.

ఉ. ఇచ్చిన బ్రీతి పుచ్చుకొని ♦ యింపెసలార భుజించి తృప్తిమై
నచ్చుపడంగ మెచ్చున మును ♦ ఖాంబురుహాంబలరంగ నిట్లనుం
బొచ్చెము లేక యయ్యతిథి ♦ భూరిగుణోత్తగ నిన్ను జూడగా
వచ్చితి నేను ధర్ముఁడ భ ♦ వద్వ్రతశీలత జూచి మెచ్చితిన్.

క. భక్తియు వినయము శ్రద్ధా
యుక్తియునుం బాల్మితోడి ♦ యొప్పును గరుణా
సక్తియు నతిథులయెడ నను
రక్తియు నీయందు సుస్థి ♦ రత్వము బొందెన్.

క. నీదానంబున విస్మితు
లై దైవత యక్షసిద్ధ ♦ లభివర్ణన మ
త్యాదరమున జేసెదరిదె
రోదసి సమ్మర్దముగ న ♦ రుగుదెంచి దగన్.

క. అని చూపి పల్కు నవసర
మున బర్జన్యుండు గురిసె ♦ బుష్పాసారం
బనవద్యహృద్యనాదం
బున మ్రోసెను దేవదుందు ♦ భులు గగనమునన్.

వ. అప్పుడయ్యతిథి వెండియు.

క. నిను జూచువేడ్క నేఁడ్వరు
మునుల మనంబుల నమ్రగ ♦ ముగ గదిరెండు న
జ్జన కీర్తనీయ దివికిం
జను దెమ్ము ప్రియాసుతస్నుషా ♦ సహితముగన్.

క. తగు ప్రియమున నకుటుంబం
బుగ దన సభకేవురాక ♦ బుద్ధింగని బ్ర

హ్మా గడు నొవ్వడ్క విమానం
బు గురువ్రతశీల శీఘ్రి ♦ మున బుత్తెంచున్.

క. అని పలుకుచు దివ్యంబగు
తన యాకారంబు చూపె ♦ ధర్ముండు గన
త్కనక మణిమయ విమానము
వినువీధిం దోచె మునులు ♦ విస్మయమందన్.

వ. అప్పుడు ధర్మదేవత యతనితో.

క. వేడుక నాలుం గొడుకును
గోడలు నీవును బ్రభూత ♦ గుణ యెక్కుడు సం
క్రీడ మెయి నీవిమానము
నీడితగతి బ్రహ్మ సభకు ♦ నేగగవలయున్.

క. అనవుడు సక్తుప్రస్థుడు
తనవారును దాను నెక్కి ♦ ధర్ముండనుపం
జనియె నది యంతయును నే
గనుగొనుచు బిలంబు వెడల ♦ గా నామేనన్.

వ. ఆసక్తువు గంధంబును నతిథిపాద్యజలక్లేదంబును బొరసి సక్తుప్రస్థకృతంబైన పరమ ధర్మంబు మహిమం జేసి మదీయ సక్తంబును నొక్కపార్శ్వంబును గనకమయంబులయ్యె నాడు దొడంగి యేను దానవిధి స్థలంబులకుం బుణ్యాశ్రమ భూములకును వివిధాధ్వర ప్రదేశంబులకుం జనుచుండుదు. దక్కటి ప్రక్కపసిండి యగు నను తలంపున నన్నిచోట్లకుం బోయిపోయి కానకుండి లోకోత్తర చరితుం డజాతశత్రుం డశ్వమేధంబు సేయుచున్న వాడయ్యెడ నాకోర్కి సిద్ధించునని పెద్దయు నాసతో సరుగుదెంచితి నించుక విశేషంబునుం గాన వినుండది కారణంబుగా నయ్యుంఛ వృత్తివిప్రుని ధర్మంబునకు నీయజ్ఞంబు బోలదంటిననిపలికి యన్నకులంబు నెక్కడ బోవులయు నెఱుంగకుండంబోయె. ననిన విని జనమేజయుండు అవనీశ్వరులు

దొల్లి యాగకృతుల నతుల కీర్తులను సద్గతులను బడసిరి. ధర్మనందను డయ్యుదాత్తభంగి దొంటి భూనాథులకంటె సత్యంబున శౌచంబునను భక్తి శ్రద్ధ నీగి నతిశయిల్లె. వేదవ్యాసుడాదిగాగ నార్యజనుల చిత్తంబులకు నెక్కు నమరవల్లభు చందమందముగ జేసె నశ్వమేధంబు మెచ్చులకాకరముగ అట్టి జన్నం బా నకులంబుచేత గర్హితంబగుటకు గారణం బేమి యని యడిగిన వైశంపాయనుండు ధర్మపుత్రు నధ్వరంబు నీ చెప్పిన యట్టిదయైనను నొక్కటి చెప్పెద నవహితుండవై విను మన్నకులంబు హింసాత్మకంబైన పశుయజ్ఞంబులకంటె నహింసాభిమతంబైన తపోయజనం బధికంబని చెప్పిన యదియయ్యె. ఇంత చెప్పుటకు గాక తనశరీరంబున శరీరార్థ సువర్ణమయంబైన కతంబునుం బలికెంగాన దాని వచనంబు దోప్రువడదు.

ప్ర థ మ భా గ ము.

సంపూర్ణము.